Regd. No H 18 | విడిప్రతి 30 పైసలు | శుక్రవారం 22-10-71

గణేష్ డ్రై ఫ్రూట్స్ సెంటరు
మావద్ద సీమబాదం, అక్రూట్, చెర్రీస్ ఫ్రూట్స్, మేలైన జీడిపప్పు, ద్రాక్ష, సారపప్పు, చినాకలకండ మొ॥ సరసమైనధరలకు దొరుకును.
గణేష్ కాఫీవర్క్సు,
ఫోన్: 387.
ట్రంకురోడ్డు - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 43 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 42

23-10-71 శనివారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
ఉదయం ఆటతో
7TIMES7
సప్త కిలాడీలు
పూర్తి సస్పెన్స్ కలర్ చిత్రం

# కొత్త మంత్రుల నియామకం జరగదా?

## రాష్ట్రకాంగ్రెస్ కొత్తవ్యవస్థలో ఎవరిది పైచేయవుతుందో?

ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు ఢిల్లీనుండి తిరిగిరాగానే యథాప్రకారం మంత్రుల మూడవ (లేక నాల్గవ) జాబితాను ప్రకటిస్తారు. తరువాత ప్రమాణ స్వీకారోత్సవం రాజభవనాలలో జరుగుతుందని రాష్ట్రమంతటా అందరూ ఆశించారు. కాని ముఖ్యమంత్రి తిరిగి రానూవచ్చారు, "మీకెందుకయ్యా తొందర?" అని విలేఖరులను ప్రశ్నించనూ ప్రశ్నించారు. ఏమి జరిగిందో కాని కొత్త మంత్రుల నియామకం వెనుకబడింది.

రెండు వారాల్లోగా విస్తరణ జరిగి, ఆంధ్ర ప్రాంతానికి ఇతోధిక ప్రాతినిధ్యం ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రే ఇదివరకు చెప్పారు. అంతేకాక రాయలసీమకు మంత్రివర్గంలో తగినంత ప్రాతినిధ్యంలేదు కాబట్టి పిడతల రంగారెడ్డిగారిని, శ్రీమతి పద్మా భాస్కరరెడ్డిగారిని నియమిస్తారనీ, మాజీ తెలంగాణా ప్రజాసమితి వర్గానికి కూడా ఇంకా హెచ్చు ప్రాతినిధ్యం వుండాలని డాక్టర్ చెన్నారెడ్డిగారు కోరుతున్నారు కాబట్టి శ్రీ యస్. వెంకట్రామరెడ్డిని, శ్రీ మదన్‌మోహన్ లేక శ్రీ పి. నరసింగరావును కూడా చేర్చుకుంటారనీ ఆశించడం జరిగింది.

కాని ఇప్పట్లో కొత్తమంత్రుల నియామకం అసలు జరగకపోయినా ఆశ్చర్యపడనవసరం వుండదు. పాకిస్తాన్‌తో మనకు కల సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడటం, యుద్ధం ఏరోజునైనా చెలరేగగల స్థితి కలగడంమూలంగా రాష్ట్ర మంత్రివర్గాన్ని గూర్చిన ఆలోచనచేసే ఓపిక, సమయం కేంద్ర నాయకులకు దొరకడం లేదు. కాగా ఆ విషయం ఏదోవిధంగా తేలిపోయేవరకు మంత్రివర్గ విస్తరణగూర్చి ఏమీ జరగకపోవచ్చును. మంత్రుల ఎంపిక నియామకం తీరుతెన్నులు చూసిన తరువాత శాసనసభ్యులు పలువురిలో ఉత్సాహోత్సుకతలుకూడా సన్నగిల్లిపోయాయి. ఒకటిరెండు మాసాల తరువాత ఎన్నికలకు సంబంధించిన తతంగంలో రాజకీయవేత్తలంతా పడిపోతారు. కనుక మూడునాళ్ళ ముచ్చటగా మంత్రిపదవి నలంకరించేందుకు ఒకరిద్దరు మినహా ఎవరూ ఉత్సాహం చూపడంలేదు. కొన్ని మినహాయింపులు లేకపోలేదు. మాజీమంత్రి సాగి సూర్యనారాయణరాజుగారి : జన కనీసం 25 మంది శాసనసభ్యులు ముఖ్యమంత్రిని కలుసుకొని విశాఖపట్టణం జిల్లాకు ప్రాతినిధ్యం ఇవ్వాలని గట్టిగా కోరారు.

కొందరు మంత్రులకు లభించిన పోర్టుఫోలియోల విషయంలో చాలా అసంతృప్తి వుంది. కాని మార్పులు ఇప్పట్లో జరిగేట్టు కనిపించడంలేదు. అసలు ప్రభుత్వంకూడా వచ్చే నెలారెండునెలలు అనావృష్టి బాధితులకు సహాయచర్యలు తీసుకొనడంలోను, ఆ తరువాత ఎన్నికల ఏర్పాట్ల విషయంలోను నిమగ్నమై వుండబోతున్నది. అనావృష్టి సహాయ కార్యకలాపాలకుకూడా కేంద్రమే నిధులను సరఫరా చేస్తున్నది. లేకపోతే రాష్ట్ర పరిపాలనా యంత్రాంగం స్తబ్దంగా వుండిపోయేది.

కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రం ఆర్థిక పరిస్థితి ఏమీ బాగాలేదు. ఇదివరకు పేరుకున్న ఓవర్ డ్రాఫ్టులను తీర్చేటందుకు కేంద్రం ఋణాలనిచ్చింది. అప్పులివి మళ్ళీ మేరుపర్వతంలా పెరిగిపోయాయి. అన్ని రాష్ట్రాల్లో, ఆంధ్రప్రదేశ్ ఓవర్ డ్రాఫ్టులే అత్యధికమట. వీటిని చాలావరకు తగ్గించడం తప్పనిసరని కేంద్ర ఆర్థికమంత్రి ముఖ్యమంత్రికి గట్టిగాచెప్పారు. అంతేకాక రాష్ట్ర ప్రణాళికా వ్యయాన్నికూడా తగ్గించవలసి వుంటుందనీ, ఆదాయాన్ని పెంచే చర్యలేవీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనందున ఖర్చులు ముఖ్యంగా ప్రణాళికపైనను, ప్రణాళికేతరమైన పథకాలపైనను ఖర్చు తగ్గించాలని కూడా సూచించారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో అభివృద్ధి పనులు హెచ్చుగా జరుగుతాయని కూడా ఆశించడానికి వీల్లేదు.

* * *

అనుకున్నట్టుగానే కాంగ్రెసు అధినాయకత్వం, ప్రదేశ్ కాంగ్రెసునుకూడా పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించింది. బ్రహ్మానందరెడ్డి వర్గంవారి పలుకుబడిని ప్రదేశ్ కాంగ్రెసులో క్షీణింపజేయడానికి ఈ చర్య అని వేరే చెప్పనక్కరలేదు. ప్రదేశ్ కాంగ్రెసు వ్యవస్థలో మార్పులకు బ్రహ్మానందరెడ్డిగారు ఇష్టంగాలేరు. మార్పుల అవసరం లేదనికూడా ఆయన బహిరంగంగా చెప్పారు.

మా హైదరాబాదు విలేఖరి

అయినా మార్పు జరుగుతున్నది. ఐతే కొత్త వ్యవస్థలో సంజీవయ్య వర్గంవారిది పైచేయిగా వుంటుందో లేక ముఖ్యమంత్రి నరసింహారావుగారిది పైచేయిగావుంటుందో పరిశీలించవలసి వుంటుంది.

—కొరవ 12 వ పేజీలో

# మంత్రిత్వానికై నెల్లూరు రాయబారాలు

నెల్లూరు జిల్లా మంత్రిత్వానికి సంబంధించి అవకాశాలు కనబడడంలేదుకాని, ఆశలుమాత్రం పోలేదు. కొత్తమంత్రుల నియామకం అసలు జరగదేమోనని ఊహాగానాలు ఒకవంక జరుగుతుండగా; ఇంకో వంక మనవాళ్ల కృషిమాత్రం మానలేదు. ముఖ్యమంత్రి మళ్ళీ ఢిల్లీ పోయాడట; 24 తేది వస్తాడట. అప్పుడేమైనా మూడో జాబితా ప్రకటనేమైనా వుండవచ్చునేమోనని ఊహిస్తున్నారు. ఈ ముఖ్యమంత్రికి వున్నకాలం కాస్త హైదరాబాదు - ఢిల్లీ ప్రయాణాలకు, అగ్రనాయకులతో సంప్రతింపులకే సరిపోతున్నది!

ఈ వారంలో మనజిల్లాలో మంత్రిత్వాలు ఆశిస్తున్న ఇద్దరి పక్షంగా ముఖ్యమంత్రివద్దకు రాయబారాలు నడిచాయి. శ్రీ సంజీవరెడ్డి ఇంతవరకు ముఖ్యమంత్రి వద్దకు జిల్లాలోని తన అనుయాయులను పంపలేదు. మొదట పంపాలనుకొని, అందరిని ఆయత్తంచేసి, ఆఖరు నిమిషంలో విరమించుకున్నాడు. ముఖ్యమంత్రికి నేను తెలియనివాణ్ణయితేకదా, రాయబారం పోవాలనే వైఖరిని అవలంబించాడు శ్రీ సంజీవరెడ్డి. మా మటుకు మాకు ఆ వైఖరి హుందాగా, అభినందనీయంగా వుందనిపించింది.

కాని ఇప్పుడేమనుకున్నాడో ఏమో, ఏమి అవసరం కలిగిందో ఏమో, తానూ పస్తవాణ్ణి కాదని తెలియచెప్పదలచుకున్నాడో ఏమో; శాసనసభ్యులు, సమితి అధ్యక్షులను ముఖ్యమంత్రి వద్దకు పంపాడు. తొమ్మిదిమంది సమితి అధ్యక్షులు, గునుపాటి రామచంద్రారెడ్డి, వేమారెడ్డి రామచంద్రారెడ్డి, గొట్టిపాటి సుబ్బులునాయుడు, పార్లమెంటు సభ్యుడు కామాక్షయ్య, ఆనం వెంకటరెడ్డి గారలు ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. 14 మంది సమితి అధ్యక్షుల్లో సంజీవరెడ్డి వర్గంవారు 10 మంది. అందులో మేనకూరు బాలకృష్ణారెడ్డి(బుజ్జి) గారు లక్నోలో కాబోలు వున్నందున ఆయన పాల్గొనలేకపోయాడు. జిల్లాలోని 11 మంది ఎం. ఎల్. ఏ. లలో 5 గురు, ముగ్గురు ఎం. ఎల్. సి లు, ఒక ఎం. పి. అధికార కాంగ్రెస్ పక్షంవారు. కాని సూళ్లూరుపేట, వెంకటగిరి ఎం.ఎల్.ఎ.లు, కుమారరాజాగారు ఈ రాయబారంలో పోలేదు. జి. ప. ఛైర్మన్ శ్రీ గోపాలకృష్ణారెడ్డి ఆ సమయంలో నెల్లూరులో వుండిపోయారు; ఆయనా పాల్గొనలేదు.

జిల్లాలో అధికార కాంగ్రెస్ బలపడాలంటే, సంజీవరెడ్డికి మంత్రిత్వం ఇవ్వడం అవసరమని రాయబార సభ్యులు ముఖ్యమంత్రికి విన్నవించారట. తమది మధ్యతరగతి కుటుంబమని, ఆ దృష్టితోకూడా పరిశీలించవలసిందని ఆనం వెంకటరెడ్డి గారు ప్రత్యేకంగా చెప్పుకున్నట్టున్నారు.

రామగోపాల్‌కు మంత్రిత్వం ఇవ్వడమంటే జిల్లాలో పాతకాంగ్రెస్‌ను ప్రోత్సహించడమేనని హెచ్చరించినట్టుకూడా తెలుస్తున్నది. ముఖ్యమంత్రిగారు, సంజీవరెడ్డి నాకు తెలియనివాడా, నేను ఆలోచిస్తాను పొమ్మన్నాడట. రాయబారవర్గంలోని ఒకర్ని అడిగితే, సంజీవరెడ్డికేగాదు, జిల్లాలో ఎవ్వరికి ఇస్తారనే ఆశ మాకు కలుగలేదు అన్నాడు.

మా రాజకీయ పరిశీలకుడు

రామగోపాల్ రెడ్డి పక్షంగా ఇదివరకు రెండు మూడు తడవలు ముఖ్యమంత్రికి

—కొరవ 6 వ పేజీలో

త్వరలో నెల్లూరునుండి
సామాన్యుడి కోసం సరికొత్త తెలుగు దిన పత్రిక
విజయరథం
అణగారిన ఆర్తుల, ఆశల, ఆశయాల అభ్యుదయ పథం!
నవతకై, మానవతకై తపించే మాన్యుల, సామాన్యుల
చిరుచిర మనోపథం!
సామ్యవేదంకోసం, ప్రజాస్వామ్యవాదంకోసం
అశేష జనదీక్షా శపథం!!
విజయరథం
ఎడిటర్: ఎల్. వి. కృష్ణారెడ్డి
ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లోని అన్యాయాల్ని
అవినీతిని ఛేదించుకుంటూ విజయవిజ్ఞాన ప్రస్థానం
చేసేందుకు కదిలింది—
విజయరథం
నెల్లూరు, ఒంగోలు, రాయలసీమ జిల్లాల్లో, పూర్తిగా ఆంధ్రప్రదేశ్
లోని అన్ని ముఖ్య పట్టణాలలో ఏజెంట్లు వెంటనే కావలెను
దరఖాస్తులకు నేడే వ్రాయండి!
వివరాలకు
సర్క్యులేషన్ మేనేజర్
విజయరథం
పొగతోట, నెల్లూరు

రైతుసోదరులకు స్వాగతము
మావద్ద అన్నిరకములైన మోటార్లు, ఇంజన్లు, పంపుసెట్లు, పైపులు ఎలక్ట్రిక్ సామాన్లు, తదితర వ్యవసాయపరికరాలు, సరసమైన ధరలకు లభ్యమగును
రైతుసోదరులెల్లరు విచ్చేసి మాకు ప్రోత్సాహమివ్వవలసిందిగా ప్రార్థించుచున్నాము.
వెంకట్రామా బ్రదర్సు
హాస్పిటల్ రోడ్డు
గూడూరు.

## స్థలము—ఇల్లు అమ్మబడును

అతిముఖ్యముగ తెలియజేయునది ఏమనగా నెల్లూరు టౌను రంగనాయకులపేట నగరంలో యింటి స్థలమున్నూ కట్టుబడిగల యున్న యింటితో సహా అమ్మబడును.

వివరములకు

**అల్లాడి వాసుదేవన్,**

డాక్టర్ అరవిందు
బృందావనం, నెల్లూరు.
ఫోన్ నెం. 10.



నెల్లూరుజిల్లా, కోవూరు
గ్రామపంచాయతీ

## ఎరువు ఏలము

15-10-71 తేదిన జరుపుటకు నిర్ణయించిన కోవూరుగ్రామపంచాయతీ ఎరువు ఏలముపాటలు వాయిదావడినందున సదరు ఎరువుగట్టలు మరల 5-11-71 తేది శుక్రవారము ఉదయము 8 గంట నుండి కంపోస్టుయార్డువద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే బహిరంగ వేలము జరుపబడును. పాటదారులు ప్రతిగట్టుకు రూ. 30 (ముప్పది) ల్ల వంతున ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలయును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

—Md. గౌసుమొహిద్దీన్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



## కావలిలో ఇల్లు అమ్మబడును

కావలి బజారు రామమూర్తిపేటలో తాలూకా ఆఫీసువద్ద నాభర్త కీ.శే. శింగు గారివలన నాకు పూర్తిహక్కులతో సంక్రమించిన మిద్దె, పెంకుటిల్లు 9 అంకణములు ఖాళీగాగా 9 అంకణములు, నానావిధ ఫల వృక్షములతోసహా విక్రయించబడును. కొనదలచినవారు ఆ యింటివద్ద పుదుకోట రాధాభాయమ్మతో సంప్రదించవచ్చును.

**పుదుకోట రాధాభాయమ్మ.**



### విజయవాడ సబ్ కోర్టులో
P. O. S. No. 70 of 1971

1. వల్లభనేని మాధవరావు, 2. వల్లభనేని వెంకటరావు 3. వల్లభనేని నిర్మల మైనరు అయినందున సహజసంరక్షకుడు అన్న వల్లభనేని మాధవరావు —వాదులు.

3. దాట్ల వెంకటసత్యనారాయణరాజు S/O బలరామరాజు, 5 బాలాజీ అవెన్యూ, టి. నగర్, మద్రాసు-17, 5. శాఖమూరి జగన్మోహనరావు S/O చలపతిరావు సా॥ రామానగరం, దివి తాలూకా. 6 ముమ్మనేని వెంకటరత్నం S/O వెంకట్రామయ్య సా॥ తాడువాయి, పోలవరం తాలూకా. 16. యార్లగడ్డ పూర్ణచంద్రరావు S/O కమలనాథయ్య సా॥ చల్లపల్లి 17. యార్లగడ్డ సత్యనారాయణప్రసాద్ S/O కమలనాథయ్య సా॥ మేళ్ళమర్తిలంక.

—3, 5, 6, 16, 17 ప్రతివాదులు.

3, 5, 6, 16, 17 ప్రతివాదులకు దావా నోటీసుల మొత్తం 8-11-71 తేదికి వాయిదా అయియున్నది. వాయిదారోజు ఉదయం 11 గంటలకు 3, 5, 6, 16, 17 ప్రతివాదులు కోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొననియెడల పరోక్షముందు విచారించేసి తీర్మానింతురని తెలియజేయడమయినది.

—గొట్టిపాటి వెంకటేశ్వరరావుచౌదరి
—గొట్టిపాటి మురళీమోహన్.
వాదుల అడ్వకేట్లు.



# జమీన్ రైతు

శ్రీ విరోధికృతు కార్తీక శుద్ధ తదియ శుక్రవారం 22-10-1971


## అభినందనలు

స్వాతంత్ర్యానంతరం పూర్వంనుండి నేటివరకు అవిచ్ఛిన్నంగా అధికారంలో వుండడమనేది అపూర్వమైన విషయమే. అటువంటి రాజయోగప్రాప్తంగల నాయకులను మనదేశంలో వ్రేళ్ళమీద లెక్కించవచ్చు. అటువంటి అదృష్టవంతులలో శిరోమణి మన డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి. అక్టోబరు 26 తేదికి-240 మాసాల (20 సంవత్సరాల) అధికార జీవితాన్ని పూర్తి చేస్తున్నారు శ్రీ గోపాలరెడ్డి. ఆ సంతోష సమయంలో వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

1937 లో నూనూగుమీసాల నవయవ్వనంలో మద్రాసులో మంత్రిఅయ్యారు శ్రీ గోపాలరెడ్డి రాజాజీ ప్రధానిత్వంలో వారు 14-7-37 నుండి 30-10-39వరకు, అంటే 2 సంవత్సరాల 3 నెలలా 14 రోజులు మంత్రిగా వుండినారు. మరలా మద్రాసులోనే 23-3-47 మొదలు, 8-2-52 వరకు - 4 సంవత్సరాల, పది నెలల 16 రోజులు మంత్రిగా పనిచేశారు. అంటే మద్రాసురాష్ట్రంలోనే మొత్తం 86 మాసాలు అమాత్యులుగా వుండినారు. మూడుసంవత్సరాల వ్యవధి తర్వాత, కర్నూలులో 28-3-55 నుండి 1-11-56 వరకు - 1 సంవత్సరం 7 నెలలా 4 రోజులు ఆంధ్ర ముఖ్యమంత్రిగా వుండినారు. ఇరవైతొమ్మిదిరోజులు పదవికి దూరమై మరలా హైదరాబాదులో 30-11-56 నుండి 2-4-58 వరకు, 1 సంవత్సరం 4 నెలల 2 రోజులు హైదరాబాదులో హోం, ఆర్థికశాఖలను నిర్వహించారు. ఢిల్లీలో 2-4-58 నుండి 31-8-63 వరకు - 5 సంవత్సరాల 4 నెలలా 29 రోజులు కేంద్ర మంత్రిగా వ్యవహరించారు. దాంతటితో ఎన్నికపదవుల అధ్యాయం ముగిసింది. 1-5-67 నుండి ఉత్తరప్రదేశ్ రాజ్యపాలకుడుగా వుంటున్నారు. అంటే గోపాలరెడ్డిగారు రేపు 26 తేదికి 240 మాసాలు, అంటే ఇరవైఏళ్ల, అధికార జీవితాన్ని పూర్తి చేస్తారు.

గోపాలరెడ్డిగారివలె ఇంత సుదీర్ఘకాలం అధికారపు వెలుగులోవున్న నాయకులు దేశంలో బహు కొద్దిమంది వుంటారు. 1937 ప్రప్రథమ కాంగ్రెస్ మంత్రి వర్గాలలో వున్నవారిలో చూస్తే ఈ నాడూ అధికారంలో వున్న వారు రాష్ట్రపతి శ్రీ గిరి, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథ దాస్, డాక్టర్ గోపాలరెడ్డి గారలే కనబడతారు. ఇరవైఏళ్ళ అధికార పదవీయోగాన్ననుభవించిన వారుకూడా బహు కొద్ది. జగజీవన్‌రాం, స్వర్ణసింగ్, సత్యనారాయణ సిన్హా లోటి ఏ ముగ్గురు నలుగురో వుంటారు. శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు దీర్ఘకాలమే పదవిలో వుండినారు; అయినా 15 సంవత్సరాలే. అయితే అందులో సగంకాలం ముఖ్యమంత్రిగా వుండినకీర్తి ఆయనకు దక్కుతుంది. రాజస్థాన్ సుఖాడియాకు సుదీర్ఘ అధికారయోగం వుండినదికాని, అదికూడా పదిహేడు సంవత్సరాలకు మించలేదు. అందువల్ల గోపాలరెడ్డిగారిది అపూర్వమైన అదృష్టయోగమనే అనాలి.

గోపాలరెడ్డిగారి అధికార జీవితానికి ఒక విశిష్టత, ఒక ప్రతిష్ఠ, ఒక గౌరవం, ఒక మర్యాద వున్నది. గోపాలరెడ్డిగారివలె ఇరవైఏళ్ల అవిచ్ఛిన్నంగా అధికారంలో వున్నవారు కొద్దిమంది వుండవచ్చుకాని ఇంత దీర్ఘకాలపు అధికారం తర్వాత, మచ్చలేకుండా మాన్యత పొందినవారు వున్నారో లేరో ననుకోవలసి వస్తుంది. అధికారం వ్యక్తిలో వైరితలలు వేయిస్తుంది; చెడువారలకు ప్రతిష్ఠతుంది; చేయరాని పనులు చేయిస్తుంది; అప్రతిష్ఠపాలు చేస్తుంది. గోపాలరెడ్డిగారికి మాత్రం అధికారం అంగాలకు పరిమళంవలె శోభించింది. అధికారంవల్ల గోపాలరెడ్డిగారికి పేరు వచ్చివుండవచ్చు; కాని గోపాలరెడ్డివల్ల వారు అలంకరించిన పదవులకు ప్రతిష్ఠ వచ్చిందనేదికూడా గుర్తించక తప్పదు.

ప్రజాహిత జీవితంలో, అందులో రాజకీయ జీవితంలో నీతి బాయితీలను నిలబెట్టుకోవడం, నిష్కలాగా వ్యవహరించడం, సిగ్గులేని బయటపడడం అసాధారణమైన విషయం. అందులో ఈ రోజులలో అది ఎటువంటి స్థితప్రజ్ఞునికైనా సాధ్యమయ్యే పనికాదు. కాని గోపాలరెడ్డిగారు అధికారపు ప్రలోభాలను, ఆవలక్షణాలను నిగ్రహించుకొని, కీర్తిగౌరవాలను పొందగలిగాడంటే, ఆయన అసిధారావ్రతం చేసివుండాల. గోపాలరెడ్డిగారు తొలుత తొలుత అపార్థం చేసుకోవడ్డారు, నిష్ఠూరాలను పొందారు, దుష్ప్రచారాలకు దుమారాలకు గురియయ్యారు. కాని ఆయన చిటనేటం లక్ష్యపెట్టలేదు, చలించలేదు, తన దారిం తప్పలేదు. చివరకు ఎవరైతే ఆయన్ను అడిపోసుకున్నారో, వారే ఆయన్ను సరిగా అర్థం చేసుకున్నారు, హర్షించారు, అభినందించారు. నిష్కళంకమైన, న్యాయశీలమైన, నిర్మలమైన తన ప్రవర్తన ద్వారా పూజనీయుడైనాడు శ్రీ గోపాలరెడ్డి. అటువంటి మహాభాగ్యం ఏ కొందరికి మాత్రమే లభిస్తుంది ఇరవైఏళ్ల అధికారంలో వుండడంకాదు గొప్పతనం; ఇరవయ్యేళ్ల అధికారం తర్వాత వివాదరహితుడుగా, సర్వప్రియుడుగా సుశ్లోకుడు కావడమే విశేషం.

గోపాలరెడ్డిగారు తన అధికార జీవితంలో చాల విషయాల్లో విఫలుడైనాడు. ఆయనలో చాల లోపాలుండినాయి. రాజకీయవాదిలో వుండవలసిన నాజూకుతనాలు ఆయనలో పూర్తిగా లోపించాయి. ఆయన పార్టీలో గ్రూపులు కట్టలేకపోయాడు; ప్రభుత్వంలో గ్రూపు దృష్టితో వ్యవహరించలేకపోయాడు; ప్రజాజీవిత వంచేంద్రియాలను మించలేకపోయాడు; సర్వాధికారిగా చెలాయించలేకపోయాడు; పదవికోసం తలలు రంగులు మార్చలేకపోయాడు; ఆయన అనుచరులకు, అభిమానులకు వరాలు ప్రసాదించలేకపోయాడు; పనులు చేసిపెట్టలేకపోయాడు; కనీసం నాలుగు సంతైనా తియ్యనిమాటలుచెప్పి తాత్కాలికంగా మెప్పుపొందలేకపోయాడు. తన అనుచరవర్గంకటునా ఒకదాన్ని సృష్టించుకోలేకపోయాడు. ఈ అన్ని సుగుణాలకు ఆయనకు లభించిన బహుమతి- ఎన్నిక రాజకీయాలకు, ఎన్నిక పదవులకు దూరమైన గవర్నరు గిరి! ఈ కలుషిత వాతావరణంలో, ఆయనకు అది వరప్రసాదంగా పరిణమించిందనుకోండి!

రాజకీయవాదుల్లో అరుదైన మరో సుగుణం గోపాలరెడ్డిగారిలో ప్రాధిపేసుకుంది. రాజకీయవాదులకు సాహిత్యము కళలు మక్కువలు, వాటిలో వారికి అభిరుచియుండదు; అవంటే వారికి అభిమానం వుండదు; వాటినిగూర్చి వినలేరు, చూడలేరు, సహించలేరు. సాధారణంగా ఆ గాలి, ఆ వాతావరణం, ఆ వాసన వారికిగిట్టవు. ఆ రసజ్ఞత వారిలో పూజ్యం. దానికి మినహాయింపు శ్రీగోపాలరెడ్డి. గురుదేవుని శిష్యరికం, విశ్వభారతి వాతావరణం గోపాలరెడ్డిగారిని సాహిత్యప్రియుడుగా, కళాభిజ్ఞుడుగా, విశాలహృదయుడుగా రూపొందించాయేమోననిపిస్తుంది ఆయన రచయిత; ఎందరోరచయితలను, రచనలను ప్రోత్సహించారు, చేయూతనిచ్చారు. సాహిత్యసభలు, కవితాగోష్ఠులు, ముషాయిరాలు, కళాప్రదర్శనలు గోపాలరెడ్డిగారి కాలాన్ని సగమైనా తీసుకుంటాయి. రాజకీయ రణగొణలు, గొడవలనుండి కొంతసేపు బల్లగా తప్పుకొని, సాహిత్యకళారంగాల్లో ఆయన విశ్రాంతి పొందేవాడు, హాయిని అనుభవించేవాడు, ఆనందాన్ని గ్రోలేవాడు. గోపాలరెడ్డిగారి రాజకీయ వ్యక్తిత్వానికి ఆయన సాహిత్య ప్రియత్వం మాన్యతను గూర్చింది. ఆంధ్ర సాహిత్య అకాడమీద్వారా, కేంద్ర అకాడమీద్వారా ఆయన చేస్తున్నసేవ సువర్ణాక్షర లిఖితం.

గోపాలరెడ్డిగారివంటి సచ్ఛీలుర అవసరం, అస్తవ్యస్తము అవినీతిగ్రస్తము అయిపోయిన నేటి రాజకీయ రంగానికి ఎంతైనావుంది. కాని అవకాశాలే లేవు. అటువంటి అవకాశాలు కలగాలని, అటువంటి పదవిలోనే ఆయన తన అధికారపు జీవిత రజతోత్సవాన్ని జరుపుకోవాలని మా ప్రార్థన. రెండువందల నలభై నెలల రాజయోగాన్ననుభవించిన ఈ అపూర్వతరుణంలో గోపాలరెడ్డిగారిని మరొకసారి అభినందిస్తున్నాము.

—



## జనవాణి

### ఆత్మకూరు కరువుపనులు—విమర్శలకు జవాబు

గతవారం శ్రీ జి. సి. కొండయ్యగారు ఆత్మకూరు కరువుపనులనుగూర్చి విమర్శలు చేశారు. యథార్థవిషయాలను ప్రజల ముందు వుంచవలసిన ధర్మం నా మీద వున్నది.

రోజుకు మనిషికి మూడురూపాయలు కూలి ఇవ్వాలనే షరతేమీలేదు. చేసిన పనినిబట్టి, ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల ప్రకారం కూలి ఇవ్వాలని మాత్రం వుంది. పదిమందిచేత చేయించి, నూరుమందిని మస్టర్ రోల్‌లో వ్రాస్తారనే ఆరోపణ నిరాధారమైంది. మస్టర్ రోల్ రికార్డులు వగైరాలు 15 తేది నెల్లూరు ఆర్. డి. ఓ. గారు తనిఖీచేసి సంతృప్తి ప్రకటించారు. బట్టేపాడు సర్‌పంచ్‌ను, గ్రామపెద్దలను పిలిపించి, చేసిన పనికి బట్టే డబ్బు చెల్లించబడునని చెప్పి; పనివారిని వొప్పించి తక్కువ కూలికైనా పని జరుగునట్లు ప్రయత్నించాలని ఆర్. డి. ఓ. గారు వారికి సలహా యిచ్చారు.

క్యాష్ ప్రోగ్రాంక్రింద పనులులేని చోట్ల కృషికై పనులు కల్పించాలి. బట్టేపాడు, అప్పారావుపాలెం చెల్లా పీరియాకు చెందివున్నవి. అక్కడ సకాలంలో పైరు ఎక్కనందున ఆ గ్రామంలో లేబరు పని దొరకుతున్నది. ఆత్మకూరు టవునులో లేబరు ఎక్కువ, ఉపాధి అవకాశాలు తక్కువ. అందువల్ల ఆత్మకూరు టవున్ నుండి లేబర్‌ను తీసుకోవడం జరిగింది.

అనుమసముద్రంలో మందిరనిర్మాణం సగం త్రవ్వి వదిలేశారనడంకూడా సరికాదు. ఇది కరువుపనులక్రింద మంజూరైంది కాదు. సమితి నిధులనుండి చేపట్టబడి, కంట్రాక్టరుద్వారా పని జరుగుతున్నది. ఈ పనికి ఇంతవరకు డబ్బుచెల్లించలేదు. అనుమసముద్రంపేటలో బావి పని జరుగుతున్నది. పట్టించుకోకుండాపోయింది ఏమీలేదు. దానికి ఇంతవరకు ఒక్కపైసకూడా చెల్లించలేదు.

యథార్థం తెలిసికోకుండ ఇటువంటి దుష్ప్రచారం లేవదీయడం ఎవ్వరికీ మంచిది కాదు. పై విషయాల్లో ఎవ్వరూ ఏమి సిగ్గపడవలసిందిలేదు, ఎవరినీ శిక్షించవలసిన అవసరమూలేదు. సిగ్గుపడాల్సిన విషయాలు వేరే కొన్నివున్నాయి.

కొండయ్యగారి తమ్ముడు వాసిలి సర్‌పంచ్‌గా వుంటూ, ఆయన ఆయన అనుచరులూ, గత సంవత్సరం వాసిలి చెరువు తెగి, ఆయకట్టుదారులు అంతాగా గొట్టిగట్టకలే, తాము చేసినట్టు పి. డబ్ల్యు. డి. వారితో మిలాఖత్ అయి సదరు పనికి డబ్బు తెచ్చుకొని స్వాహాచేశారు. పోయిన సంవత్సరం వాసిలి చెరువు నీరు ఇతర గ్రామాలకు పోకుండాచేసి, వాసిలిబాలాకి ఎకరాకు రూ 4 ల వంతున దండారు. ఆ డబ్బు ఏమిచేశారో తెలియదు. నాలుగు గ్రామాలకు చెందిన చెరువు నీళ్లను అమ్ముకోడానికి వీరికేమి అధికారముందో మరి! చెరువుకాల్వ తెస్తామని 8వేలు దండి ఇప్పటి వరకు ఆయకట్టు దారులకు జమఖర్చులు చెప్పలేదు.

కొండయ్యగారు ముందు తన గ్రామంలోని ఈ లోపాలను సవరించడం ఉత్తమం.

—సి. వి. కృష్ణారెడ్డి
సమితి ప్రెసిడెంటు-ఆత్మకూరు.

▲

### సంస్కృతం స్కూళ్లో చదవడం నేరమా?

10 వ తరగతి పరీక్షా ఫలితాలు

—రెండవ 12 వ పేజీలో

# బాంగ్లాసమస్యపై ప్రభుత్వం-ప్రతిపక్షాల మధ్య అగాధం!

బాంగ్లాదేశ్ స్వతంత్ర ప్రభుత్వాన్ని గుర్తించవలెను - అని భారత కమ్యూనిస్టు పార్టీఅన్నది. ముక్తివాహినికి అన్నిరిధాలా సాయపడవలెనుకూడా అన్నది.

ఐతే సోవియట్ రష్యా అంతర్యం వేరై వున్నదని విమర్శకులు భావిస్తున్నారు. మును వటికంటె ఎక్కువగా ఆదేశ ప్రభుత్వం, ప్రజలు పాక్ దుండగాలను, ఘోరకృత్యాలను ఖండిస్తున్నారు. తూర్పు సీమ ప్రజల అభీష్టానుసారం రాజకీయ పరిష్కారం చేసుకోవడానికి పాక్ పెత్తందార్లు సిద్ధంకావలెనని అన్నారు.

సిమ్లాకాంగ్రెస్ సమావేశ సమయంలో, ఏ రాజ్యపు ఒత్తిడికి భారతదేశం లొంగదని, బాంగ్లాదేశ్ విషయంలో పరిపూర్ణ స్వేచ్ఛను తన ప్రభుత్వం కలిగివున్నదని ప్రధానమంత్రి ప్రకటించింది.

ఇంతజరిగినా, బాంగ్లాదేశ్ ఉద్యమాన్ని మన ప్రభుత్వం అఖరుకు కొంపదీసి దిగ జార్చివేస్తుందా?-రష్యా-అమెరికాల వలుకు బడికీ, మాయామర్మాలకు లోనైపోయి, ఏదోఒక పరిష్కారానికి అంగీకరిస్తుందా? అనే ప్రశ్నలు కాంగ్రెసేతర పార్టీలన్నిటిని వేధిస్తున్నవి. ఆ పార్టీల నాయకులు బహిరంగంగా తమ సంశయాలను వెల్లడిస్తున్నారు. పత్రికలలో ఈ సందేహాలను నిస్సంకోచంగా వెలిబుచ్చుతున్నారు.

తూర్పు యూరప్‌లోను, మరొక ప్రాంతంలోనూ ఒకదేశంలో పాక్-భారత నాయకుల భేటీ జరగడానికి అగోచరమైన పనికూడా సాక్కింది.

ఈ గందరగోళానికి మన విదేశాంగ మంత్రి, రష్యా ప్రధానమంత్రి కారకులైనారు. తెలిసికాదు- పొరపాటున! ఇటువంటి విషమసమయంలో అట్టి పొరపాటు క్షంతవ్యంకాదని విమర్శకులందురుగాక! కాని జరిగిందది.

సిమ్లాసభలలో మాట్లాడుతూ, స్వర్ణసింగ్ అన్నారు: "తూర్పుసీమ ప్రజల అభీష్టప్రకారం లేక ఇప్పటి పాక్‌పరిధిలో అత్యధికమైన స్వపరిపాలన బాంగ్లాదేశ్ ఉద్యమ పరిష్కారం కాగలదు." పాక్ పరిధి అనే శబ్దం కొంప ముంచిందని వ్యాఖ్యాతలు ఆయనమీద విరుచుకపడ్డారు. అంతట ఆయన దానికి సమాధానమిస్తూ 'నా ఉద్దేశ్యం స్వతంత్ర బాంగ్లాదేశ్ నిర్మాణమేకాని అన్యంకాదు. నే చెప్పినదానికి నాగ్యాఖ్యానం అంతే' నన్నాడు.



నోరు జారితే....

అల్జీరియాపెళ్లి కోసిగిన్ అక్కడి ప్రభుత్వ నాయకులతో కలిసి యిచ్చిన ప్రకటనలో బాంగ్లాదేశ్ ప్రస్తావన సందర్భమై శరణార్థుల విషయంగాని, ప్రజల తిరుగుబాటు విషయంగాని, ఘోరమైన పాక్ దుర్మార్గాలను గూర్చిగాని ఏమీలేదు. దక్షిణాసియాలో వచ్చిన సంఘర్షణను తగ్గించుకుని తమ తమ సమైక్య రాజ్య రూపాలకు భంగంలేకుండా భారత-పాక్ రాజ్యాలు నిగ్రహంతో వ్యవహరించడం మంచిదని అందులోవున్నది. మాస్కోవారికే ఇది విపరీతమనిపించిందేమో?

**లోకవృత్తం**

శిఖ లేనిది పాగ లేదుగదా! అందు వలన, బాంగ్లాదేశ్ ఉద్యమం పూర్తిగా విజయవంతంకాకుండా రాజీపద్ధతిలో పరిష్కారం చేయించడానికి లోలోన అమెరికా-రష్యాలు పూనుకున్న విగనక అభావాన్ని మనవారికి తెల్పుదమైనది గనక ఎంత రహస్యంగా దాచుకున్నా, లోపలిభావాలు రెండుచోట్ల గబుక్కున బయటబడిపోయినవని విమర్శకులంటున్నారు.

ఇందుకే మొదటినుంచీ మేమంటూ వున్నది-బాంగ్లాదేశ్ విషయంలో దేశంలో పార్టీలన్నీకలిసి ఆలోచించుకుని బాంగ్లాదేశ్ విమోచనంకోసం సమైక్యంగా కృషి చేయవలెనని! కమ్యూనిస్టుపార్టీ,జనసంఘ్, సోషలిస్టుపార్టీ అన్నీ పూర్ణస్వాతంత్ర్యం గల బాంగ్లాదేశ్ కావాలనే అంటున్నవి. భారత ప్రభుత్వం అలాగే అంటున్నది. అనప్పుడు ప్రభుత్వ నాయకులు ఈ పార్టీల నాయకులను పిలిచి, దేశహితం కోసం, మనమందరం కలిసి చేయవలసిన కార్యక్రమాన్ని మనకు సూచించడం న్యాయం. అందుకు బదులుగా, మన ప్రధానమంత్రి పైకిచెప్పేది ఒకటీ, చివరకామె చేసేది ఒకటీ అనే అభిప్రాయం ప్రచారం కావడం సరియైన మార్గమా?

ప్రతి పక్షాల చిత్తశుద్ధిని శంకింతామా? ఈ అంశంలో ఆస్కారమేలేదు. ప్రభుత్వం మెత్తబడిపోయిందా? అని మాకు తోచదు. ఐనా ఇరువురి మధ్య అగాధం ఏర్పడిందే?

బాంగ్లాదేశ్ ఉద్యమానికి ప్రపంచంలో ఆదరం కలిగిన ఈ సమయంలో, ముక్తివాహిని విజయ పరంపర వచ్చే ఈ సమయంలో, మన ప్రభుత్వ ధోరణిపై అంతర్యంపై మన ప్రతి పక్షాలకు సంశయాలు కలగడమా? ఏమిటీ వైపరీత్యం?

ఐతే ఈ పంక్తులందే లోపుగానో, అందిన పిమ్మటనో మన గొడవలన్నీ తీరిపోయే పరిస్థితి వస్తున్నట్లున్నది. యుద్ధ మేఘాలు ఆవరించినవి. సంకుల సమరం ద్వారానే పరిష్కారాలు రానున్నవి.

ఇతర సంఘర్షణలకు మిలిటరీ పరిష్కారమా లేక రాజకీయ పరిష్కారమా అనే చర్చ వర్తించినది గాని మన యీ పరిస్థితికి ఆ చర్చ వర్తించదు. అటువంటి ప్రసంగం వ్యర్థప్రసంగం, వృథాప్రయాస.

స్వతంత్ర బాంగ్లాదేశ్ నిర్మాణమే తిరుగుబాటు జేసిన ప్రజావాహినికీ, మనకూ శరణ్యం. రెండవ మార్గం లేదు. ఇది సంప్రదింపు వలన రాదని అందరికీ తెలుసును. కాని, పాశ్చాత్య ప్రపంచంలో లాంఛనార్థంగా లోపాయకారీ అర్థాలతో ప్రకటనలు చేయడం ఒక అలవాటై పోయింది గనక, నర్మగర్భంగా మన హితైషులందరు పల్కుతున్నారు.

ఈ విషయంలో నిజం ఇద్దరెరుగుదురు. ఇద్దరిలో ఒకరు పాక్‌చెరలో వున్నారు. మరొకరు అగ్రరాజ్యాల చెరలో వున్నారు. ఈ చెర విడిపించుకుని బయటపడిన తర్వాత వీరే ఆ చెరనుంచి వారిని విడిపించగలరు. సంకల్పబలం, సాహసం వుంటే ఈచెర విడిపించుకోవచ్చును. అవి రెండూ వున్నట్లే మనకు నమ్మబలుకుతున్నారు గనక, సత్ఫలితాన్నే ఆశింతాము.

. . .

ఈ పక్కలో బల్లెం సంగతి చర్చింది నాటింతవరకు! ఆ పక్కలో బల్లెం సంగతి చీకట్లో చిందులాటగా వున్నది. ఆరాజ్యంలో ఎవరెవరు ఎట్లావున్నారో, వారి యోగక్షేమాలెట్టివో తెలియడం లేదు.

మావో మాయమైనాడన్నారు. కాదు, లిన్‌పో లేడన్నారు. చౌ-ఎన్‌లాయ్ విషయమై పుకార్లేమీ లేవుగనక, అతడే ఇకపైనాకు ముకుటంలేని చక్రవర్తి అని కొందరి వ్యాఖ్య.

మన పల్లెలలో సామెత చెబుతుంటారు. అమ్మలక్కలు శ్రద్ధగావిని, ఆనందించి, సామెత చెప్పేవారిని బహూకరిస్తుంటారు.

—తరువాయి 10 వ పేజీలో


## అన్నీ సరిక్రొత్త రకాలే!

కంచి పట్టుచీరలు, క్యాలిసింథ్, క్యాలినిట్, క్యాలికుట్, క్యాలిజం చీరెలు, బాంబేడయింగ్ ఫుల్‌వాయిల్ చీరలు, లక్ష్మీ మిల్లు 100% టెరీన్ చీరలు, మఫత్‌లాల్ టెర్రికాట్ సూటింగులు, షర్టింగులు, యింకా....ఎన్నో ఎన్నో క్రొత్తరకాలు.

తప్పక వెంటనే దయచేయండి.

**మోహిని స్టోర్సు**

(Estd: 1949)

కొంజేటి వెంకయ్య,

క్యాలికోమిల్సు అప్రూవ్డ్ షోరూమ్

ట్రంకురోడ్డు (Tel: 282) నెల్లూరు.


## పెరియార్ పెడబుద్ధి!

దైవాన్ని సృష్టించినవాడు అవివేకి-దైవప్రచారం చేసేవాడు దుర్మార్గుడు-దైవపూజ చేసేవాడు అనాగరికుడు - ఇదీ పెరియార్ వరస. 93 వ జన్మదినం నాడు ఆయనను సన్మానించడానికి తిరుచినాపల్లి (శ్రీరంగం)లో ఏర్పాటైన సభలో ఆయన పలికిన సుభాషితాలలోనివే పై వాక్యాలు. హరిజన సంక్షేమ మంత్రిణి శ్రీమతి ముత్తు పెరియారే (శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్) తమ దైవం అని ప్రకటించింది. వ్యవసాయమంత్రి ధర్మలింగం పెరియార్ ఆదేశాలను అమలు పరచడమే డి. ఎం. కె. ప్రభుత్వ విధి అని తెలియజేసినాడు. ఒక వెండి పళ్లెమును భక్తితో ఆయన తమ నాయకునికి సమర్పించినాడు.

అనుయాయుల విశ్వాసంతో నాయకర్ పరవశుడైనాడు. వెంటనే ఎలుగెత్తి చాటినాడు: "ఆలయాలకు పోకండి. దేవుళ్ల బొమ్మలను పగలగొట్టండి. రాబోర్తవెంటనున్న ఆలయాలను ధ్వంసంచేయండి."

నాయకర్ శిష్యులుగా ముస్లిములు, క్రైస్తవులు, పార్శీలు చేరితే అన్ని రకాల మందిరాలు మాయమైపోతవి!

కొన్ని దిన్న శిలలపై దైవదూషణ చేస్తూ వ్రాయించి, ఆ శిలలను అక్కడక్కడా నాయకర్ స్థాపన చేస్తాడు. వాటినిచూచినారా, ఆలయాలను ధ్వంసం చేసే కార్యక్రమం ఆరంభమవుతుందని ఆయన హెచ్చరించినాడు.

కులశేఖరాళ్వార్ ముకుందమాలకు పేరు గాంచిన శ్రీరంగంలో ఈనాటి కిట్లా జరిగింది. తమిళనాటి ప్రజ ఈ దృశ్యాన్ని ఎట్లా సహకరిస్తుందో చూదాం

## డి. యం. కె. మీద అందరి దాడి!

ఈ రచయితకూ కాంగ్రెసువారికి (సిండికేట్ కాంగ్రెసుపార్టీవారికి) ఎంతదూరమో చదువరులెరుగుదురు. ఐనా, తమిళనాడులో ధైర్యంగా ఇప్పటికీ నిల్చి డి.యం.కె. దుండగాలను ఎదిరించే కామరాజ్ పార్టీని మేము అభినందిస్తున్నాము. సేలంలో ఈ పార్టీ అక్టోబర్ 8, 9 తేదీలలో కూడి మనకు తెలియజేసిన అంశాలు గమనించ దగినవని విన్నవిస్తున్నాము.

మద్యనిషేధం: 1937లో మద్యనిషేధం వచ్చింది. అప్పటినుంచీ పేద-సాదా-బీద-బిక్కీ ప్రజలు బాగుపడినారు. మద్య నిషేధం తొలగించగానే విద్యాగా, ఆర్థికంగా, సాంఘికంగా పేదలు దెబ్బతినటమేకాక, పైగా అల్లరులెక్కువై శాంతికి భంగం కలుగుతున్నది. అందువలన డి.యం.కె. ప్రభుత్వం మళ్లీ మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టవలెను." భారతదేశం మొత్తంమీద ఏకగ్రీవంగా ఇంతగట్టిగా ఈ సమస్యపై ఏ పార్టీకూడా చెప్పలేదు. కామరాజ్ పార్టీది కిరాచే నిస్సంశయంగా! తమిళనాటి పరిస్థితి కూడా ఈ పార్టీకి అనుకూలించింది. మద్య నిషేధం వలన ఆ రాష్ట్రంలో సత్ఫలితాలే గాని దుష్ఫలితాలు రాలేదు. అందువల్లనే అట్లా దాని జోలికి పోలేదు. ఇప్పుడెందుకు డి.యం.కె. పార్టీవారి పని చేశారని అడిగితే 'ప్రజలకది లాభదాయకమైనా అందులో మా పార్టీకేమి కలిసివచ్చింది' అని జవాబు వచ్చిందని కొందరు వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

### వారం వార్తం

సహకార సంఘాలు: "ఏ విలో ప్రవేశించి డి. యం. కె. తన పార్టీని అక్రమంగా బలపరచుకుంటున్నది. ఇది తప్పు. వెంటనే ఈ పద్ధతి రద్దుకావలెను." కాంగ్రెస్ పాలనలోకూడా ఏమూలా అధికారంలోనుంటే ఆ మూలాకే గదా సహకార సంఘాల అప్పగింత! కమ్యూనిస్టులు, డి. యం. కె. వారు

—తరువాయి 10 వ పేజీలో


మద్రాసులో మరో నెల్లూరు హోటలు

ప్రశస్తమైన శాకాహార భోజనం

**హోటల్ సుప్రియ**

(ఏర్ కండిషన్డ్)

రాజ్‌కుమారి టాకీసుకు ఎదురుగా

పాండీబజారు - మద్రాసు-17

ఒక్కసారి విచ్చేయండి!

# చెనగలుతిని చెయ్యికడుక్కున్నట్లుంటుంది అమెరికా వ్యవసాయం!

[వట్టభద్రులై, వ్యవసాయ వృత్తిని స్వీకరించి, మాకెకి నూనుపాళ్ళ రైతు అనదగిన మినగల్లు సర్‌పంచ్ శ్రీ సామంతుల సుబ్బారెడ్డి; ఇంజనీరింగ పట్టభద్రులైన వ్యవసాయ కుటుంబీకుడు శ్రీ గునుపాటి హరిశ్చంద్రారెడ్డి ఈమధ్య అమెరికా, యూరప్ దేశాలకు వాహ్యాళి వెళ్ళివచ్చారు. రైతు బాబ్బి సుబ్బారెడ్డి అక్కడి వ్యవసాయ, పశు పరిశ్రమలను స్థూలంగా పరిశీలించారు. తన అనుభవాలను, అనుభూతులను శ్రీ సుబ్బారెడ్డి క్రింది వ్యాసంలో మా పాఠకులకు వివరిస్తున్నారు. —సం.]

వ్యవసాయ పద్ధతుల్లోకాని, వుత్పత్తుల్లో కాని, పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మనం ఎంతో వెనకబడి వున్నామని వొప్పుకోక తప్పదు. వారితో సరితూగడం మనకు ఇప్పట్లో అసాధ్యమైనా వారి దరిదాపుల కైనా చేరుకునే ప్రయత్నించాలి. దానికి మన వ్యవసాయ రంగంలో నవీన శాస్త్రీయ పద్ధతులు ప్రవేశపెట్టాలి. మన దేశంలో సేద్యం చాలవరకు పాత పద్ధతుల్లోనే జరుగుతున్నది. దాన్ని ఒక పరిశ్రమగా భావించి శాస్త్రీయ పద్ధతుల్లో పురోగమిస్తే తప్ప, జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆహారోత్పత్తులను చేయలేము.

పరిశ్రమలకు నిపుణులైన పనివార లవసరమైనట్లే, వ్యవసాయానికి కూడా

శ్రీ సామంతుల సుబ్బారెడ్డి
బి. ఏ. (ఆనర్సు.)

శాస్త్రీయ విజ్ఞానాన్ని ఆకళించుకున్న నిపుణులైన రైతాంగం అవసరం. ప్రస్తుతం శాస్త్రీయంగా వ్యవసాయం చేసేవారు మన దేశంలో లేకపోలేదు. కాని అలాంటివారు బహు కొద్దిమంది. అందువల్ల రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో శిక్షణనివ్వాలి; నవీన మార్గాలను బోధించాలి; వారిని ఆధునిక కర్షకులుగా తయారుచేయాలి. ఇది ఎక్కడో చెదురుమదురుగా, నామకార్థంగా జరగ కూడదు. దేశవ్యాప్తంగా జరగాలి; శాస్త్రీయ విజ్ఞానం ప్రతిరైతుకూ అందాలి; ప్రతిరైతూ ఆధునిక పద్ధతులు అవలంబించేట్లు చేయాలి.

మనదేశంలో తిండికొరత లేకుండా వుండా లంటే, మనజనాభా పెరుగుదలకు సరిపడు ఆహారధాన్యాలు వుత్పత్తి జరగాలంటే ఇది అవసరం.

నేను, మరి కొందరం మిత్రులం సెప్టెంబరు 2 తేది బయలుదేరి అమెరికా, యూరప్ దేశాలను సందర్శించాము. అక్కడి వ్యవసాయము, పశుపోషణ, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం వగైరాలన్నిటిని చూచే భాగ్యం కలిగింది. ఈ దేశాల్లోని వ్యవసాయాన్ని చూసిన నాకు మనం పాతకాలవు న్నామనిపించింది. ప్రతి రైతుకూ ఇటువంటి ప్రపంచ పర్యటన అవసరమేమో ననిపించింది. ఈపర్యటనలవల్ల ఆ రైతులో మార్పురావడంకాదు, అతని పరిసరాలు

—కొరవ 11 వ పేజీలో



అమెరికాలోని ధాన్యము, పశువుల మేత గిడ్డంగులు.



అమెరికాలోని ఒక మొక్కజొన్న చేలో రైతులతోవున్న సామంతుల సుబ్బారెడ్డి (ఎడమవైపు వ్యక్తి), గునుపాటి హరిశ్చంద్రారెడ్డి.



ఒక ప్రయివేటు పాడి కేంద్రంలో శ్రీ సుబ్బారెడ్డి.

# సజీవంగా సమాధి చేయబడ్డ వెంకటగిరి సంస్థాన లైబ్రరీ ఒక డాక్టరేటును ప్రసాదించింది!

రాజకీయాల్లోనేకాదు 'సెన్సేషనల్‌న్యూస్' వుండేది, సాహిత్యవార్తలు వ్యాఖ్యలుకూడా కొన్ని సెన్సేషనల్‌గా వుంటాయి. అట్లాంటి సాహిత్య 'సెన్సేషనల్ న్యూసు' ప్రకటించిన సన్నివేశాలు అప్పుడప్పుడూ ఆధునిక రైతు చరిత్రలో కొన్ని లేకపోలేదు. ఇటీవల కాలంలో నాకుతెల్సి అట్లాంటి సాహిత్య సెన్సేషనల్ న్యూస్‌ను తనవ్యాసరూపంలో ప్రసాదించిన వ్యక్తి కాళిదాసు పురుషోత్తం. వెంకటగిరిలో ఒక లైబ్రరీ వుందనీ, ఆ లైబ్రరీకి చారిత్రక సాహిత్యక ప్రాధాన్యం వుందనీ, అట్లాంటి అపురూప అక్షరనిక్షేపానికి ఇప్పటి వెంకటగిరి కుమారరాజాలు సజీవ సమాధివంటిదికట్టి కట్టడిచేసి వున్నారనీ ప్రజాదృష్టికి తెచ్చాడు పురుషోత్తం, తన సుదీర్ఘ వ్యాసంలో ఉద్విగ్నంగా. నాకుతెల్సి, ఎందరో సాహిత్యకులు ఈ వ్యాసాన్ని చదివి కనువిప్పు పొందారు, ఈవిషయమై ఆసక్తి కనబర్చారు. ఫలితం మాట దేవుడెరుగుగాని, వెంకటగిరి సంస్థాన లైబ్రరీ దీనావస్థనుగూర్చి వెలుగులోకి తెచ్చినవ్యక్తి పురుషోత్తం.

ఆ 'పురుషోత్తముడి'కి ఇప్పుడు పిహెచ్. డి. డిగ్రీ వచ్చింది. "వెంకటగిరి సంస్థాన సాహిత్యం: గోపీనాథం వెంకయ్య శాస్త్రి, ఇతరకవులు" అనే విషయమై పరిశోధన చేసిన కాళిదాసు పురుషోత్తానికి డాక్టరేట్ పట్టా ప్రసాదించింది పూనా విశ్వవిద్యాలయం. ఆ డాక్టరేట్ నిడదవోలు వెంకటరావు మొదట్లో అర్థంవర్థా, రావ్వు ఆర్కివ్స్ కాక ఆయనకు మూడేళ్ళ పాటు నెలకు 250 రూపాయల చొప్పున కాబోలు స్కాలర్‌షిప్పు ఇచ్చింది. ప్రభుత్వం అతనిమీద ఖర్చుపెట్టిన మొత్తానికి ప్రతిఫలంగా అర్హమైన పిహెచ్. డి. పట్టాపొందాడు పురుషోత్తం, మరుగుపడి వుండిన సాహిత్య విషయాలను వెలికి తెచ్చాడు.

డాక్టర్ బి. రామరాజు పర్యవేక్షణలో సాగింది ఆయన పరిశోధన. తిరుపతి విశ్వవిద్యాలయం ఆచార్య జి. ఎన్. రెడ్డి, గుంటూరు పోస్టుగ్రాడ్యుయేటు సెంటర్ డాక్టర్ ఎస్వీ జోగారావు పురుషోత్తం పరిశోధనాపత్రాన్ని పరిశీలించి డిగ్రీకి సిఫారసు చేశారు. ఈ 'పరిశోధనాగ్రంథం'లో కొన్ని అజీర్ణాంశాలు, అసంతృప్తికరమైన భాగాలున్నా మరుగునబడిపోయిన వెంకటగిరి సంస్థానానికి సంబంధించిన విస్తార

బం. గో. రె.

మైన సాహిత్యాన్ని చరిత్రనూ త్రవ్వి తీశాడు, కొన్ని మౌలికమైన నూతన విషయాలు వెలికితెచ్చాడు.

వెంకటగిరి సంస్థాన రాజకీయసామాజిక చరిత్రను స్థూలంగా చర్చించాడు, సంస్థాన పోషణకు సంబంధించిన విశేషాలను దండిగానే గుదిగ్రుచ్చాడు. వెంకటగిరి సంస్థానంతో పెనవేసుకున్న నెల్లూరు చరిత్ర కూడా అక్కడక్కడా ప్రస్తావనకు వస్తుంది. రామాయణం (గోపీనాథ రామాయణం), కృష్ణజన్మఖండం వంటి పౌరాణిక యితివృత్తాలతో కూడిన కావ్యరచన చేసి 'కృష్ణార్పణ' అనుకుంటూ సాధుస్వభావుడై వుండదగిన కవి 'బ్రహ్మానందశతకం' వంటి పచ్చిబూతు శృంగారకావ్యం వ్రాయడానికి కల్గిన ప్రేరణ ఏమిటి? అసలు అది ఆయన వ్రాసిందేనా? అనే విషయాన్ని గూర్చి చాలా మౌలికమైన వాదలాలు చూపుతూ చర్చించాడు తన పరిశోధన వ్యాసంలో. ఆనాటి వెంకటగిరిరాజా అయిన సర్వజ్ఞ కుమార యాచేంద్రుడి దగ్గరవుండి దీనిలిన అని తేల్చాడు పురుషోత్తం. ఆయన వచనంలో వ్రాసిపెట్టిన భావాలను గోపీనాథం వెంకయ్యశాస్త్రి (గోపీనాథ వెంకటకవి అని మనవాళ్ళు సంస్కృతీకరించుకున్నారు) గారు పావం పద్యరూపంలో పెట్టారు, ఛందోబద్ధం చేశారు. రాజాగారు తనకొచ్చిన, తనతలలో మెదిలిన శృంగార భావాలను వచనంలో వచ్చిగా పెట్టి లేఖరూపంలో వ్రాసి గుర్రాలమీద సేవకులద్వారా కావలి దగ్గరవున్న వెంకయ్యశాస్త్రి పూరికి పంపితే, ఆయన దాన్ని చదువుకుం

—కొరవ 8 వ పేజీలో

## హైబ్రిడ్ జొన్న, సజ్జ సీడ్ ప్రొడక్షన్

మహేంద్ర హైబ్రిడ్ సీడ్స్ కంపెనీ, జాల్నా (మహారాష్ట్ర)

వారు నెల్లూరుజిల్లాలో హైబ్రిడ్ జొన్న, సజ్జ సీడ్ ప్రొడక్షనకు అగ్రిమెంటుబాండు యివ్వనున్నారు. కాబట్టి వుత్సాహముగల రైతులు ఈక్రిందివారిని సంప్రదించవలసినదిగా కోరుతున్నాము

వివరములకు:

షేక్ షఫీసాహెబ్ B. Sc., (Ag.)
c/o శ్రీనివాస సీడ్స్ సప్లయర్స్,
17/57 ట్రంకురోడ్ — నెల్లూరు

# కావలి అవిశ్వాసం

## ఛైర్మెన్‌కు వ్యతిరేకంగా 15 మంది కౌన్సిలర్ల సంతకం!

14 తేది సాయంకాలం మెజారిటీ మునిసిపల్ కౌన్సిలర్లు శ్రీ ధారా నరసింహశాస్త్రి (కౌన్సిలరు) అధ్యక్షతన సమావేశమై మున్సిపల్ ఛేర్మెను శ్రీ టి. రామమూర్తిమీద తమకు విశ్వాసం లేదని, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ చట్టం సెక్షన్ 46 ప్రకారం ఛేర్మెనుమీద అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలని, తీర్మానించారు. తీర్మానం మీద 1. కె. రామకోటారెడ్డి 2. యం. మస్తాన్‌బేగ్, 3. కే. పి. వెంకయ్య, 4. సమూధి నారాయణ, 5. చక్కా సత్యనారాయణగుప్త, 6. వేముల నాగేశం, 7. షేక్ ఖుబ్బుల్ అజీజ్, 8 బుర్లా రామవరెడ్డి, 9. టి. ముస్తానయ్య, 10. ధారా నరసింహశాస్త్రి, 11. ఏ. జాకబ్, 12. ఈంకిర్తు రాములు, 13. చేవూరు కాటయ్య, 14. యం. గంగాధరం, 15. యూ సుబ్రహ్మణ్యం గార్లు సంతకాలు చేశారు. ఆ తీర్మానాన్ని ఆ దినం సాయంకాలమే కే. రామకోటారెడ్డి కే. పి. వెంకయ్యగార్లు కావలి డిప్టీ కలెక్టరుకు అందచేశారట. బహుశా నవంబరు మొదటివారంలో ఆర్. డి. ఓ. గారు కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చునని వూహిస్తున్నారు.

కావలి మున్సిపాల్టీలో మొత్తంకౌన్సిలర్లు వుండేది 20 మంది. వారిలో కేశిరెడ్డి వెంకారెడ్డి, వెలంపల్లి సుబ్బయ్య, అనంతమ్మ, హేమలతమ్మ అను నల్గురు సంతకాలు పెట్టలేదు. ఇరుపక్షాలవారు తమతమ మనుషులను అదుపులో వుంచుకొన్నారని తెలుస్తున్నది. కొంతమంది కౌన్సిలర్లు కావలి

వోలుకు పోయింది గదమేకాని, నాగభూషణంభార్య పనిచేస్తున్నస్కూలును విజిట్ చెయ్యలేదు; సోషల్‌వెల్ఫేర్ స్కూలును కావోలం చూచివచ్చాడు. అందువల్ల భార్యను తిట్టాడనే ఆవేశంలో వుద్రేకంలో నాగభూషణం కొట్టివుంటాడనుకోడానికి వీలేలేదు. వేరేకారణం వుండాలి.

నాగభూషణం హెడ్మాస్టరు ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్నాడట. తన సీనియారి



కావలి మునిసిపల్
ఛేర్మెన్ శ్రీ టి. రామమూర్తి

టీని పరిగణించకుండా, జూనియర్ కు ప్రమోషన్ యిచ్చారనే అసంతృప్తి, ఆవేదన, ఆగ్రహం అతనిలో వున్నట్లున్నాయి. ఈ బి. డి. ఓ. వచ్చిన తర్వాతకూడా కలసుకొని ప్రమోషన్ విషయం అడిగాడట. ఈ దుస్సంఘటనకు కారణం అదిగానే వున్న

ట్లుంది బి. డి. ఓ చెప్పటం, సీనియర్ అనేదానికి నాగభూషణం మిలిటరీ సర్వీసుకూడా పరిగణనకునస్తుందా అనేది పరిశీలించవలసి వున్నదని; అయినా సీనియారిటీ అనేది సమితి అంతటిమీద లెక్కకు వస్తుందికాని, ఒక్క స్కూలు విషయం తీసుకోడానికి లేదని, ఆ విషయాన్ని నాగభూషణానికి స్పష్టంగా చెప్పాననీ-మాల్యాద్రిగారంటారు. నాగభూషణానికికూడా ప్రమోషన్ వచ్చే అవకాశ ముణ్ణిందని కూడా అంటాడు. నాగభూషణంకు బి.డి.ఓ. మాటలమీద నమ్మకం కలిగినట్లులేదు. తన జూనియర్ వద్ద ఏదో సంభావన పుచ్చుకొని, బి. డి. ఓ. తనకు ద్రోహం చేశాడనే అనుమానం అతన్ని పీడిస్తుండినట్లుంది. ఒక్క బి డి. ఓ యే కాకుండా, తాను ఎవరి సహాయాన్నైతే ఆశించాడో, ఎవరినైతే నమ్ముకున్నాడో వారుకూడా ద్రోహం చేశారనే భంగపాటు అతన్ని బాధిస్తున్నట్లుంది. 14 తేది బి డి ఓ. దగ్గరకు పోకముందు నాగభూషణం రాజవోలు పంచాయితీ ప్రెసిడెంటు చిట్టమూరు కృష్ణారెడ్డికి, ఆ హెడ్మాస్టరుకు, ఇంకెవరికో జాబులు వ్రాశాడట. వాటినిబట్టి బి. డి. ఓ ను కొట్టడానికి కారణం ప్రమోషన్ వ్యవహారమేనని తెలుస్తుంది. పంచాయితీ ప్రెసిడెంటుకు నాగభూషణం వ్రాసిన జాబు చదవండి:

''రాజవోలు- 14-10-71- ఉ 7-55:

''నేను మీ గురించి ఎలాంటి చెడుమాట అనడంకాని, చెడ్డగా మరెవరికి చెప్పడం కాని జరగలేదనుకుంటాను. అలాంటప్పుడు నా ప్రమోషన్ విషయంలో మీరు చిన్న నాటకం ఆడడం నాకు ఎంత బాధ కల్గిస్తున్నదో చెప్పలేను. ఇటువంటి ప్రమాదకరమైన తలలమార్పిడి మీవంటి పెద్దలకు తగునా? ఇటువంటి పరిస్థితులలో నేను ఈ ఊళ్ళో వుండలేను. నాకువున్న ఒకేబిడ్డను వదిలేసి గుండె రాయి చేసుకొని వెళ్ళిపోతున్నా. మరెవరిని నాలాబాధించవద్దని కోరుకుంటున్నా.''

ఇదీ జాబు. చిన్నబిట్టి ప్రమోషన్ విషయంలో పొందిన ఆశాభంగం అతన్ని మానసిక వైకల్యానికి గురిచేసిందని భావించవచ్చు. అయితే అతను పూర్తిగా ంది బయలుదేరడమే బి. డి. ఓ. ను కొట్టాలనే దుస్సంకల్పంతోనే బయలు దేరాడాంటే; అతను లేదంటాడట. ఆరోజు ఆఫీసుకు పోయి వాకిట్లో నిలబడి బి. డి. ఓ. కు నమస్కరించాడట. బి. డి. ఓ. గారు క్రిందినుంచి పైకి కోపంగాచూచి, తలవూపి, గమ్మ

—కొరవ 11 వ పేజీలో



13 తేది బుచ్చిలో సమితి కోళ్ళపెంపక కేంద్రానికి ప్రారంభోత్సవం జరుపుతున్న పంచాయతీరాజ్ కమీషనర్ శ్రీ. బి. ఆర్. కె. శాస్త్రి. ఈ సందర్భంలోనే 'కేర్' పోషణ వసతి కార్యక్రమానికి 'యూనిసెఫ్' ప్రతినిధి శ్రీ ఎస్. గుహాప్రసాదం ప్రారంభోత్సవం జరిపారు. ఉపన్యాస రహితంగా కార్యక్రమాలు జరిగిపోవడం విశేషం.

# పల్లెలు

వవలి అజ్ఞాతవాసంలో వున్నట్లుకూడా చెపుతున్నారు పూర్లోవుండే స్థానిక నాయకులు దాంవరకు మెజారిటీ కౌన్సిలర్లనే బలపరుస్తున్నట్లు చెబుతుంటున్నారు. ఎం.ఎల్.ఎ. సుబ్బానాయుడు ఈ గొడవే పట్టించుకోకుండా హైదరాబాదులోనే వున్నారు. ఈ పరిస్థితులుండగా ఛేర్మెను రాజీనామా యిచ్చినట్లు ఒకవదంతి ప్రచారం అయింది. కాని తుదకది ఉత్తదని తేలింది. కాని టవునులో ఎక్కడ పదిమందిచేరినా మున్సిపల్ వ్యవహారాలనుగూర్చి చర్చించేమాటలే వినబడుతున్నాయి. నిన్నా మొన్నటివరకు ఛేర్మెనుపక్షం వారనుకుంటున్న కౌన్సిలర్లు కొంతమంది ఈనాడు అడ్డం తిరగడాన్ని కొంతమంది గర్హిస్తున్నారు. —మా వి.

### ఆత్మకూరు దౌర్జన్యం

బి. డి. ఓ. మాల్యాద్రిపై, రాజవోలు టీచరు నాగభూషణం జరిపిన దౌర్జన్య వార్తను గతవారం చదివారు ఆ సంఘటన దురదృష్టకరమైనదని నాగభూషణం సాధుస్వభావాన్ని ఎరిగిన ప్రతి ఒక్కరు అంటున్నారు.

13 తేది బి. డి. ఓ. రాజవోలు స్కూలు ఇన్స్‌పెక్షన్‌కు పోయినట్లు, నాగభూషణం భార్య సమయానికి స్కూల్లో లేనట్లు, బి. డి. ఓ. ఏదో పరుషంగా మాట్లాడినట్లు, ఆ ఆవేశంలో నాగభూషణం బి. డి. ఓ. మీద చేయి చేసుకొని వుండవచ్చునని గతవారం వూహించడం జరిగింది. కాని అది పొరపాటు. బి. డి. ఓ. గారు ఆరోజు రాజ





దిగుబడి నధికం జేసే గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువుల వాడితే, అధిక లాభాలు ఖాయం.
ఎక్కువ పోషక పదార్థాలున్న గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువుల అన్ని రకాల పైర్లకు బాగా పనికొస్తాయి, ఎందుకనంటే।
■ వాటిలో నత్రజని అమోనియా రూపంలో ఉంటుంది. ■ వాటిలో ఉన్న భాస్వరామ్లం పూర్తిగా నీటిలో కరుగుతుంది. ■ అవి గుళ్ళు గుళ్ళుగా ఉండటం వల్ల అన్ని విధాలా అనువైనవి.
గ్రోమోర్ వాడటం వల్ల పంట దిగుబడి ఎట్లా పెరిగేది దేశం అంతటా వేలకు వేల రైతులు తెలుసుకున్నారు. మీరు కూడా గ్రోమోర్ వాడి లాభాలు సంపాదించండి!

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 — గ్రోమోర్ యన్.పి.కె. 22-22-11
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0 — గ్రోమోర్ యూరియా 46-0-0



చేనుకు చేవ
రైతుకు రొఖ్ఖం—
గ్రోమోర్

కోరమాండల్
ఫెర్టిలైజర్స్

మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులు మీకు దగ్గరలో నున్న ప్రాంతీయ వారి ఎరువుల డిస్ట్రిబ్యూటర్ల వద్ద కొనండి.

AIYARS-CF 138 TL-AP

# నెల్లూరు నలుచెరగుల్లో
## విహంగ వీక్షకుడు

## మరో 30 లక్షలు!

మనవని దర్శావుంది కరవు నివారణపనులకు ప్రభుత్వం మనజిల్లాకు మరో 30 లక్షల రూపాయలు యిచ్చింది. ఇది వరకు 10 లక్షలు యిచ్చివున్నది.

ఈ 30 లక్షలలో ఆర్. అండ్ బి రోడ్లకు 4 లక్షలు, మైనరు - మేజర్ ఇరిగేషన్లకు 14 లక్షలు; సమితులలో ఇరిగేషన్, రోడ్లు, రక్షిత మంచినీటి పథకాలకు 12 లక్షలు ఖర్చుచేస్తారట. వీటి పథకాలమీద ఖర్చుపెట్టేది ఒక వారంరోజుల్లో నిర్ణయమయ్యేట్టుంది.

కరువు నివారణకు పెద్దమొత్తాలు రావడం సంతోషమే. వీటి పూర్తి ప్రయోజనము ప్రజలకందేట్లు చూడడమే ముఖ్యం. ఈ పర్యవేక్షణకు, వుండేవారికాకనే ప్రత్యేకంగా ఆయితీపరులనుకునే అధికార్లను నియమించడం బాగుంటుంది. అసలు ఇంత పెద్దమొత్తాలొచ్చినపుడు కరువు నివారణని చెప్పి సోమశిల, కనుపూరు కాలువలు, గండిపాలెంవంటి పెద్ద ప్రాజెక్టులమీద ఖర్చుపెట్టడం బాగుంటుందా!

## అధికారవర్గం

● నెల్లూరు డి. ఎస్. పి. శ్రీ నారప రెడ్డిగారు గూడూరుకు బదిలీచేయబడ్డారు; అక్కడ 17 తేది చార్జితీసుకున్నారు. ఆయన బదులు నెల్లూరుకు శ్రీ పి. బాపూజీ నియమించబడినారు. ట్రెయినింగు పూర్తి చేసుకొనివచ్చిన కొత్తవారు; ఫస్టుపోస్టింగు.

● బి డి. ఓ. శ్రీ విశేషం నెల్లూరు జిల్లాను వదలనంటున్నాడు. ఆయన్నివ్వు ఉదయగిరికి వేశారు. ఉదయగిరిలో వుండిన శ్రీ డేవిడ్ విజయవాడ అసిస్టెంటు గ్రౌండు వర్సేటి గ్ ఆఫీసరుగా పోయారు.

● గూడూరు తాసిల్దారు శ్రీ ఎస్. గోపాలకృష్ణయ్య ప్రత్తిపాటుకు బదిలీ అయ్యారు; ఆయన స్థానంలో వెంకటగిరి నుంచి సుందరరామయ్యగారొచ్చారు; వెంకటగిరికి కొత్తవారుగా శ్రీ కె వెంకటప్పయ్య అనేవారు నియమించబడినారు. ఉదయగిరి తాసిల్దారు శ్రీ వి. ఎల్. నరసింహంచెట్టి రిటైరవుతుపోగా, ఆ స్థానములు శ్రీ పి. వి. సుబ్బారెడ్డి నియమించబడినారు. సుబ్బారెడ్డికి ఇది ప్రమోషను కరుణైన వ్యక్తి.

## మైపాడుకేసు సెషన్స్‌కు పంపబడింది

కళారాణి-చంద్రికారాణుల హత్యకు సంబంధించిపూర్ణచంద్రరావు-మనోహరం-చిన్నయ్యలమీద మోపబడిన నేరం, రెండవ డివిజనల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు శ్రీ ఎం బాలసుందరరావు కోర్టులో ప్రాథమిక విచారణ పూర్తి అయి, ముద్దాయిల మీద అభియోగాలతో, విచారణకు నెల్లూరు సెషన్సు కోర్టుకు పంపబడింది. అక్కడ 6-11-71 తేదికి వాయిదావేయబడివుంది.

కళారాణి-చంద్రికారాణులను చెరపాలనే ఏకోద్దేశ్యంతో 6 తేది వారిని చంపినారని ఇం. పి. కో. 34 తో కలిపి 302 క్రింద పూర్ణచంద్రరావు, మనోహరంలమీద; శవాన్ని మట్టుపరచి మోసగించుటకు వుపయోగపడునట్లు పంచాయతీనామా సృష్టిలో సహాయపడినందుకు ఇం.పి.కో. 114 తో కలిపి 468 క్రింద పూర్ణచంద్రరావుమీద; సదరు పంచాయతీనామాను సృష్టించినందుకు ఇం. పి. కో 468 క్రింద మనోహరంమీద; వృత్తుత్వోద్యోగి అయివుండి శిక్ష తప్పించుకునే పద్దేశ్యంతో అబద్ధపు రికార్డుసృష్టించినందుకు ఇం.పి కో. 218 క్రింద మనోహరంమీద; హత్యలలో సహాయకారిగా వున్నందుకు ఇం పి. కో. 114 తో కలిపి 302 క్రింద జీవుద్దైనరు చిన్నయ్యమీద అభియోగలు మోపబడి, సెషన్సుకు పంపబడింది.

## అటవికం!

మనం నాగరికులమనేకాదు, మనుషులని పిలవడానికికూడా అనర్హులమని మీరే అంటారు-ఈక్రింది అనాగరిక, అటవిక, అత్యాచారంచూస్తే-

కోవూరు తాలూకా భట్రాగొల్లు మజరా కొత్తూరులో వేల్పుల రంగమ్మ అనేఆమె, తన కులస్తులైన సగ్గులు స్త్రీలమీద వారికి వ్యభిచారాన్ని అంటకడుతూ చాటు వ్రాసిందట. 8-10-71 తేది ఒక గుంపువచ్చి ఆమె ఇంటిమీద డ్డారట. ఆమె భర్తను, మరిదిని నిర్బంధించారట; పాలు త్రాగుతుండిన బిడ్డనుతీసి ప్రక్కనపారేసి, రంగమ్మను వస్త్రహీనం చేసి జోడీపోసి ముఖానికి బొగ్గుపూసి పెట్టి సగుమును వేసారు మెడలోకట్టి, దున్నపోతుమీద ఎక్కించి, తప్పెట్లతో ఆమెను వీధులవెంట ఊరేగించి. మధ్యమధ్య ఆమె బట్టలు లాగుతూ తీసుకుపోయి పుండుకు వేసినారట.

ఆ సమయాన్నే ఆమె కళ్లలో కారం పోసిన వారు లేరట, వారిని గద్దించినవారు లేరట; పైగా మూగనుమాలుగా ఆ వినోదాన్ని చూసి ఆనందించడమేకాని మందలించను కూడా లేదట; కర్యాత రిపోర్టుకూడా చేయలేదట; రంగమ్మే స్వయంగా అల్లూరు పోలీస్‌స్టేషన్‌కుపోయి రిపోర్టు చేసిందట. పోలీస్ ఏమిచేసిందో మరి!

రంగమ్మ చేసినపని యోగ్యమైంది కాదు. కాని ఆ తప్పుకు ఈరాక్షసత్వమా శిక్ష?

## అమానుషం

ఇప్పుడు చెప్పబోయే దారుణ వార్తను చదివితే, పై సంఘటనే మేలనిపిస్తుంది. మూడురోజుల వయస్సుగల మగబిడ్డను బావిలో పారవేసిన అమానుషత్వం ఇది.

నెల్లూరు ఉస్మాన్‌సాహెబుపేటలో ఒక బ్రాహ్మణ ఇల్లాలు 11 తేది మగబిడ్డను కన్నది. అది ఆమెకు ఆరవకాన్పు; మొదటి ఐదు కాన్పుల్లో ఆడపిల్లలు వుట్టారట, అందులో ఇద్దరు చనిపోయారట; ఆరవకాన్పు మగపిల్లవాడు. 14 తేది తెల్లవారేసరికే ఆ తల్లే తనబిడ్డ కనపడలేదని కేకలేసిందట. చుట్టుప్రక్కవాళ్ళు వెతికారట, వ్రక్కనే వున్న బావిలో తేలివున్నదట. నవాబుపేట పోలిస్ ఇం. పీ కో. 302 క్రింద కేసు రిజిస్టర్ చేసింది; దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టెమ్ రిపోర్టు సహజమైన చావు అంటుందట. పోలీస్ ఇచ్చిన ప్రశ్నలకి, పోస్టుమార్టెమ్ డాక్టరు ఇచ్చిన జవాబులతో— ఫరంజిక్ నిపుణునికి పంపుతున్నారట అది సహజమైందావే అనుకున్నా, బిడ్డశవం బావిలోకి ఎట్లాపోయింది? ఎవరు వేశారు? ఎవరికి అవసరముంది?

ఆతల్లిని పోలిస్ అడిగితే ఒకసారి తనకు తెలియదంటుందట; ఇంకోసారి బిడ్డ 13 తేది రాత్రి 4-30 కి చనిపోయాడని; తన భర్తవస్తే ఏమైనాచేస్తాడనే భయంతో తానే బావిలో పడవేశానని చెప్తుందట భర్త గూడూరుకు క్యాంపుపోయివుండి, 13 తేది రాత్రి అక్కడే మకాంవేసివుండినాడట. ఈ ఘోరం జరిగింది ఆరాత్రే.

ఆతల్లికి ప్రతికాన్పుతర్వాత మతిస్థిమితం తప్పడం అలవాటని అంటారు. ఇంకో వదంతి-కాన్పుతర్వాత ఎవరో శాస్త్రిగారి వద్దకుపోయి నక్షత్రం చూపించారని, ప్రబలదోషం వున్నట్లు చెప్పారని, దానిమీదట ఈ అమానుషకృత్యానికి పాల్పడ్డారని అంటారు నిజమేదో తేలవలసివుంది. తేల్తుందో లేదోమరి!

## కాంతీస్టోరు చోరీ

చిన్నబజారులోని కాంతీస్టోరులో 18 తేది రాత్రి షుమారు 800 గోడాలు, 400 ప్లేట్లు, కంచాలు, క్యారియర్లు అన్నీ స్టెయిన్‌లెస్‌స్టీలువి, సూట్ కేసులు దొంగిలింపబడినాయి. మిద్దెమీద కిటికీకమ్మీలం లాగేసి, లోపల ప్రవేశించి, తీరుగ్గా అన్నీ చక్కబెట్టుకొని పోయినట్లుంది. మొత్తం ఆరువేలరూపాయల విలువగల సొత్తు పోయినట్లుంది. కాంతీస్టోరులో ఈవిధంగా దొంగతనం జరగడం ఇది ఐదవసారట. ఒక్కటీ అయూకీరాలేదు

రెండువారాలక్రితం చిన్నబజారులోనే, పట్టపగలు లక్ష్మీ జనరల్ స్టోర్సులో వెనక కిటికీకమ్మీలు లాగేసి 3 వే. రూపాయలు కాటోలు తీసుకపోయారట. అదీ బయటకు రాలేదు.

మొన్నిమధ్య తిప్పరాజువారి వీధిలో కె. వి. సుబ్బారెడ్డి ఇంట్లో ఒక దొంగాయి దొంగ ప్రవేశించి, విలువడగ, పారిపోలేక చిక్కుబడ్డాడు.

దొంగల బెడద ఎక్కువగావుంది. పట్టణాలలో జరిగే ఏ పెద్ద దొంగతనమూ ఆ కాకి నాయకులేదు అక్కరిక్రింది రోడ్లు దొంగతనాలు అంటులేదు; ఇటీవల క్రాంతికి 15 వేల గ దోర్ అంటులే ; ఏదీ అంతు తెలిదంలేదు ప్రత్యేకంగా ప్రత్యేకదర్యాప్తు అవసరం.

## కావలి అవిశ్వాసం

మునిసిపల్ ఛేర్మన్‌మీద రేవలి అవిశ్వాస తీర్మాన చర్చకు, 6-11-71 తేది కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారట కావలి ఆర్. డి ఓ.

## దొంగ రవాణా

గూడూరు దుగరాజపట్నంరోడ్డు గుండా బియ్యం దొంగరవాణా జోరుగా జరుగుతున్నట్లు; లారీలు పొద్దుతెలియని వేగంలో పోతున్నట్లు; ముఖ్యంగా శని ఆదివారాల్లో ఎక్కువగా జరుగుతున్నట్లు చెప్తున్నారు! అధికార్లకు తెలుసా?

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి 1-కి | 820-00 |
| దొంగనంబర్లు | ,, | 670-00 |
| సన్నాలు (హైబ్రిడ్) | ,, | 760-00 |
| రాగులు | ,, | 700-00 |
| ఉలవలు | తూము 1 కి | 60-00 |
| పిల్లిపెసలు | ,, | 52-00 |
| పచ్చపెసలు | ,, | 64-00 |
| మినుములు | ,, | 100-00 |
| నువ్వులు | ,, | 72-00 |
| మిరపకాయలు | మణుగు | 34-00 |

## 10 వ తరగతి పరీక్షా ఫలితాలు

### ఒంగోలు జిల్లా

| స్కూలు | పరీక్షకు కూర్చున్నవారు | వుత్తీర్ణులు | శాతం |
|---|---|---|---|
| కురిచేడు | 41 | 38 | 93 |
| వేమవరపుపేట | 43 | 33 | 77 |
| గరిజరగుళ్ళ | 22 | 7 | 33 |
| పొన్నలూరు | 16 | 14 | 88 |
| పిటికాయగుళ్ళ | 10 | 7 | 70 |
| మల్లాపేట | 12 | 6 | 50 |
| రాజుపాలెం | 24 | 19 | 79 |
| గిద్దలూరు గరల్స్ | 31 | 22 | 71 |
| కంభం గరల్స్ | 19 | 15 | 79 |
| తర్లుబాడు | 84 | 43 | 51 |
| గొట్లగూడూరు | 5 | 2 | 40 |
| తెల్లబాడు | 23 | 13 | 57 |
| దొనకొండ | 75 | 56 | 75 |
| యడవల్లి | 18 | 9 | 50 |
| ఒంగోలు-ఓరిఎంటల్ | 9 | 2 | 22 |
| చేకూరపాడు | 12 | 8 | 67 |
| వేటపాలెం గరల్స్ | 36 | 31 | 86 |
| సంతనూతలపాడు | 23 | 23 | 100 |
| గుబ్బ కొండ | 28 | 22 | 79 |
| కాట్నూరు | 33 | 25 | 75 |
| సంకీవరావుపేట | 32 | 10 | 31 |
| కరేడు | 23 | 12 | 52 |
| అంబవరం | 12 | 7 | 58 |
| పంగులూరు | 21 | 18 | 86 |
| పెదయిర్లపాడు | 11 | 8 | 73 |
| పామూరు | 44 | 19 | 43 |
| పేరాల ఎ. ఆర్. ఎం | 88 | 37 | 46 |
| యద్దనపూడి | 27 | 23 | 85 |
| గుడ్లూరు | 30 | 12 | 40 |
| అల్లీనగరం | 14 | 12 | 86 |
| చంద్రశేఖరపురం | 16 | 10 | 62 |
| కొత్తపట్నం | 26 | 26 | 100 |
| ఈస్ట్ గంగవరం | 20 | 16 | 80 |
| హనుమంతునిపాడు | 22 | 15 | 68 |
| బినగంజాం | 52 | 39 | 75 |
| వెలిగండ్ల | 18 | 15 | 83 |
| పలుకూరు | 12 | 8 | 67 |

### నెల్లూరు జిల్లా

| స్కూలు | పరీక్షకు కూర్చున్నవారు | వుత్తీర్ణులు | శాతం |
|---|---|---|---|
| గూడూరు (జి. వ. గరల్స్) | 35 | 26 | 74 |
| గూడూరు జి. వ. | 140 | 108 | 77 |
| పొదలకూరు | 34 | 26 | 76 |

## నెల్లూరు మంత్రిత్వం

(మొదటిపేజీ తరువాయి)

చెప్పుకోవడం జరిగింది. వచ్చీ మొన్న హైదరాబాదులో ఇంకో రాయబారం నడిచిందట. ఈసారి ఇందులో శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డికూడా చేరాడు. పాపిరెడ్డి, వేమారెడ్డి, పెళ్ళకూరు, పిట్టు సూళ్లూరుపేట కోట నెల్లూరు సమితి అధ్యక్షులు ఈ రాయబారంలో పాల్గొన్నట్లుంది. రేబాల దశరథరామరెడ్డిగారు రామగోపాల్ పక్షం పిలుపుమీదనే నెల్లూరు నుండి హైదరాబాదుకు పోయినట్లుందిగాని; ఈ రాయబారంలో పాల్గొనలేదు. వీరితోటి పొత్తుకు నిరాకరించాడంటారు. అట్లనే మొట్ట రామగోపాల్ అభ్యర్థిత్వానికి ముఖ్యమంత్రి ముందు సుముఖాభిప్రాయాన్ని వెలిబుచ్చిన వెంకటగిరి కుమార రాజాగారుగాని, ఓరేపల్లి వెంకటసుబ్బయ్యగాని ఈ రాయబారంలో పోలేదు. అంటే అందులో, ఇందులో కూడా పాల్గొనలేదన్నమాట. ముఖ్యమంత్రి నుండి వీరికి ఆశాజనకమైన సమాధానం లభించినట్లులేదు. వీరిలో మొదటున్న నమ్మకం ఇప్పుడు కనుపించదు.

రామగోపాల్ మంత్రిత్వాన్ని కాంక్షించే వారు, అందుకు వ్యతిరేకించేవారు ఒక వాస్తవాన్ని గమనించడంలేదు. రామగోపాల్ అధికార కాంగ్రెస్ కాకపోవచ్చు; అతను ఎం. ఎల్ సి గా ఎన్నికైనప్పటినుండి దానికి విశ్వాసపాత్రంగా వుండివుండవచ్చు. కాని ఆయన వెనుక అధికార కాంగ్రెస్ వారేరీ? ఆయన మంత్రిత్వం కోసం పాయినవారు, ఆయన్ను బలపరచేవారు అందరూ వ్యతిపక్షీయులేగదా! ఈ విషయాన్ని వ్యత్యర్థులు ముఖ్యమంత్రి దృష్టికిగాని, ఢిల్లీ నాయకుల దృష్టికిగాని ఎట్లా తీసుకపోకుండావుంటారు? పాతకాంగ్రెస్ వాసన్నా ముక్కలు మూసుకునే ఉమాశంకర్ దీక్షిత్‌లాంటి వారిదృష్టికి, రామగోపాల్ అనుచర సహచరుల విషయం తీసుకపోతారనుకోండి; ఆయన ఒప్పుకుంటారా? ఆయన ఒప్పుకోకుంటే, నరసింహరావుగారు ఇస్తారా? ఈ సంగతే ఆ వర్గంవారు ఆలోచించినట్లులేదు. వర్గమనేది జిల్లా రాజకీయాలవరకు రాణిస్తుంది కాని, పైన చలామణి కాదుగదా! అందువల్లనామ పూహ, నరసింహారావుగారికి వుద్దేశ్యమున్నా, రామగోపాల్‌కు ఇచ్చే వీలుండదని. అప్రియంగా వుండవచ్చుగాని, వాస్తవం ఇంతే!

సంజీవరెడ్డి మంత్రికావడం మనసులో ఇష్టంలేని ఒక జిల్లాముఖ్యుడు సంజీవయ్యగారితోను, ముఖ్యమంత్రితోను రామగోపాలను మంత్రిగాతీసుకుంటే వుండేవ స్థితిని వివరించినట్లు తెలిసింది. దీక్షిత్ గారి దృష్టికికూడా పోయినట్లు ఒకవార్త.

సంజీవరెడ్డికి మంత్రిత్వం ఇవ్వమని సంజీవయ్యగారు గట్టిగా చెప్పినట్లు ఒక వార్త. దీక్షిత్ గారి ద్వారాకూడా తీవ్ర ప్రయత్నమున్నట్లు ఇంకో వార్త. సంజీవరెడ్డి ప్రభృతులు ఈ రోజు రేపోలు వచ్చీ ఢిల్లీకి పోతున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యమంత్రిగారు మూడవ జాబితాలో పోయివున్నారు కాబట్టి, అక్కడే పరిష్కారమవుతుంది కాబట్టి, సంజీవరెడ్డి సత్సంగకూడా పదిప్రయత్నం వున్నట్లుంది. ముఖ్యమంత్రికిమాత్రం సంజీవరెడ్డికి ఇచ్చేవుద్దేశ్యం లేనట్లు, ఆ విషయాన్ని ఢిల్లీలో మన జిల్లా వారితోనే చెప్పినట్లు నమ్మకమైనవార్త. వీటన్నిటినిబట్టి జిల్లా రాజకీయవాదులుకాని, బయటవారుకాని— నెల్లూరు జిల్లాకు మంత్రిత్వం వుండదనే చెప్తున్నారు. ఆకస్మికమైన పరిణామం ఏదైనా సంభవిస్తే చెప్పలేము.

—


## టెక్నికల్ ఎడ్యుకేషన్ ట్రెయినింగ్ సెంటర్ - రాజమండ్రి

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రికగ్నైజ్డు బ్యాంకింగ్, ఎకౌంటెన్సీ ఎగ్రోనమి, పార్టికల్చర్, ఎకనమిక్ ఎంటమాలజీ సబ్జక్టులలో ట్రెయినింగ్ 8 మాసములు పొందటకు S. S. C. (New tenth class) S. S. L. C., H. S. C , Metric, Intermediate, Seventh form చదివిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. హాస్టలు, మెరిట్ స్కాలర్ షిప్పు గలవు. ఈ ట్రెయినింగ్ ప్యాసయినవారు ఎకౌంట్సు అసిస్టెంట్సు బ్యాంకింగ్ క్లార్క్సు, టెక్నికల్ అసిస్టెంట్సు, పెస్ట్ కంట్రోలర్సు, ఎగ్రోనమి అసిస్టెంట్సుగను కేంద్ర, రాష్ట్రప్రభుత్వములయందు నెల 1-కి రూ 210 లు. జీతముపై ఉద్యోగములు పొందెదరు. కర్నూలులో చేరు అభ్యర్థులు డైరెక్టుగా రాజమండ్రినుండి అప్లికేషనులు రూ 1-50 పైసలు ఎం. ఓ. చేసి పొందవచ్చును. సెలక్షన్ సైన్సు, లెక్కలలో వచ్చిన మార్కులపై ఆధారపడి యుండును. ఏవిధమైన సిఫార్సులు చేయరాదు. సెలక్షను అయినతర్వాత ట్రెయినింగు కర్నూలు సెంటరులో యివ్వబడును.

1. సూపరింటెండెంట్,
టెక్నికల్ ఎడ్యుకేషన్ ట్రెయినింగ్ సెంటర్,
ఆర్యాపురం, రాజమండ్రి-1.

2. సూపరింటెండెంట్,
టెక్నికల్ ఎడ్యుకేషన్ ట్రెయినింగ్ సెంటర్,
2/4/2బి. సొసైటీకాలని, మదనపల్లి.



ఒంగోలు పోలీస్ భవనాల శంకుస్థాపన సందర్భంలో ఐ. జి. శ్రీ ఆత్మా జయరాంగారితో అధికార, అనధికారముఖ్యులు

# ఒంగోలు వార్తలు

## కలెక్టరు బదలీ?

కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య బదిలీ చేయబడ్డారని ఒంగోలు టవునులో ఒక పెద్ద వుకారు. పాతకలెక్టరు శ్రీ దొరైస్వామి నియమింపబడినాడని ఇంకో వదంతి. విచారిస్తే ఇవి రెండూ నిరాధారమని తెలిసింది. దొరైస్వామి ఒంగోలుకు వేసినా రాడని అంటున్నారు. ఈ వదంతులు ఎక్కడ నుండి వచ్చాయో ఏమోమరి!

## అయ్యవారిపాళెం హత్య-పోలీస్ అనాసక్తత

కందుకూరు తాలూకా అయ్యవారి పాళెంలో సెప్టంబరు 17 తేది కర్నాటి వెంకటసుబ్బయ్య అనే యువకుడు హత్య గావింపబడి, శవంకూడా అంతులేకుండా చేయబడితే; ఈనాటి వరకు అతీగతీవున్నట్లు లేదు. ఎస్. పి. వగైరాలకు ఆ గ్రామస్థులు హత్యోదంతాన్ని వివరిస్తూ, ముద్దాయిల పేర్లు వుదహరిస్తూ, దర్యాప్తు జరపమని ప్రార్థిస్తూ ఒక నివేదిక పంపారు. దాన్ని ఆధారం చేసుకొని ఈ విలేఖరి ఎస్. పి. గారి నడిగితే, అప్పటికి వారికి ఆ హత్య విషయమే తెలియదు. తెలిసిన వెంటనే దర్యాప్తు జరపమని డి. ఎస్. పి. ని ఆదేశించారు.

డి. ఎస్. పి. గారు విచారించి హత్య జరిగింది నిజంకావచ్చుకాని, సాక్ష్యంలేదని, గ్రామకక్షల కారణంగా ఇప్పుడు సాక్షులు ముందుకు వస్తున్నారని తన నివేదికలో వ్రాసినట్లు తెలుస్తున్నది. డి. ఎస్. పి. శ్రీ బినాయ్ మంచివాడేకాని, ఆయన మహారాష్ట్రుడు. తెలుగు తెలియదు; అర్థంకూడా కాదు. ప్రజలతో నేరుగా మాట్లాడలేడు; ఇంకొకరిమీద ఆధారపడాలి. అటువంటి వాణ్ణి ఇక్కడ వుంచడం లాభంలేదు. అదీకాక బినాయ్ మంచితనాన్ని, పోలీస్ వుద్యోగులు దుర్వినియోగం చేస్తున్నారనే అభిప్రాయంకూడా ఒకటుంది.

అయ్యవారిపాళెం హత్య విషయం ఆ గ్రామాధికారి రిపోర్టు చేయలేదట. పొన్నలూరు సబ్ఇన్‌స్పెక్టర్ దర్యాప్తు జరపలేదు, పై అధికార్లకుకూడా తెలిపినట్లు లేదు. ఎస్. పి. గారు దర్యాప్తు జరిపిస్తున్నట్లు తెలుస్తున్నది. వారు స్వయంగా ఈ విషయం చూడడం అవసరం. ఇంత దారుణమైన హత్య విషయం జిల్లా కేంద్రం వరకుకూడా పోకుండా మరుగుపరచబడిందంటే, ఘోరమనిపిస్తుంది. అయ్యవారిపాళెం పార్టీ కొంప. ఆ గ్రామానికి హత్యలుకూడా కొత్త కాదట; ఇది మూడవదని తెలుస్తున్నది.

ఈ హత్యకు సంబంధించి ఎస్. పి. కి ఎం. సుబ్బయ్య అనే ఆయన పంపిన పిటీషనుబట్టి తెలుస్తున్న విషయాలేమిటంటే- ఆ గ్రామంలోని ఒక వివాహిత స్త్రీతో హత్యగావింపబడిన వెంకటసుబ్బయ్యకు, వరొకరికి అక్రమ సంబంధం వుందని; 17 తేది అర్ధరాత్రి సమయంలో వారిద్దరు ఘర్షణపడినారని; ఈ వెంకటసుబ్బయ్యకు ఇంకొక స్త్రీతోకూడా సంబంధముందని; ఆరాత్రి ఆ స్త్రీని వెంకటసుబ్బయ్య వద్దకు పంపారని, ఆమె అతన్ని చెరువువద్దకు తీసుకపోయిందని, అతన్ని అక్కడ అనేకమంది చేరి హత్యచేశారని, శవాన్ని అక్కడేవున్న బావిలో వేశారని, మరురోజు వుదయం బయటకుతీసి కాల్చివేశారని- ఆ పిటీషన్లో వివరించబడింది. ఆ పిటీషనులో ఆరు పేర్లివ్వబడ్డాయి. అందులో ఒక స్త్రీ రెండవ ప్రియుడు, ఇంకో స్త్రీ భర్త పేర్లుకూడా ఇవ్వబడినాయి.

## పోలీస్ భవనాలు

76 లక్షల ఖర్చుతో నిర్మింపనున్న జిల్లా పోలీస్ ఆఫీసు, పోలీస్ కాలనీ, రిజర్వుదళ గృహాలకు, పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఆత్మాజయరాం 16 తేది శంకుస్థాపన జరిపారు. అధికార అనధికార ప్రముఖులనేకమంది పాల్గొన్న ఈ కార్యక్రమ సభకు కలెక్టరు శ్రీ చంద్రయ్య అధ్యక్షత వహించారు. డి. ఐ. జి. శ్రీ మునుస్వామి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషనుకు చెందిన శ్రీ సల్దానా ప్రభృతులు వేదిక మీద ఆసీనులైనారు. డి. ఐ. జి. శ్రీ మునుస్వామి ఆహూతులకు స్వాగతం చెప్పారు.

కలెక్టరు శ్రీ చంద్రయ్య మాట్లాడుతూ ఒంగోలు జిల్లాలో గత సంవత్సరంకంటే ఖూనీలసంఖ్య తగ్గిందని; మార్కాపురం, గిద్దలూరు ప్రాంతంలో నేరాలు గణనీయంగా తగ్గాయని; జరిగిన నేరాలలో నూటికి 80, 90 పట్టుకోవడం జరిగిందని చెప్పారు. కనిగిరి మంగలి హత్య, రామకూరు మాజీ సర్‌పంచ్ వర్ధరు విషయంలో ఒంగోలు పోలీస్ కృషి ప్రశంసనీయమన్నారు. కంభంలో ఎప్పుడూ మత కలహాలు చెలరేగేవని, రెండేళ్లుగా అవి లేవని, ఒంగోలు పోలీస్ సమర్థతకు ఇదొక నిదర్శనమని చంద్రయ్యగారన్నారు. ఈ సంవత్సరం కంభం దసరా వుత్సవాల్లో 15 వేల మంది ప్రజలు పాల్గొన్నారని, ఎటువంటి దుస్సంఘటన జరగలేదని, తాను, ఎస్. పి. అక్కడే మకాంచేసివుండినామని కలెక్టరుగారు చెప్పారు.

శ్రీ సల్దానా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆశయాలను, కార్యకలాపాలను వివరించారు. ఒంగోలు భవనాలు వినూత్న పద్ధతిలో నిర్మింపబడగలవన్నారు.

శ్రీ ఆత్మాజయరాం ప్రసంగిస్తూ; తాను ఒంగోలు, తెనాలిలలో పనిచేసి వున్నానన్నారు. ఒంగోలు టవునులో రెండవ పోలీస్‌స్టేషన్ త్వరలో ప్రారంభించబడగలదన్నారు. అదనపు సిబ్బందిని నియమించగలిగితేతప్ప, శాంతి భద్రతలు సరిగా కాపాడలేమని అన్నారు. పోలీస్ ప్రజలకు సహాయపడడానికేకాని, వారిని బాధించడానికి కాదన్నారు. ఒంగోలు అందమైన జిల్లా పోలీస్ కేంద్రంగా రూపొందగలదనే ఆకాంక్షను వెలిబుచ్చారు.

ఎస్. పి. శ్రీ ఎన్. రాధాకృష్ణమూర్తి వివరణ వుపన్యసిస్తూ, ఒంగోలును ఆదర్శ జిల్లాగా చేయుటకు శక్తివంచనలేకుండా కృషిచేయగలమన్నారు.

అల్పాహార విందుతో ఆ మిట్ట మధ్యాహ్నపు కార్యక్రమం ముగిసింది.

## కొత్త బస్సులు

ఒంగోలు జిల్లా ఏర్పడినప్పటినుంచి తాలూకా కేంద్రాలకు, ముఖ్యమైన పెద్ద గ్రామాలకు బస్ సౌకర్యం లేక ప్రజలు చాల అసౌకర్యానికి గురియవుతుండినారు. ఆర్. టి. ఎ. వారు ఆ లోటును తీర్చారు. అనేకమైన కొత్తరూట్లకు ఆర్. టి. సి వారికి పర్మిట్లిచ్చి ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్గించారు.

12 తేది కలెక్టరు అధ్యక్షతన జరిగిన ఆర్. టి. ఎ సమావేశంలో ఈ క్రింది రూట్లు మంజూరైనాయి. (1) ఒంగోలు-గిద్దలూరు (2) ఒంగోలు-కంభం (3) ఒంగోలు - యర్రగొండపాళెం - మార్కాపుగుంటా (4) కరవది-తర్లుపాడు (5) ఒంగోలు-దొనకొండ-పొదిలిగుండా (6) ఒంగోలు-పామూరు-పొదిలి, కనిగిరి గుండా (7) ఒంగోలు-రావ గోపాలపురం, వయా కనిగిరి (8) ఒంగోలు-కనిగిరి, వయా కనిగిరి (9) ఒంగోలు - కామేపల్లి (10) కరవది-మార్కాపురం. ఈబస్సులు రూట్లమీద తిరుగుతున్నవి.

ఇదికాక ఒంగోలు-నెల్లూరు 2 బస్సులు (ఒక్కొక్కటి 4 సింగిల్స్), ఒంగోలు-కర్నూలు 2 బస్సులు, గుంటూరు-నెల్లూరు ఒక బస్సు మంజూరైనాయి.

ఒక్కసారి ఇన్ని ఆర్. టి. సి. బస్సులు రావడంతో ఒంగోలు జిల్లాలో బస్సుల జాతీయకరణ జరిగిపోతుందా అనిపిస్తుంది. ఇప్పటివరకు కొత్తరూట్లు మంజూరుకు ఆలస్యం జరగడానికి కారణం ప్రయివేటు ఓనర్ల ఒత్తిడే నన్నారు.

కొత్తరూట్లు రావడం, బస్సులు తిరగడం సంతోషంగానే వుంటుంది కాని, ఆర్. టి. సి బస్సులంటే తలనొప్పి. పీటవల్ల ప్రయాణ సౌకర్యంకంటే అసౌకర్యమే ఎక్కువని ప్రజల అనుభవం నేర్పుతోంది. ఆర్. టి. సి. బస్సులు టైము ప్రకారం నడుస్తాయనే నమ్మకంలేదు. మధ్యలో ప్రయాణీకులను ఎక్కించుకోరు. దిగవలసినచోట ఆపరు. ఎక్కడపడితే అక్కడ బస్సును నిలిపేస్తారు. అటువంటి బాధలెన్నో వున్నాయి. ఆర్. టి. సి. వారు ఈ లోపాలను సవరించాలి; సమర్థంగా నిర్వహించాలి; మంచిపేరు తెచ్చుకోవాలి.

ఇంకో విశేషం. నెల్లూరు ఒంగోలు మధ్య ఈ ఆర్. టి. సి. బస్సుల్లో ప్రయాణం మూడు గంటలేనట. ఇప్పుడు ప్రయివేటు బస్సుల్లో $4\frac{1}{2}$ గంటలు పడుతున్నది.

నవంబరు నుండి ఉప్పు-కనిగిరి, ఒంగోలు - వంగపాడు, ఒంగోలు - పర్చూరు గుంటపేట, ఒంగోలు-కురిచేడు మధ్యకూడా కొత్త బస్సులు తిరుగుతాయట.

ఇన్నిరూట్లు ఒక్కసారియిచ్చి, ప్రజలకు అత్యంత సౌకర్యం కల్గించిన ఒంగోలు ఆర్. టి. ఎ. వారిని అభినందిస్తున్నాము.

## ఒంగోలు ట్రెజరీ

ఇప్పటివరకు ఒంగోలుకు జిల్లా ట్రెజరీ లేదు. మొన్న సంతపేట వెంకటేశ్వర సినిమాహాలు ప్రక్కభవనంలో నెలకొల్పబడి, ట్రెజరీ డైరెక్టరు శ్రీ జయసేనగారిచే ప్రారంభోత్సవం జరుపబడింది. అధ్యక్షత వహించిన కలెక్టరు చంద్రయ్య ఇప్పటికైనా ట్రెజరీ వచ్చినందుకు సంతోషం ప్రకటించారు. సిబ్బంది ఇండ్లకొరతను ఎదుర్కొనుటలో సహాయపడగలనని వాగ్దానంచేశారు. ట్రెజరీ ఆఫీసరు మాట్లాడుతూ 73 మంది ట్రెజరీ వుద్యోగులకు ఇండ్లు కావలసి వుందని, ఇండ్లు దొరకకుంటే ఆఫీసే ఒక సత్రమై పోతుందని చెప్పారు.

## కేసులు - శిక్షలు

ఉప్పుగుండూరు బ్రిడ్జివద్ద వుండిన రైల్వేశాఖకు చెందిన ఇనుపసామానును రెండు లారీలలో దొంగతనంగా దాటవేయుటకు ప్రయత్నించారని షేక్‌బాషా, మల్లెలబార్జి, కుండా బొడెయ్య, మంపోలు పున్నయ్య, కుందా ప్రకాశం, [illegible] రాములు అను వారలమీద పెట్టబడిన కేసును; ఒంగోలు అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ టి. వి. నారాయణరావు విచారించి, ముద్దాయిలకు 18 మాసాల శిక్ష, వెయ్యి రూపాయల వంతున జరిమానా విధిస్తూ తీర్పుచెప్పారు.

ఒంగోలు సబ్‌కోర్టులో గుమాస్తాగావుండిన కొప్పోలు వెంకటేశ్వరరావును కొట్టాడనే కేసులో అమీనా పాపిరెడ్డి వెంకటేశ్వర్లుకు అరవైరూపాయలు జరిమానా, చెల్లించకుంటే రెండు నెలల శిక్ష విధించబడింది.

ఈ కేసులో సబ్‌జడ్జి శ్రీ ఎం. గోపాలాచార్యులుకూడా ఒకసాక్షి.

## కందుకూరు కాలేజి

కందుకూరు కాలేజిలో నిత్యం ఏదో ఒక సభో, కార్యక్రమమో జరగడం కాదు విశేషం; ప్రతి సభా ప్రయోజనకరమైంది, విజ్ఞానదాయకమైంది కావడం ప్రశంసార్హమైన విశేషం. ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. కన్నమూర్తి తదితర అధ్యాపకుల వుత్సాహం అభినందనీయం.

8 తేది జాతీయ సమైక్యతా వారోత్సవ గోష్ఠి జరిగింది. ముగ్గురు అధ్యాపకులు, నలుగురు విద్యార్థులు మాట్లాడారు. విద్యార్థి డి. రామయ్య తన గేయకవితను చదివాడు. ఎ. పురుషోత్తం వందనాలు చెప్పాడు.

తెలుగు అసిస్టెంటు లెక్చరర్ శ్రీ కె. విశ్వనాథరెడ్డి ఆంధ్రవారపత్రిక దీపావళి సంచికకు వ్రాసిన "వానకురిస్తే" కథ, రూ 500 ల ప్రథమబహుమతిని పొందింది. ఆ సందర్భంలో కాలేజి స్టాఫ్‌క్లబ్ అభినందన సభ జరిపి, విశ్వనాథరెడ్డిని గౌరవించింది. మోహనదాస్, తిమరాజు 'వానకురిస్తే' లోని రచనాసాటవాన్ని వివరించారు. శ్రీ వెంకటయ్య ఓటాల్ కాంట్రిబ్యూట్ చెప్పారు.

తెలుగు అకాడమీ రిసర్చి ఆఫీసరు డాక్టరు బి. రాధాకృష్ణ ఎం. ఎ., పి. హెచ్. డి. గారు పర్చిన సందర్భంగా 7 తేదిన సభ జరిగింది. రాధాకృష్ణగారు "తెలుగు మార్కమం-అనువాద శైలి" అన్న విషయమై మంచి ప్రసంగంచేశారు.

12 తేది ఒక సారస్వత సభ జరిగింది. వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఫిజిక్స్ రీడరు శ్రీ కె. చంద్రశేఖరరెడ్డి ఎం. ఎస్‌సి., పిహెచ్.డి. గారు "Music and Architectural Acoustics" అన్న విషయమై మాట్లాడారు. నైసంధిన జీవితపు ఉదాహరణలతో విశదమైన ఆ ప్రసంగం మనోరంజకంగా వున్నది.

ఈవిధంగా కందుకూరుకాలేజి చదువుద్వారానేకాక, ఇటువంటి వుపన్యాసాల ద్వారాకూడా విద్యార్థులకు విజ్ఞానాన్ని కల్గిస్తున్నది.

———

ENGLISH TUTORIAL INSTITUTE

For B. A., B. Sc. Students.

Separate Classes For Girls and Boys,

Please meet

DURBHA RAMAMURTY M.A., B.ED.,

Former Prof. and Head of the Dept. of English

V. R. College., Nellore.

17/1 RAYAJI STREET, NELLORE.

## విజయవాడ సబ్‌కోర్టులో

P. O. S. 339 of 1970

కిలారు శేషమ్మ అనే శేషారత్నమ్మ-వాది.

2. తాతినేని కోటేశ్వరరావు S/O నారాయణరావు —2-వ ప్రతివాది.

Ist. అడ్రసు:

43 Home Science Hostel.

Upau

Pant Nagar,

Nainital-District, (U. P.).

IInd అడ్రసు:

డోరు నెం. 26-14-19/1

అన్నపూర్ణాదేవి వీధి,

(నియర్) బాలా క్లబ్, గాంధీ నగర్,

విజయవాడ-3.

2-వ ప్రతివాదికి దావా నోటీసు నిమిత్తం 12-11-71 తేదికి వాయిదా అయివున్నది. వాయిదారోజు ఉదయము 11 గంటలకు 2-వ ప్రతివాది కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనని యెడల పరోక్షమందు విచారణచేసి తీర్మానింతురని తెలియచేయుడమైనది.

—గొట్టిపాటి వెంకటేశ్వరరావుచౌదరి

—గొట్టిపాటి మురళీమోహన్.

వాది అడ్వకేట్లు.

## కోవూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 83 of 70 Kos. 105 of 64

శ్రీ కోదండరామస్వామివారి దేవస్థానము బుచ్చిరెడ్డిపాళెం —పిటిషనర్ (డి. హో)

పట్టం వెంకయ్య—రెస్పాండెంటు (జె. డి.)

రెస్పాండెంటుకు హక్కు, అనుభవంగల క్రిందకనుపరచిన షెడ్యూలుదాఖలా స్థిరాస్తిని 1-11-71 తేదిన పగలు 10 గంటలనుండి సైకోర్టులో వేలము వేయబడును. పాటదారులు పాలుకొనవచ్చును.

షెడ్యూలు: నెల్లూరు డిస్ట్రిక్టు రిజిస్ట్రేషన్ తాలూకా అల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ చేరిన వరిణిగ్రామములో రెస్పాండెంటుకు హక్కు అనుభవముగల కోరుమాగాణి భూమి వివరం:

1. పట్టా నెం. 370, సర్వే నెం. 1300 విస్తీర్ణము: య 1-89 టు అనుభవ విస్తీర్ణము: య 1-29 టు(వడమటితట్టు) సిల్కు హోల్డరు కిమ్మతు రూ 2000 లు, అయినా కిమ్మతు రూ 3,870 లు.

2. పట్టా నెం. 655, సర్వే నెం. 1301/సి, విస్తీర్ణము: య 0-61 టు. అనుభవ విస్తీర్ణము: య 0-12 టు హద్దులు: [తూ-ప] తనివులుగారి [illegible] సింహా భూమి [ద] కామాక్షమ్మ భూమి [ఉ] పొరుదలకాల్వ. ఖిక్రిహోల్డరు కిమ్మతు రూ. 200 లు, అయినా కిమ్మతు రూ. 360,

—ములుమూగి రామచంద్రారెడ్డి,

పిటిషనరు అడ్వకేటు.

# శివారెడ్డి పద్యాలు

### నెల్లూరు సీటు

మంత్రి నెవ్వరంటు మమ్ము నక్కిస్తారు
నుంచుకుంటారు దురవతార్తి,
రాజకీయమైన రాస్యాలు బయటకేస్తె
శేషపోస్తె బిక్కు పూసకోల!

రాళీ వంకమీద రామన్న విషయాన్ని
అమ్మగుర్తి పెట్టి అంటనేసి
చూచి, బ్రాదుకెట్టమాది చెప్పేవాళ్లే
మునుపు నెలదినాలుముందుగానె.

పళ్లురెండు పోపారతో కోరారు,
ధారలోని కొంత ధర్మమిచ్చి,
దాంతో అప్పులాల దమ్మల్ల మంత్రమ్ము
పారతంల, తెలుసు పాకబేరు.

కంతలెల్ల వుడిగి కాయమ్ము వెంటైన
వున్న పత్యాన్న పూడిపోయిన
దానిదేదిలేదు కవిని బోస్యంబెపై
కల్లకానెరాదు కలముబెడితె.

పూరబెకి లాను వున్నారంజి రెడ్డి
రభసచేసినాడు రావు పి బి.
సీటునాకెరాదు నెల్లూరుజిల్లాకు
యెన్నరానిగోటు వెన్నుపోటు.

వళ్ళు బయటయింక, నెల్లూరుకొక సీటు
నూర్తి పెట్టినంది, యెవరిపైన

గూడ తనకు ప్రీతి గోరంత వున్నట్లు!
ముఖ్యమంత్రి దృష్టి మొజలేప.

వంచరెత్తుకోని పరుగెత్తసాగారు
మీలొమీరు పిరుమెయిల్లో, ట్రంకుల్లో
డిల్లి హైదరబాదు పిల్లెత్తుకొనిపొద్ది
రానుపోను వేస్తు రైలుబార్లి!

ప్రాకులాడుతారు పైపైనబతారు
విధవముండ మంత్రిపదవికోసం
ముప్పికొటును మూనాళ్ళముచ్చట్లు
తెలుసుకోరు కవిని కలుసుకోరు!

కొంతవరకురెస్టు కుర్చీలొకూర్చోనా
బల్లకానుకోనా బ్రదకవచ్చు
అయ్యవారికొలువు అధికారవెయిరేట్లు
మంత్రిపదవికన్న మందిమిన్న!

### ట్రంకురోడ్డు బోర్నవిట

ఒక్కస్పూనుపాలు, వొకచంచబోర్నీట
కప్పు వేడినీళ్లు కలిపితెచ్చి
బల్లమీదబెట్టి వెళ్ళారు త్రాగాల్న?
వద్దనాల్న? లేది పచ్చెయాల్న?

సిక్సిపైసాపి బిల్లువేశావు నీళల్లొ
పంచదారగలిపి పట్టకొచ్చి,
అతిదురాశ కీడు అయ్య వోనరుగారు!
వకరకంగ బొండి పద్దుదోప్డి!

### కలము చోరీ

పట్టుకుంటెదాలు పరుగెత్తిపొయ్యేది
పొదరసములాగు, పళ్లెటూరి
నా కవిత్వమునకు నాజీవుగూర్చింది
ముద్దుకలము కవికి మూలబలము!

పడకమీదబెట్టి పదిగంటలయ్యాక
కవిని చిత్రదించ కన్నుకొరిక
మధ్యరాత్రికల్ల మటుమాయమయ్యింది
ఎక్కడుందొ కలము ఏమయిందొ!

అమ్ముకుంటె మీకు అరకప్పుటీరాదు,
ముతక పెన్ను పట్టముక్కరాదు,
పూటగడవబోదు పుణ్యాత్ములెవరైన
తీసుకుంటె వెంట్నె తెచ్చియండి!

---

### గిద్దలూరు డి. ము. కోర్టులో
**E. P. 62/70 S. C. 135/69**

పగిడి నారాయణ —డి హో.
బషా మహబూబ్ ఖలి —జె. డి.

యీ నెంబరులో షెడ్యూలు దాఖలా పిర్దైను 22-11-71 తేదీన పైకోర్టులో ఉదయం 10 గంటలకు బహిరంగముగా యాలము జరుపబడును. ఎవరైన సవాలు దారులు పైకోర్టులో 10 గంటలకు హాజరై సవాలులో పాల్గొనవచ్చును. యితర వివరములు డి. హో. అడ్వకేటుగారి ఆఫీసులో కనుగొనవచ్చును.

By order of the Court
గిద్దలూరు, 13-10-71
—బి రంగారెడ్డి, డి హో అడ్వకేటు.

---

### గుంటూరు
### అడిషనల్ సబ్ కోర్టులో
**O. S. 118 of 69 I. A. 2334 of 70**

కిడాంబి వరదాచార్యులు —పిటీషనర్.
4. త్రిపాఠి సత్యవాణి-జీవరు, గుడివాడ.
5. పీసపాటి నాగలక్ష్మినరసమ్మ 6 యీ. వెంకటనాగలక్ష్మి గిలక 5, 6 సాం కోటిపల్లి ఇంద్రగంటి రామశాస్త్రిగారి యింటిలో —4 నుండి 6 ప్రతివాదులు.

ప్రిలిమినరి డి క్రీ ని బట్టి ఫైనలు డిక్రీ ప్యాసుచేయమని దాఖలుచేసిన పిటీషనులో 4, 5, 6 ప్రతివాదుల నోటీసు నిమిత్తం 12-11-71 తేది వాయిదా అయివున్నది. ఆక్షేపణలున్న తెలుపుకొనవలెను.

—యం. యస్. శేషాచార్యులు,
పిటీషనరు అడ్వకేటు.

---

### నెల్లూరు సబ్ కోర్టులో
**E. P. 4 of 62 O. S. 6 of 43**

వేమపాటి పాపానాయుడు —పిటీషనరు.
బి. బి. క్రిష్ణమాచార్యులు వగైరాలు
—రెస్పాండెంట్లు.

(2) పుచ్చూరు వెంకటనరసింహాచార్యులు పురఫ్ అవార్య అత్రేయగారికి:

పిటీషనరు మీమీద యీ డిక్రీనిజమలు జరుపుచున్నాడు. వాయిదా 2-11-71 తేది ఆరోజు మీరు ఆక్షేపణ లున్నయెడల కోర్టుకు హాజరుకావచ్చును. లేనియెడల మిమ్ము యెక్సుపార్టీ చేయబడును.

—పి. ఆదినారాయణమూర్తి.
వాది అడ్వకేటు.

---

# పల్లకి
### 'రసిక్'

'ఎవరయా వారు
కోరమీసాలవారు?
ఎవరయా వారు
కోటికందర్పనములు?
ఎవరయా వారు
బిలునవ్వమల్లియల్ వెదజల్లువారు?
ఎవరయా వారు
వీర్యమ్ము, శౌర్యము పెంపారువారు'?

'వారినే ఎఱుగవా?!
ఆంధ్రభోజులు వారు
అపర కృష్ణులు వారు.'

'ఎవరయా వారు
పాలాన ధన్యమ్ము పతిత దిద్దెడివారు?
ఎవరయా వారు
తెల్విలో కనుదోయి తేజరిల్లెడివారు?
ఎవరయా వారు
పిండుమీగాయు దార్ఢ్యముడుగకున్నారు?
ఎవరయా వారు
కర్మయోగులవోలె కన్పట్టుచున్నారు'?

'వారినే ఎఱుగవా?!
అమాత్యశేఖరుల్ వారు
అపర మహేశ్వరుల్,
అప్పాజివారు.'

'అపర శ్రీకృష్ణులందువే,
అపర శ్రీకంఠులందువే,
ఏమయా యీమాయ

ఎఱుగ చెప్పుము నాకు.
వారేమి చేసిరి
ముందొకరు వెనకొకరు
బోయీలుగా నిలిచి
బొంబొంబొ బొంబొమ్మటంచు
ఈ శూన్యపల్లకికను
కొంచుపోవుట యేమి?'

'ఎవరేం గ్రుడ్డివా?
కనులున్న గ్రుడ్డివా?
ఉత్తపల్లకి కాదు
ఉన్నదన్నట చూడు
ఉత్తమ గ్రంథమ్ము,
తెనుగులో తొలిగ్రంథమ్ము.
ఆ పితామహుసాటి
కవితా పితామహు సృష్టి
పేరులో పెద్ద
కవితలో పెద్ద
పెద్దపేరున్న కవులలో
పేరుపెద్దైన పెద్ద
గండపెండెరమున్న
కాలున్న పెద్ద
అల్లసానికవి కావ్యమ్ము
అందున్నదదె చూడు.

కాదనూ అది,
వత్తపల్లకిమోత;
ఆంధ్రశారద కది
బొకయెత్తినబోత.'

'...లైన మెఱుగవలె
తద్గ్రంథ నామమ్ము'
'మన చరిత్ర:
మనజాతి, మనభాష
మన్నంతవరకు
మను చరిత్ర.'

['మను చరిత్ర' కు గల అర్థాంతర స్ఫురణను వెలికిదీసిన శ్రీ కె. వెంకట శివయ్యగారికి కృతజ్ఞతతో]

---

# యథార్థ రామాయణం
### సోమారెడ్డి సుందరరామరెడ్డి

రామాయణ కావ్యంలో
రావణుని మందివానిగా
మానధనునిగా, మహామనీషిగా
మహాకవి వాల్మీకే సృష్టించి
మనముందుంచాడు కావ్యాన్ని

అయోధ్యారాముని
అన్యాయకారిగా, అబద్ధాలకోరుగా,
అబలను హత్యచేసిన
హంతకునిగా, అధమాధమునిగా,
అధర్మ యుద్ధాలుజరిపి
అన్యాయంగా వాలి, రాక్షసుల ప్రాణాలు
బలిగొన్న పాపిగా
సృష్టి చిత్రించాడు వాల్మీకి
చదువుకోమన్నాడు మనల

అబలను తాటకిని
హత్యచేసిన రాముని
హంతకునిగా శిక్షించలేదు
ఆ నాటి అగ్రవర్ణవాదులు
అతనిని దేవునిగా స్తుతించారు.

ఊర్మిళకు తాళిగట్టాడు లక్ష్మణుడు
ఒకరోజైనా ఆమెతోడ
అనుభవించలేదు లక్ష్మణుడు
అన్నవెంట బడ్డాడు అడవులకు
మరది వెంటవస్తున్నాడనే సంబరంలో
మరచింది ఊర్మిళమాట సీత.
వలచివచ్చిన శూర్పణఖను
వలదు పొమ్మంటె పోతుందివెనక్కు
ముక్కుచెవులు కోసివంపాడు
మొనగాడుగా లక్ష్మణుడు

సీతను చెరబట్టాడు రావణుడు
చెల్లెలికి జరిగిన పరాభవానికి ప్రతీకారంగా.
ఆమెను చెరబట్టానే
సంకల్పమే అతనికున్నంటే
అరక్షణంపట్టదు, అడ్డుకునేవారులేరు.

అవనిజపై అత్యాచారము సల్పలేదతను
అందమైన అశోకవనంలో
సుందరాంగుల మధ్యనుంచాడు
కామాంధుడుగాడు రావణుడు
కరుణామయ హృదయుడతను.

ఆ నాటి రాజకీయాలలో
అరితేరిన మునులుచేరి
గడ్డాలుపెంచుకొని, అడ్డవారుల్ద్రొక్కి
గూఢచారులవృత్తి నిగూఢంగ సాగించి
మునివేషధారులై వనములకుచేరారు.

కోతిగుంపును ముందుగా కూడగట్టుకొని
దొంగగా రాముని చాటునుండి చెట్టుకొని
శరపరంపరలతో చంపారు వాలిని
సోదరుని హత్యకు కారకుండైనట్టి
సుగ్రీవునకు రాజ్యమును కట్టబెట్టారు.

విశ్వాసఘాతకుడు విభీషణుడు
రాజ్యకాంక్షతో రాముని చెంతచేరాడు
దశకంఠుని రహస్యాలు
దాశరథికి తెల్పాడు
రాముడు మహావీరుడనిపించె,
రావణుని సంహరించ
అడ్డవాట్ల నవ్వారు. అందరు తీకొట్టారు.

జనము పొందినవారు
శాసనాల్ లిఖియించి
అణగద్రొక్కుదురు
అపజయము పొందినవారి
నవి అధర్మములైన అవె మనకుధర్మాలు
సత్యమొకటైతేను, చరిత్రకెరిటెవ్వ.

---

# డాక్టరేట్

(4వ పేజీకొరవ)

చందోబద్ధంచేసి పద్యాలుగామార్చి తిరిగి ఆ సేవకుడుద్వారా పంపేవాడు. అట్లా రాజాగారి పదనాళికి ఆస్థానకవిగారి కలంతో పరివర్తితా పద్యాలు గ్రంథాలమీద నడిచాయన్నమాట. ఇవి స్థూలంగా బ్రహ్మానంద శతకం కథ. మనవాడు పురుషోత్తం ఆ సంస్థానలైబ్రరీనంతాలోడి పెళ్ళగించి ఆ రాజాగారి వచనం, ఆస్థానకవిగారి పద్యాలు, పీటిక ఒకగా నడిచిన లేఖలు, వివరణలు, ప్రార్థనలు, మెచ్చుకోళ్లు—ఈ దాఖలాలు ఒరిజనల్స్ కోసహా బయటపెట్టాడు.

ఒక పద్యంలో రాజాగారు ఒక పగల మారి వేశ్యామణితో అంతఃపురంలోని పకపకలింపలేక పొయ్యే వోపికకూడాలేక, కొలువుదీరుపున్న సామంత అధికారులను లేదిపొమ్మని ఆర్డరు జారీచేసి, వాళ్లువెళ్ళిపోయినతర్వాత కనుసైగచేసి ఆ వేశ్యను దగ్గరకు రమ్మని చెంబట్టి సింహాసనం మీదనే రతికేళి సల్పినట్లు వుంది ఏదో బంధంలో. అట్లాంటి పచ్చి బూతులుబుంగ అది. ఏదో ఆధ్యాత్మికమైన చింతనతో, సదాచార సంపన్నుడైన పవిత్రవు గోపీనాథం వెంకయ్య ఇట్లాంటిపద్యాలు వ్రాయడమేమిటి అని ఇంతకాలం పండితులు నాలుక పీక్కున్నారు. ఇప్పుడు దీనివెనక వున్న కథను విడమర్చి చెప్పాడన్నమాట పురుషోత్తం. ఈరోజు నేను ఈ శృంగార మనకార్యం చేశాను అంటెప్పి తాను వచనంలో వ్రాసిన చాటువు పద్యంగామార్చి పంపమని రాజాగారు చాటువ్రాసి పంపితే, కావలిదగ్గర పల్లెలోవున్న వెంకయ్యశాస్త్రి ఆచాటు చదువుకొని 'శివ శివా' అని చెవులుమూసుకుని చందస్సు చట్రంలో పెట్టి తిప్పిపంపేవాడు. నూరేళ్ళ క్రితం నాటి ఒక శృంగార శతకం వెంకకాకికి సంబంధించిన గరిటలు పాత్రలవంటి ఈ చాటులు ఒరిజనల్స్ కొన్నిట్ని ఫోటోలు తీయించి తన సిద్ధాంత వ్యాసంలో జతపర్చి దాఖలాలతో సహా చర్చించాడు. ఇక్కడ మనం గమనించవల్సింది—రాజాగారి శృంగారోద్ధృతంతోబాటు, ఆ ప్రాచీన కవి పడిన మనోవేదన—ఇప్పుడు అభ్యుదయ కవులు సినిమాల్లోచేరి ప్రొడ్యూసర్ల క్రింపడుతున్న వేదనలాగా, డబ్బుపెట్టి పత్రిక నిర్వహిస్తున్న ప్రొప్రయిటర్ క్రింద ఎడిటరూ, ఎడిటరు క్రింద సబ్ ఎడిటరూ పడుతున్న వేదనలాగా.

ఇట్లా ఎన్నో పాతవిషయాలను, వాటి వెనుక దాగివున్న చరిత్రను వెలికితీశాడు పురుషోత్తం. అట్లనే మరో చిన్న ఉదాహరణ: గోపీనాథ వెంకయ్య 1895 లో కాలోలు వెంకటగిరిలో మరణించాడు. అప్పటి ఆ సమాచారాలు రితిప్రార్థ కార్యాలయంలోని ఈ మరణం ఎంతటివైనా తెసు గలిగిందిగాని, ఆ నాడు సమకాలీనంగా మహా ప్రముఖస్థానంలో వున్న నెల్లూరు సాహిత్య పత్రిక 'అముద్రిత గ్రంథ చింతామణి' నుంచి ఈ నెల్లూరు ప్రముఖకవి మరణవార్తను ఎందుకు తీయలేక పోయారు. ఎక్కడో గోదావరి, ఆలంపురం ప్రాంతాల్లోని కొందిక్యాకవులు మరణించినప్పుడు వాళ్ళనుగూర్చి 'చాక్స' కూడా కట్టి ప్రకటించిన ఆ ఉత్తమపత్రిక ఎడిటర్ పూండ్ల రామకృష్ణయ్యగారు. వెంకటగిరి సంస్థానపు ప్రాపుతో నడుపుతున్న సాహిత్య పత్రికలో ఒకప్పటి ఆ సంస్థానపు అస్థానకవి మరణవార్తను మామూలుగా నైనా ఎందుకు ప్రకటించలేదు? ఇందుకు, అప్పుడు వెంకటగిరి సంస్థానాన్ని అధిష్ఠించివున్న రాజా, సంస్థాన రాజకీయాల్లో ఏర్పడిన కొత్తపరిణామాలు కారణమని సోపపత్తికంగా చర్చిస్తూ పురుషోత్తం "కొండనుత్రవ్వి ఎలుకనేపట్టాడు" అనకోవాలి. ఈరకంగా ఎన్నో కొత్త అన్వయాలు దర్శనమిస్తాయి. కష్టపడి విలువైన విషయ సేకరణ జరిపినందుకు పురుషోత్తాన్ని అభినందిద్దాం.

తనగలుతిని చేయి ముక్కున్నట్టు పట్టా వచ్చిందికదా అని తన పరిశోధనకు అంతటితో భరతవాక్యం పాడలేదు. ఇంకా నూతన విషయాలకోసం అన్వేషిస్తూనే వున్నాడు. తన థీసిస్‌ను మరింత సాఫీచేసి మరింత సమగ్రంచేసి ప్రచురించే ఆలోచనలో వున్నాడు. త్వరలో గ్రంథ రూపంగా వెలువడుతుందనే ఆశిద్దాం. పురుషోత్తం ప్రస్తుతం గూడూరు వ్యవసాయ కాలేజి తెలుగుశాఖలో పనిచేస్తున్నాడు.

అంతటితో ఈ వ్యాసాన్ని ఆపాలని బుద్ధిపుట్టడంలేదు. మన డాక్టరేట్లు, మన పరిశోధనలుగూర్చి చెప్పుకోవల్సింది చాలా వుంది. మరోసారి మరోవారం చెప్పుకుందాం ప్రస్తుతానికింతే సంగతులు.

---

# పంచాంగం

### కార్తీకమాసము

అక్టోబరు 20 తేది మొదలు నవంబరు 17 తేదివరకు కార్తీకమాసము.

### వాస్తుముహూర్తము

అక్టోబరు 29 తేది ఉ. గం. 9-48 నిమిషములు మొదలు గం. 10-02 నిమిషములలోగా ధనుర్లగ్న స్థిరనవాంశ అమృత కాల గురుహోరాసమయమున గృహారంభ, గృహప్రవేశ, దేవాలయారంభ, దేవతాప్రతిష్ఠ, వివాహాది సకల కార్యక్రమములకు శుభసుముహూర్తము.

### స్వాతికార్తె

అక్టోబరు 24 తేదిరాత్రి గం. 9-25 నిముషములకు స్వాతికార్తె ప్రవేశం.

### అక్టోబరు తిథులు

| | | |
|---|---|---|
| 23 శని దశమి | సా. 5-49 | గం. వ. |
| 24 ఆది ఏకాదశి | సా. 6-24 | ,, |
| 25 సోమ ద్వాదశి | సా. 6-38 | ,, |
| 26 మంగళ త్రయోదశి | సా. 6-23 | ,, |
| 27 బుధ చతుర్దశి | సా. 5-38 | ,, |
| 28 గురు అమావాస్య | సా. 4-24 | ,, |
| 29 శుక్ర పాడ్యమి | మ. 2-43 | ,, |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

# మూడు కొత్తచిత్రాలనుగూర్చి...

కొలను బ్రహ్మానందరావు

## రామాలయం

తెలుగుజాతీయత ఉట్టిపడేట్టుగా రామ విజేతా వారు 'రామాలయం' చిత్రాన్ని నిర్మించారు. ఈచిత్రం ఔట్‌డోర్ షూటింగ్ కాకినాడ, రాజమండ్రి, కొమరగిరి కోట ప్రాంతాల్లో జరిగింది. కాకినాడదగ్గర సర్పవరం గ్రామంలోని ఒక దేవాలయ ప్రాంగణంలో గట్టిం బ్రదర్స్‌వారి బుర్రకథ, రామభక్తుల చెక్కభజన దృశ్యాలు చిత్రీకరించబడ్డాయి. కొమరగిరికోటలో జగ్గయ్య, జమున, రాజబాబు, కళ్యాణి, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య తదితరులంతా పాల్గొన్నారు. రాజమండ్రి దగ్గర ధవళేశ్వరం నుండి గోదావరి రైల్వేబ్రిడ్జివరకూ లాంచీమీద ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య తదితరులతో షూటింగ్ జరిగింది.

దర్శకుడు బాబూరావు ఈ చిత్రాన్ని సకుటుంబ సమేతంగా చూసేట్టుగా చిత్రించారు. జగ్గయ్య, శోభన్‌బాబు, చంద్రమోహన్, జమున, విజయనిర్మల, రోజారమణి, నాగయ్య, రాజబాబు కళ్యాణి తదితరులు నటించిన ఈ చిత్రం ఈ నెల 22 వ తేదీన విడుదలవుతుంది.

## మిడతంభొట్లు

పద్మనాభం దర్శకత్వం వహించిన 'జాతకరత్న మిడతంభొట్లు' చిత్రం తెలుగు కన్నడ భాషల్లో నిర్మించబడింది. కన్నడ చిత్రం బాగా డబ్బుచేసుకుందని పద్మనాభమే ఒకసారి చెప్పాడు. మధ్యమధ్య తెలుగుచిత్రాన్ని చూపించారు. 'చిక్కిందిరా మిడతంభొట్లు' 'మిడతంభొట్లు జోస్యం' అని మన ప్రాంతాలలో చాలాప్రచారంలో వున్నాయి. వీన్ని గురించి చాలా హాస్యకథలుకూడా ప్రచారమైనాయి. వీట్నిబట్టి ఈ చిత్రం హాస్యరసభరితమైన దనుకున్నవారు మాత్రం నిరాశ చెందక తప్పదు. చిత్రం సగంవరకూ మిడతంభొట్లు జోస్యం ఫలించటం చూపించారు కాని ఎక్కడా హాస్యరసంలేదు. ఇంటర్వెల్ తర్వాత మిడతంభొట్లు మరుగున పడిపోయి మామూలు జానపదచిత్రం తయారైంది.

కథను తయారుచేసిన అప్పలాచార్య ఏమాత్రం శ్రద్ధకనపర్చలేదు. దర్శకుడైనా తగు జాగ్రత్తవహించివుంటే బాగుండేది. ఇద్దరి లోపమూ ఈ చిత్రంలో కనిపిస్తుంది. ఇక కొత్తగా పరిచయమైన హీరో హీరోయిన్స్ ఏమాత్రం ప్రామిసింగ్‌గా లేరు.

ఈ చిత్రాన్ని గురించి ముచ్చటించుకోటం అనవసరమనిపించింది కాని, ఎంతో ఆశించినది యిలా అయిపోయిందేనన్న బాధ కలిగి రాశాను.

## నేనూ మనిషినే

మోహన్ ఆర్ట్స్ వారి చిత్రాన్ని కూడా చూశాను. హిందీచిత్రం 'దోరాహా'కి యిది కాపీ! చిత్రంలో చెప్పుకోదగ్గది గుమ్మడి నటన. హిందీలోని అశోక్‌కుమార్‌కు సమానంగానటించి అందరిచేతా సెభాష్ అనిపించుకున్నాడు గుమ్మడి.

మిగిలిన పాత్రధారుల్లో కృష్ణ, కాంచన పరవాలేదు. కామెడీ మాత్రం చిరాకు పుట్టిస్తుంది. చిత్రం విజయవంతమైతే ఒక్క గుమ్మడి మాత్రమే కారణమవుతాడు.


## సినిమా డైరీ

వాసిరాజా ప్రకాశం వెలువరించిన 'తెలుగు సినిమా డైరీ' పుస్తకాన్ని ఈ నెల 9 వ తేదీ సాయంకాలం న్యూ వుడ్‌లాండ్స్ హోటల్లో సుందర్లాల్ అధ్యక్షతన అక్కినేని నాగేశ్వరరావు ఆవిష్కరించారు. కవితా బుక్ డిస్ట్రిబ్యూటర్స్, 16 గోవిందు స్ట్రీట్, మద్రాసు-17 వారికి రు 1.50 పంపిస్తే పుస్తకాన్ని పంపుతారు.

సుందర్లాల్ నహతా పుస్తకాన్నిగురించి మాట్లాడుతూ నటీనటుల బొమ్మలు, వ్యాసాలతో పాటు చిత్రపరిశ్రమను గురించిన వివరాలుకూడా ఈ పుస్తకంలో వుంటే బాగుండేదని సూచించారు. నాగేశ్వరరావు వక్తవ్యంలో 'ప్రజోపయోగకరమైన' చిత్రాల్ని నిర్మించవలసిందని అన్నారు.

నాగేశ్వరరావు ప్రసంగిస్తూ పుస్తకం అందంగావుందని, సుందర్లాల్ చెప్పినట్లు

— కొరవ 10 వ పేజీలో



"చిట్టితల్లి" లో కె. వి. నాగేశ్వరరావు

## ప్రశ్నోత్తరావళి

**పి. నారాయణ — జయపురం**

ప్ర: మీరొక ప్రశ్నకు సమాధానమిస్తూ సినీఫీల్డులో నాగేశ్వరరావు, రామారావుల తర్వాత ఆస్థాయికి కృష్ణ వస్తాడని వ్రాశారు. అతని సినీజీవితంలో క్రమపద్ధతి లేనప్పుడు నటనలో కూడా క్రమపద్ధతిలేదని నా విశ్వాసము. (జన వాక్యముగూడ) ఇంటగెలిచి రచ్చగెలువమన్నారుగదా పెద్దలు. అలాంటప్పుడు అతడెలా ఉన్నతస్థాయినందుకోగలడు? ఇతరులలాగ సినిమానటుల వ్యక్తిగతఅభిమానములేని మీరు నావశ్నకు తప్పక సమాధానమివ్వాలి.

జ: క్రిష్ణ ఈ పరిశ్రమలోకి వచ్చిన తొలి రోజులకు యిప్పటికీ చాలా వ్యత్యాసముంది. అతనిమీద ఎన్నో నిందలు వచ్చాయి. అటు ప్రేక్షకుల్లోగాని, నిర్మాతల్లోగాని సానుభూతి నశించింది. ఇక అతను ఏమీచేయలేని పరిస్థితి వచ్చింది. ఆ పరిస్థితుల్లో అతను నిర్మాత అయ్యాడు. రెండు చిత్రాల్ని తీసి నిలబడ్డాడు. ఇప్పుడతనిచుట్టూ అనేక మంది నిర్మాతలు పడుతున్నారు.

ఈ పరిశ్రమలో ఎప్పుడూ కాంట్రవర్షియల్‌గా నిలబడగలవ్యక్తి రాణిస్తాడు. అతనిలో పట్టుదల, దీక్ష, ఓర్పు కలవు. ఈ దక్కా మొక్కీలు నాగేశ్వరరావు, రామారావులు తిన్నారు. అందుకే వాళ్ళిద్దరు నిలబడ గల్గారు. ఇప్పుడు క్రిష్ణకూడా ఆ పరిస్థితుల్లోనే నిలదొక్కుకున్నాడు. అయితే యింతటి అవరోధాలు హరనాథ్‌కూడా ఎదుర్కొన్నాడు కాని అతనిలో దీక్షలేదు. ఇక మిగతా వారంటారా? ఏదో అవకాశం వచ్చినట్లుగానే రాణిస్తున్నారు.

ఇప్పుడున్న పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకునే నేను అలారాశాను.

**పి. వి. సుబ్బయ్య — కోవూరు**

ప్ర: "ప్రేమనగర్" చిత్రంలో ముగింపు వరకు ఎంతోశ్రద్ధగా తయారుచేసి, చివరి ముగింపుమాత్రం ఎంతో అసహజంగా కనీసం తెలుగు తెలియని ప్రేక్షకుడుగూడా విమర్శించ గలిగేటంతగా తయారు చేశారు ఏమిటి? రామానాయుడు, ప్రకాశరావు కనీసం ఏ జర్నలిస్టు సలహా పాటించినా బాగుండేది.

జ: ఆ యిద్దరికీ ఆ విషయం తెలియకకాదు. ట్రాజెడీచేస్తే ఆదరించరేమోనని భయపడ్డారు. ఆత్మవిశ్వాసంలేనివాళ్లు, అంతే!

**జి. శివప్రసాద్ — నెల్లూరు**

ప్ర: ప్రేమనగర్‌లో నాగేశ్వరరావు విషము పుచ్చుకొని బ్రతకటాడే అది నిజమేనా! నిర్మాత తప్పు అనుకొంటాను.

జ: విషం పుచ్చుకున్నవారు బ్రతకవచ్చు కాని ఆపరేషన్‌వల్ల మాత్రంకాదు.

**సి. ఎన్. రాజ్, ఎన్.వి.ఎస్. — పవ్వేరు**

ప్ర: మీరు హిందీ సినిమాలు చూస్తారా? అధికనుక చూస్తే తెలుగు చిత్రాలమోజు తగ్గిపోతుందనుకుంటాను.

జ: హిందీలోకూడా తెలుగు చిత్రాల్లాంటివే వస్తున్నాయి.

**పెంచల్ రెడ్డి — నల్లపరెడ్డిపల్లె**

ప్ర: 'మోసగాళ్లకుమోసగాడు'లో కొత్వాలు కొమరయ్యని చంపి దుండగులు పారిపోవునప్పుడు కరెంటు స్తంభము, తీగలు అగుపడినాయి. అటువంటి తప్పులు ఎందువల్ల జరుగుతాయి?

జ: కెమెరామన్ లోపం అది.

**పి. రాజేశ్వరరావు — నెల్లూరు**

ప్ర: వాణిశ్రీ నలుపా, లేక తెలుపా? ఆమె ఎంతవరకు, ఎక్కడ చదువుకుంది?

జ: వాణిశ్రీ నలుపు. చెప్పుకోదగ్గ చదువు లేదు.

**హరిబాబా — మెట్టు**

ప్ర: "బంగారుతల్లి" చిత్రంలో అతివృష్టి వలన గ్రామస్థులందరు పట్టణంపోవునపుడు జమున "వెళ్లిపోతున్నారా" అని పాడునప్పుడు ముఖానికి బురద వుంటుంది. రెండు చరణముల తర్వాత బురద కనిపించదు. ముఖమంతా నీట్‌గా యుంటుంది. మరల రెండు చరణముల తర్వాత బురద కనిపిస్తుంది. ఇది యెవరిలోపము?

జ: కంటిన్యూటీ చూచుకోవలసిన దర్శకుని లోపం.

**జయరామిరెడ్డి — మల్లిపాడు**

ప్ర: నేను 10సంవత్సరములు నుండి ఎన్నో సినిమాలు చూశాను...నా కళ్ల ఎదుట ఎంతమందో సినిహాల్‌కి ప్రవేశించారు మరి నేనేమి పాపము చేసినట్లు.

జ: పుణ్యం చేసుకున్నారు కాబట్టే అక్కడున్నారు.

**ఎల్. సుధాకరరెడ్డి — కావలి**

ప్ర: "ప్రేమనగర్" చిత్రంలో 'వాణిశ్రీ' 'నాగేశ్వరరావు'కు వ్రాసిన జాబు చదువునప్పుడు అక్కడున్నమాటలు చదవకుండా వేరేమాటలు చదువురేమి?

జ: ఆ లోపం నేనూ కనిపెట్టాను!

**జె. వాసు — తూప్పుపూండ్ల**

ప్ర: "పెద్దలుమారాలి" చిత్రం ఏమైంది? షూటింగు జరుగుతున్నదా లేక ఆగిపోయిందా?

జ: ఆగింది. మళ్లీ నడుస్తుందన్న నమ్మకం యిప్పట్లో నాకులేదు.

**వై. రఘురాంరెడ్డి — చిత్తూరు**

ప్ర: మనదేశంలో ప్రస్తుతం ఎన్ని 70 ఎం. ఎం. థియేటర్లు వున్నవి? ఇంగ్లీషు పిక్చర్స్‌లో "పానావిషన్" "సినిమా స్కోప్" అని వ్రాస్తుంటారు. ఈ రెంటికి గల భేదమేమి?

జ: ఆ లెక్కలు నా దగ్గరలేవు. పదాల్లో తేడాలేగాని టెక్నిక్‌లో వ్యత్యాసంలేదు. అవి ట్రేడ్‌మార్క్ గుర్తుల్లాంటివి.

**బి. రామారావు — జోగిపేట**

ప్ర: సుమారు 5 సంవత్సరముల క్రిందట భానుమతి, రాజ్‌కపూర్ నిర్మించిన "మేరే నామ్ జోకర్" హిందీచిత్రములో నటిస్తుందనుకున్నారు. కానీ నటించలేదు. కారణమేమిటో?

జ: రాజ్‌కపూర్ చాలా పాత్రలను పెట్టాలనుకున్నప్పుడు భానుమతిని కూడా నియోగించుకున్నాడు. కాని చివరికి మూడు పాత్రలతోనే ముగించుకునే సరికి ఆమెలేదు.

**వి. రమణయ్య — దుండిగం**

ప్ర: ఎన్. టి. ఆర్. త్రిపాత్రాభినయంలో

— కొరవ 11 వ పేజీలో

ప్రశ్నోత్తరాలు : పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి. కొలను బ్రహ్మానందరావు, 7 నాగేశ్వరరావు రోడ్డు, టి. నగర్, మద్రాస్-17.


**జమీన్‌రైతు**

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 16-00 |
| 6 మాసములకు | రు. 8-00 |
| విడిప్రతి | రు. 0-30 |



### ప్రకటన

మీషాపుయొక్క రిజిస్ట్రేషను సర్టిఫికేటును 1972 సం॥రానికి రెన్యూవల్ కొరకు 30-11-71 తేదిలోగా లేబరు ఇన్‌స్పెక్టరువారి ఆఫీసుకు పంపవలయును. 1-12-71 తేది నుండి వచ్చిన అప్లికేషనులమీద పెనాల్టి వేయబడును.

లేబరు ఇన్‌స్పెక్టర్లు,
నెల్లూరు. 14-10-71.

### ఇల్లు అమ్మబడును

★ ★ ★ ★

నెల్లూరు రంగనాయకుల పేటలో 75, 76 నెంబర్లుగల రెండు కొంత మిద్దె. కొంత పెంకుటి యిండ్లు ఒకే కాంపౌండులో వున్నవి. 100 అంకణముల ఖాళీస్థలం, పెద్ద ఆఫీసురూము, వెనుకముందు గార్డన్ కలవు. కొళాయి బావికలవు. మెయిన్‌రోడ్డు ఆకర్షణీయంగా వున్నది.

వివరములకు:-

-ఎన్. కె. సరోజమ్మ,
Plot No. 167, పదుకవి స్ట్రీట్,
East Thambaram, Madras-59.

### గుడివాడ డి. ము. కోర్టులో

O. S. 167 of 1971

దుగ్గిరాల వెంకటేశ్వరరావు -వాది.
కొల్లి కోటేశ్వర రావు -ప్రతివాది.

యీ నెంబరులో ప్రతివాది సమను నిమిత్తమున్నూ, యీ దావా సంగతి ప్రతివాది తెలుసుకొనుటకుగాను 10-11-71 తేదీకి వాయిదా వేసినారు. గనుక మీకు ఆక్షేపణలున్నచో వాయిదారోజు పుదయం 11 గం. హాజరయి తెలుపుకోవలెను. లేని యెడల మిమ్ములను పైకోర్టువారు ఎక్సుపార్టీ చేయుదురు.

—డి. బి. ప్రసాద్, వాది అడ్వకేటు.

### చిత్తూరు డి. ము. కోర్టులో

E. P. 51/71 O. S. 275/68

టి. మునుసామిరెడ్డి. —డి. హో.
కె. చంగల్రాయపిళ్ళె. —జె. డి.

పై దావా డిక్రీ బాకీకిగాను జె. డి. కి బాధ్యపడిన చిత్తూరుజిల్లా చిత్తూరుతాలూకా మంది కృష్ణాపురములోని పట్టా 9, సర్వే నెం. 44/1, పుంజ, య 0-88 సెంట్లు భూమి ని ఫలవృక్షములు, జలాధారములతో 22-11-71 తేది 11 గంటలకు పై కోర్టువారు పై కోర్టుదగ్గర వేలము వేయుదురు. సవాలు చేయువారు చేసుకొనవచ్చును. ఏలం యిస్తియారు పై కోర్టులో దొరకును.

— ఆర్. నాగిరెడ్డి, వాది అడ్వకేటు

### పసిరికలు- -కామెర్లు

భయపడపనిలేదు

డాక్టర్ సి. రామయ్యంగార్
రంగనాయకులపేట - నెల్లూరు.

మిరపనారు
కావాలా?
చక్కగా పెరుగుతున్న మిరపనారు రెండు సీజన్లకు కలదు.
వివరములకు:
**కాకివాయ రాజగోపాలురెడ్డి**
కలువాయ (పోస్టు)
నెల్లూరు (జిల్లా)


## ఇల్లు విక్రయం

నెల్లూరు బాలాజీ రాయజీవీధిలో వార్డు నెం. 17, డోరు నెం. 33 ప్రస్తుతము శేఠీ మో ఇంజనీరువారి కార్యాలయము యున్నది. వైశాల్యము 75 అంకణములు. అందులో మిద్దెకట్టుబడి 42 అంకణములు. పెంకుటిల్లు 22 అంకణములు, బావి వగైరా సదరు ఇల్లు విక్రయించబడును

కాసుఖేల సోమేశ్వరరావు
వివరములకు
**కాసుఖేల రామస్వామిరావు,**
రిటైర్డు హెడ్మాస్టర్.
కావలి.

## గుంటూరు సబ్ కోర్టులో

S. C. 261 of 68 E. P. 134 of 70
ముప్పానేని సుబ్బారావు —వాది.
షేకు దూదేకుల వస్తాను —ప్రతివాది.

గుంటూరుడి॥ తెనాలి సబ్ డి॥ వేజెండ్ల గ్రామంలోని ప్రతివాది తాలూకు వేలం కావలసిన స్థిరాస్తి వివరం:- డి॥ నెం. 38 య 7-36 ట్లు మింజుమలె. [తూ] ఇద్దూరి హుస్సేనారెడ్డి భూమి, [ద] ముప్పానేని సీతారామయ్యగారి భూమి, [ప] పోతునేని రాఘవయ్యగారి భూమి [ఉ] అడపా సుబ్బారెడ్డిగారి భూమి. యీ నాలుగుహద్దుల మధ్యనగల ఏకప్లాటుగా వున్న య 1-22 4937-17 చ. మీటర్లు తేరీమెరక.

వాది కిమ్మతు : రు 3500-00
అమీనా కిమ్మతు : రు 5000-00
కోర్టువారి కిమ్మతు
వేలం వాయిదా : 25-10-71

—కర నరసింహారావు.
వాదితరపు అడ్వకేటు.

## రాజమండ్రి సబార్డినేటు జడ్జి కోర్టులో

E. P. 158/71 O. S. 116/70

P. Venkateswara Rao, P. Subba Rao. Regd. firm Bombay, by Partner K. Chanchayya. -Dhr.
M/s. Battula SuryaprakasaRao and Co., Regd. firm by Partner Battula Surya Prakasa Rao and others, —J. D. Rs.

యీ నెంబరు ప్రతివాదుల తాలూకు, యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి, పై కోర్టువారి వలన 7-12-71 తేది ఉ॥ 11 గం॥ లగాయితు వేలం వేయబడును. కావలసినవారు వచ్చి, సదరు వేలములో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి మున్సిపల్ డోరు నెం 5/392 సి. ఎస్. నెం. 8-2-33; అసెస్మెంటు నెం 4315 గల డాబా పెంకుటింటికి హద్దులు- [తూ] నాళం రామారావుగారిమేడ, [ద] బత్తుల జగ్గారావు వగైరాల స్థలం, [ప] సత్యవోలు పాపారావుగారి కొట్లు, [ఉ] నాళం భీమరాజువీధి. యీ హద్దులమధ్య 730-00 చ॥ గ॥ (611.133 చ॥ మీ॥) గల డాబా పెంకుటిల్లు, కట్టడములు, తలుపులు, ద్వారబంధములు, పైకప్పు, యీజిమెంటు హక్కులుసహా.

—గుండు నరసింహశాస్త్రి.
వాది అడ్వకేటు.

# ఇదీ లోకవృత్తం

(3 వ పేజీకొరవ)

రష్యా, చైనా సీమలు విషయమై పోటి చెప్ప డానికి మహాదతురులు, విద్యాధికులు అయిన పరిశీలక బృందాలున్నవి. వీరి కథలకు అంతులేదు. ఈసారి వీరికి చైనా అంతర్యం అంతు చిక్కడంలేదు. నిజానికి, చైనా వారికి తమ గమ్యం అంతు చిక్కితం లేదేమో? వారికేమిటి, అమెరికా వారికీ, రష్యా వారికి తెలమనకైనా గమ్యాలు అంతు చిక్కినవా? ఎవరి గోడు వారిది!

సరే, చైనాలో అసలైన అధికారైవరో సినల్‌గా తెలిసిన తర్వాతనే భారత్-చైనా సంప్రదింపులుజరుగుతవనుకోండి. ఈలోగా బాంగ్లాదేశ్ గొడవలో ఇకనైనా చైనావారు మౌనం వహించినా ఆ సంప్రదింపులకు సోపానాలు వేసినట్లవుతుంది. ఈ మాత్రం తెలియని అవివేకియా చౌ-ఎన్-లాయ్? కాదనే లోకం నమ్మిక.

అదట్లా వుండనీయండి. ఎప్పటికైనా చైనాతో మనకు గౌరవప్రదమైన సమాధానం కుదరవలెనంటే కొన్ని సంగతులు మనం స్పష్టంగా తెలుసుకోవలెను. ప్రధానమైన విషయం శక్తికి శక్తి జవాబు. బలశాలిని బలశాలి ఆదరిస్తాడు. చైనా శక్తి మూలం విందాం.

అది భిక్షాటన చేయలేదు. దేశీయులకు 'కలో-అంబలో' పోసి, కడుపు నింపింది. ఉదా: సైకిళ్ళు మెండు, మోటారు కార్లు అత్యల్పసంఖ్య. వస్త్రులెవరూ మాడరు. తిండి తగ్గించుకొనైనా సమష్టి రక్షణకు తామవసరమనుకున్న (తమ నాయకులవసరమని భావించిన — రెండూ ఒకటేగా అక్కడ?) అటుంబాంబుల కుప్పను సిద్ధం చేశారు. ఉపగ్రహాలను ఎగరవేస్తారు. ఏమైనా చేస్తారు. ఖండాంతరాలలోని లక్ష్యాలను చేరగల మారణ సాధన వాహనాలను అచిరకాలంలో తయారు చేస్తారని కూడా కొందరంటున్నారు. రష్యా చేసిన ఆ ముఖ్యమైన సాయాన్ని కొంతవరకు పొంది, ఆ పిమ్మట అటువంటి సాయాన్ని సైతం తిరస్కరించి, స్వయం సహాయకంగానే చైనావారు తమ శక్తిని పెంచుకున్నారు. ఇది మన విరోధి బలం.

ఇందులో మనల్ని నుక్కనే సమస్యలనేకం వున్నా, ఇడమర్చి చెప్పనక్కరలేదు. అందువలన మనం మన స్వదేశీ మార్గాన అమోఘమైన శక్తిని సంపాదించుకోవడం మన కత్యవసరం. అదే మన కర్తవ్యం. నిర్వ్యాజంగా అందుకే మనం పాటుబడవలెను.

. . .

ఆ చైనాను సంతృప్తి పరచడం తన రెండవదైనా మంచిదనే ఉద్దేశ్యంతోనే అమెరికా అధ్యక్షుడు ఆ సీమకు వచ్చి, ముచ్చటిస్తా నన్నాడు. అందువల్లనే, అమెరికా నేడనుభవించే సంక్షోభాన్ని గూర్చి వివరీత వ్యాఖ్యానాలు చేయకుండా చైనా మౌనం వహించింది. రష్యాకూడా సర్దుకున్నది.

చైనాకు నిగ్సన్ వెళ్ళడం తమకు వ్యతిరేకంగా ఏకం గావడానికేగదా అని రష్యా తలపోసింది. ఐతే, చైనా వెళ్ళి వచ్చి రష్యాకూ వెళతానన్నాడు. ఈ విధంగా ఈ తతంగం నడిస్తే కమ్యూనిస్టుద్యమం ప్రపంచంలో బలహీనపడిపోతుందనీ, ఇంపీరియలిస్టులనబడే వారికే బలం కలుగుతుందని భావించి, ఎరటివారిలో ఒలీనంగా వుండే రాజ్యాలు, పార్టీలు కలిసి ఒక తృతీయశక్తిని (రష్యా మొదటిది, చైనా రెండవది, ఇది మూడవది) సృష్టించి దాని ద్వారా రష్యా-చైనాలకారేశమిచ్చి అయా స్థానాలలో ఆ రాజ్యాలను నిల్పి, ప్రపంచ కమ్యూనిస్టుద్యమానికొక నూతన పంథాను చూపించవలెనని ఎరటివారిలో కొందరు పూనుకుంటున్నారు. ఇందులో మన దేశానికు గణనీయమైన స్థానం రావడం గమనించదగినది.

మీరు బాంగ్లాదేశ్ విషయంలో రష్యా చైనాల రెంటినీ విమర్శించినసంగతి పాఠకులెరుగుదురు. ఒక విమోచన సమరానికి ఇంతేనా నీసాయం?- రాగా అండలోకి కొరటబడి సాయంచేయకుండా ఆ విమోచన వీరుల ప్రయత్నాన్ని గుర్తించకుండా చేస్తున్నదా?- అని రష్యాను మీరు సవాల్ చేశారు. క్రూరంగా విమోచనోద్యమాన్ని మాతమార్చే యాహ్యాకా సిరోద్భావు?- అని చైనా పోకడను తీక్షణంగా ఖండించారు.

అందువలన వీరికి స్వతంత్ర కమ్యూనిస్టు రాజ్యాలలో ఆదరం పెరిగింది. క్యూబా, రుమేనియా, ఉత్తరకొరియా, ఉత్తర-వియత్నాం రాజ్యాలు వీరిని ప్రోత్సహించి రష్యా-చైనాలు సరిగా ప్రవర్తించేట్లు చేయవలసిందని కోరుతున్నవి. బర్మా, మలేషియా, కంబోడియా, లావోస్ దేశాల కమ్యూనిస్టుపార్టీలు ఈ యత్నాన్ని హర్షిస్తున్నవి.

ఇటువంటి యత్నం ఏనాడో జరగవలసి వుండెను. తమ ఉద్యమం, తమ రాజ్యాల సంఖ్య పెరిగినా, తరిగిపోతున్నదనే కనువిప్పు కమ్యూనిస్టులకు కలిగింది. కమ్యూనిస్టు పోరాటాలు విరోధివర్గాల స్వైర్యను హరించి గెల్చాకనే పాటి కమ్యూనిస్టుల స్వైర్యను అధికారానికి వచ్చినవారు నిర్దాక్షిణ్యంగా హరించడం జరిగింది. ఆ నమస్యకు పరిష్కారం తెలిక, ఇప్పటికీ గిలగిల తన్నుకుంటున్నారా ప్రపంచంలో! ఇప్పటి తృతీయశక్తి బయలుదేరి పెద్ద రాజ్యాల తప్పొప్పుల పట్టికను తయారుచేసే స్వేచ్ఛను అనుభవిస్తున్నదిగనక, ఎరటి ప్రపంచంలో ఇక నిర్భయంగా అధికారంలో వున్నవారిని ఆక్షేపించే అవకాశాన్ని పౌరులు, పార్టీ కార్యకర్తలు పొందడానికి అధారం దొరికిందనుకోండి.

ఇది అరంభశూరత్వంగా ఆగిపోక, ఫలప్రదమైన ఉద్యమంగా సాగితే ఎరటి ప్రపంచానికీ, ఉద్యమానికీ, ఇతర దేశాలకూ ఉద్యమాలకు మేలేకాగలదు. ఒకరొకరు సరిగా అర్థం చేసుకోడానికి వీలవుతుంది.

మనమే తృతీయశక్తి అని పరవశత్తొక్కుతూవుండగా, ఈపోటీ తృతీయశక్తి వల్ల మన వైఖరి ఎట్లుండవలెను? దానిదారి చేరు, మనదారిచేరు. విభిన్న తత్వాలుగల వారిలో ఎవరిలోనూ పూర్తిగా కలియక వుండేది మన తృతీయశక్తి. ఏకతత్వంలోనేవుండే పెద్దరాజ్యాలలో దేనితోనూ పూర్తిగా కలియకవుండేదా తృతీయశక్తి. మన కూటమి ప్రయోజనం తృతీయ ప్రపంచానికెక్కువ. దాని ప్రయోజనం ఎరటి లోకానికెక్కువ. ఈ రెండు తృతీయాల కెట్టి సంబంధం వుండబోతుందో ముందుగాని తెలియదు.

——

# వారం...వారం...

(3 వ పేజీకొరవ)

కనీసం మొత్తం పార్టీని బలపరచుకోడానికై పూనుకుంటారు. ఏదైనా తప్పు తప్పే.

హరిజనులు; వెనకబడినవారు: "వీరికి కాంగ్రెస్ హయాంలో వుండిన వసతులు ఇప్పుడు లేవు. ఒక్కొక్కటీ పోతున్నవి. ఉద్యోగాలు, విద్యకై సౌకర్యాలు-అన్నిటిలోనూ కరుగే!" ఈ అరోపణను డి. యం. కె. వారు ఒప్పినా ఒప్పుకోరు. నిష్పక్షపరిశీలకులకే నిజం తెలియవలెను. ఐనా, హరిజనులు, వెనకబడిన తరగతుల విషయంలో శ్రద్ధవహించే కామరాజ్ పక్షాన్ని అభినందించక తప్పదు.

ఊరేగింపులు: "గాంధి జయంతినాడు తంజావూర్ జిల్లాలోని అండిపాలియం గ్రామంలో జరిగిన ఊరేగింపు మీద కుదూకినవారిపై చర్యతీసుకోవలెను." దూకినవారు డి. యం. కె. వారైతే చర్య కష్టం. ఇతరులైతే, ఇంతవరకు చర్య తీసుకోపోవడం నిరసింపదగినది. ఒకపార్టీ పవర్‌లోవుంటూ ఇంకొక పార్టీ గాంధి జయంతి వంటి ప్రదర్శనాలను సైతం శాంతంగా జరిపించుకోలేకపోతే ఇంకా ప్రజాస్వామిక మేమున్నది? వచ్చిపార్టీ పరిపాలన ఐపోలేదా?

కార్మికులు: "కార్మిక సంఘాలలో చీలికలు తెచ్చి తన పక్షం బావుటా విలాగాన్ని డి. యం. కె. పెంచుకుంటున్నది." కాంగ్రెస్ వారే దీనికి అంకురార్పణ చేశారు. ఐనప్పటికీ, కార్మిక సంఘాలను చీల్చడం మంచిదని అనలేము.

విద్యార్థులు: "జాతీయవాదులైన విద్యార్థులపై డి.ఎం.కె. విరుచుక పడుతున్నది. అన్నామలైలో జరిగింది అందరికీ తెలిసిందే. తిరునల్వేలిలో అదే జరిగింది. ఈ విధంగా విద్యార్థులపై దౌర్జన్యం జరిగితే కాంగ్రెస్ పార్టీ సహించి మౌనంగా వుండదు. చెన్నపురిలో విద్యార్థుల మెజారిటీ మా పక్షాన వున్నది." ఈ అరోపణను డి. ఎం. కె. తప్పించుకోజాలదు. విద్యార్థులపై జరిపే దౌర్జన్యం డి. ఎం. కె. పార్టీకి అపకారం చేస్తుంది.

దేశంలో మిగిలినచోట్ల, ఎన్నికలలోనూ సిండికేట్ కాంగ్రెస్ పార్టీని ఓడించేసినా, కామరాజ్ పార్టీ తమిళనాడులో ధైర్యంగా నిల్చివుండడం విశేషం.

. . .

డి. ఎం. కె. పార్టీమీద భారతీయ జనసంఘంకూడా ధ్వజమెత్తింది. చెన్నపురిలో బహిరంగసభలుపెట్టి ఆ పార్టీ నాయకులు తమిళనాడు ప్రభుత్వ విధానాలను ఖండించారు.

అరోపణ: "ఆర్థిక విధానం డి.ఎం.కె. వారికిలేదు. పార్లమెంట్‌లో ఆర్థిక విషయాలువస్తే, వీరి ప్రతినిధులు మౌనంగా వుంటారు లేదా గైర్‌హాజర్! భాష, కేంద్ర-రాష్ట్ర భేదాల విషయంలో గట్టిగా కేకలేస్తారు. ప్రాంతీయవాదం-సంకుచిత జాతివాదం వీరి వట్టుగొమ్మలు."

సమాధానం: "పేదలకోసమే మాకృషి. మామీద నిందవేసే ఈ పార్టీ సంపన్నులపక్షం. కమ్యూనిస్టు లేక మార్క్సిస్టు పార్టీ ఇటువంటి మాటలంటే కొంత సబబేమోగాని ఈ పార్టీయా పేదలపక్షాన మా పార్టీని ఆక్షేపించేది? బారా! కేంద్రం సాయం ఇవ్వనీ ఇవ్వకపోనీ మురికి పేటలను బాగుపరచే కార్యక్రమాలను మా ప్రభుత్వం చేస్తూనే పోతుంది."

. . .

ముస్లింలీగ్ సైతం డి.ఎం.కె. వారిపై విరుచుకపడింది. తిరుచినాపల్లి లీగ్‌సభలు అక్టోబరు 9 న జరిగినవి. అందులో నెజారిటీ డి. ఎం. కె. తో పొత్తు వదిలేసుకుందామన్నారు. పొద్దస్తమానం లీగ్‌మీద డి.ఎం.కె. వారు అన్యాయమైన అరోపణలుచేస్తూ పోతున్నారు- ఇది దుర్భరం-అని వారన్నారు.

బహిరంగసభలో ప్రసంగిస్తూ లీగ్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ అన్న మాటలు గమనింపదగినవి: "మాతో కలిమిడిపోతే లీగ్‌వారికే నష్టంఅని కరుణానిధి అన్నాడు. కాని లీగ్‌తో పొత్తుపోతే డి.ఎం.కె. ప్రభుత్వమే పోతుంది. పెత్తంవారుగా డి. ఎం. కె. పార్టీ ముస్లింలీగ్‌పట్ల ప్రవర్తిస్తున్నది. జిల్లాలన్నీ తిరిగి సంగతులు తెలుసుకుని తగినచర్య తీసుకుంటాము. కీ. శే. అణ్ణాదురై ఆదర్శాలకు డి.ఎం.కె. సమాధి గట్టింది."

. . .

కేంద్ర-రాష్ట్ర సంబంధాల విషయంలో కామరాజ్ విషయమై లోగడ కరుణానిధి చెప్పింది చాలవరకు నిజమనిపిస్తున్నది. ముఖ్యమంత్రులను పిలిచి రాష్ట్రాలపాలన పరిమితుల విషయంలో కేంద్రం ఆలోచించవలెనని కామరాజ్ కోరినాడు. ఇక ఆ విషయమై చర్చించేదిలేదని మన ప్రధాని అన్నమాటకు ఇది జవాబు కాబోలు!

ఢిల్లీ ముఖ్యమంత్రుల సభలో ఆదాయపు పన్ను విషయం చర్చకు వచ్చినపుడు, తమిళ-కేరళ వాదాలు కొంత భేదించినా, ఆఖరు మలుపులో ఏకమైనవి. వ్యవసాయ-పారిశ్రామిక తదితర ఆస్తులపై ఏకంగా ఆదాయపుపన్ను వేస్తే మంచిదేగాని దాని అమలు రాష్ట్రాలకే వుండవలెనని రెండూ వాదించినవి.

దీనికి కొంతవరకు కామరాజ్ ప్రకటన కారణం కావచ్చును.

. . .

ఇకపోతే ధరల విషమస్థితి కేంద్ర ప్రభుత్వపు విధానాలలోని లోపంవలన కలిగిందని కామరాజ్‌పార్టీ, జనసంఘం అరోపించగా, దానిని అంగీకరించకుండా ధరలను అదుపులో పెట్టేయత్నం జరుగుతుందని కేంద్రప్రభుత్వపార్టీ సిద్ధాంసభలలో చెప్పింది.

విచిత్రమేమంటే పారిశ్రామిక పెరుగుదల పైకి పోవలసింది క్రిందికివచ్చింది. ఎక్కడో వున్నదీలోపం. వారిని వీరూ, వీరిని వారూ దూషించుకోడం తప్ప అసలు కిటుకు ఎవరికీ తెలియడంలేదు. అమెరికా వంటి దేశంలోకూడా, అక్కడి ఘరానా పత్రికలు చదివినా, ఆ సీమలోని ఆర్థిక పండితులుకూడా ఇప్పటి విషమస్థితికి కారణాలేమిటని వాదోపవాదాలు చేసుకుంటూ తికమకపడిపోతున్నారు. ఇంక పది, పదిహేనేండ్లవరకు పరిస్థితి ఇంతేకాబోలు! ఎరటివారైతే ఒక్కమాటలో సమాధానం చెప్తారు: 'కాపిటలిజంలో ఎప్పటికైనా ఇంతే.' ఎరటిదేశాల్లో (మొన్న పోలాండ్‌లో) ఎందుకు వచ్చింది గొడవ? దానికొక కొండవీటి చాంతాడంత సమాధానంచెప్పి, ఎరటి విధానంలో దోషం లేదంటారు. ఎవరెన్ని చెప్పినా సామాన్యమానవులకు తృప్తి కలగడంలేదు.

——

## చిత్రజగత్

(9 వ పేజీ కొరవ)

యింకా దివరాలకూడా వుంటే తనలాంటి వారికికూడా వుపయుక్తంగా వుండేదని అన్నారు.

"ప్రకాశంగారు మొదట్లో నన్ను విమర్శించే వారట! ఆ విషయం నాకు తెలీదు. ఆయనే చెప్పారు మారుపేరుతో రాసేవాణ్ణ! నన్ను విమర్శించే వారు నాకెప్పుడూ సన్నిహితులే అన్నాను మీతో ఒకసారి. కాబట్టి ఆయనకూడా నాకు సన్నిహితుడేనన్న మాట!" అన్నారు నవ్వుతూ.

సుందర్లాల్ తనను ప్రకోపనాగకరమైన చిత్రాలు నిర్మించవలసిందిగా సూచించిన విషయాన్ని ప్రస్తావిస్తూ- "ఇంతకు ముందు నేను అలాంటి చిత్రాలుతీసి చేతులు కాల్చుకున్నాను. నాకన్నా ధనవంతుడు, అన్నివిధాల అర్హుడైన సుందర్లాల్‌గారు కూడా అలాంటి చిత్రాలుతీస్తే బాగుంటుంది. అంటే నేను తీయనని కాదు. తీస్తాను. అలాంటి చిత్రాలవల్ల నేనేదో ప్రజల్ని మరమ్మతు చేయగలనని కాదుకాని నా ఆత్మానందంకోసం, ఆత్మ తృప్తికోసం మంచి చిత్రాలు తీస్తాను." అన్నారు.

అప్పుడే బాబ్‌డోర్ షూటింగ్‌లోపాల్గొని వచ్చినవాగేశ్వరరావు బాగా అలసిపున్నారు. సంవత్సరంకూడా పెద్దదికాదు. అందుకే ఆయన పుపవ్యాసం కూడా నీరసంగానే వుంది. ——

# పల్లెల వార్తావళి

(5 వ పేజీకొరవ)

గుండిపోయాడట. నాగభూషణం కొంచెం ముందుకు పోయి వ్యామోషణ విషయం త్రివ్వకొకుండా ఏదో ఒకటి చెప్పేయమన్నాడట బి. డి. ఓ. గారు తిరుగా చెమ్మెత్త బోయాడట. నాగభూషణం బి. డి. ఓ. చెయ్యి పట్టుకొని మర్యాదగా మాట్లాడమన్నాడట. బి. డి. ఓ. ఒక దెబ్బ కొట్టాడట. దానిమీద తాను బి.డి.ఓ. ముఖం మీద బాదాడట. బి. డి. ఓ. కర్రీ వెనక్కు వాలినందున తాను ఆయన ఒకరిమీద ఒకరు పడ్డారట. ఇంతలో ఆఫీసులోని సిబ్బంది వచ్చి తనను తలా ఒకదెబ్బ కొట్టారట. మేనేజరు రెండు తన్నులు తన్నాడట. బి. డి. ఓ. రూళ్లకర్రతో తలమీద కొట్టాడట. ఇది నాగభూషణం చెప్పేమాటలు. వ్యామోషణ విషయం ఏదో ఒకటి తేల్చుకొని వద్దామని పోయాను; కొట్టేవుద్దేశ్యమే వుంటే కర్రో గిర్రో తీసుకెళ్ళి వుండేవాణ్ణి గదా అని అంటాడట నాగభూషణం.

అతను అంతకుముందు కలసుకొని వ్యామోషణ విషయం అడిగాడుకాని, నాకు అతను గుర్తులేదు. రావడం రావడం దెబ్బవేశాడు. నాకు అనుమానమేలేక - అని బి. డి. ఓ. శ్రీ మాల్యాద్రి మాతోఅన్నాడు.

కొట్టినప్పుడు బి.డి.ఓ. -నాగభూషణం తప్ప ఇంకెవ్వరూ లేరు కాబట్టి, మూడవ వారి వృత్తాంతం తెలిసికొనే అవకాశంలేదు.

నాగభూషణం సామ్యుడని, దుడుకు పడేవాడుకాడని ప్రతి ఒక్కరూ అంటారు. సమితి ప్రెసిడెంటు శ్రీ కృష్ణారెడ్డి అదే మాటన్నారు. బి. డి. ఓ. శ్రీ మాల్యాద్రి కూడా ఆ విధంగానేఅంటూ, ఈ సంఘటన తర్వాత పోలీస్ స్టేషనుకుపోతే అక్కడుండిన నాగభూషణం చాల మర్యాదగా ప్రవర్తించాడన్నాడు. అతనితో పరిచయమున్న ప్రతిఒక్కరూ అటువంటి సదభిప్రాయమే వెలిబుచ్చారు. మరి, ఈ దుడుకుతనమేమిటి? ఈదుర్మార్గమేమిటి? ఈ గుండెలు తీసిన వ్యవహారమేమిటి? వేలాదిశేషం, దురదృష్టం అనతోతగిన స్వల్పవిషయంగా దీన్ని పరిగణించగలమా?

నాగభూషణం పోలీస్ కస్టడీలో, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

### కలెక్టరు కార్యక్రమం

నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ వీరరాఘవన్ అక్టోబరు కార్యక్రమం—

21 కర్నూలు నుండి నెల్లూరు రాక; 23 నెల్లూరు; 24, 25, 26 కర్నూలు-హైదరాబాదు; 27 నెల్లూరు చేరిక; 28, 29, 30 నెల్లూరు; నవంబరు 2, 3 తేదులు నెల్లూరు.

### వాకాడు సంస్థలకు ఉజ్జ్వల భవిష్యత్తు

గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ కమలా మనోహరరావు మొన్న 15 తేదీ వాకాడు, విద్యానగర్ సంస్థలను సందర్శించారు. కోటసమితి కార్యక్రమాలకు విచ్చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని, డైరెక్టరుగారు ఈ సంస్థలనుకూడా చూదారు. సంస్థలన్నీ చూచివచ్చిన తర్వాత సభ జరిగింది. శ్రీ పద్మనాభరెడ్డి స్వాగతం చెప్పారు.

కమలా మనోహరరావుగారు మాట్లాడుతూ పన్నెండు సంవత్సరాల క్రితం చూచినప్పటికి ఇప్పటికి సంస్థల అభివృద్ధి అద్భుతం అన్నారు. ఈ సంస్థలు జిల్లా, రాష్ట్రస్థాయిలను దాటి, దేశస్థాయికి పోయి వుండినవనీ; బాలకృష్ణారెడ్డి, జనార్దనరెడ్డి గారల ప్రపంచ పర్యటనతో, వీటికి విశ్వస్థాయి లభించే అవకాశంకూడా వుండవచ్చు నన్నారు. రెండువేల మందికి పైగా గల అసంఖ్యాకమైన ఈ సంస్థలను ఇంత క్రమశిక్షణతో, క్రమపద్ధతితో నిర్వహించడం సామాన్యమైన విషయం కాదని, ఇటువంటి పెద్దసంస్థలు దేశం నాలుగుమూలల నాలుగుంటే చాలునని వెలిబుచ్చూ, వాకాడుసంస్థలకు మహోజ్జ్వల భవిష్యత్తుకలదనే ఆకాంక్షను వ్యక్తంచేశారు. మరొకసారి వచ్చి సంస్థలన్నీ తీరి చూడాలని వుందని, గిరిజన సంక్షేమ మంత్రినికూడా తీసికొనివచ్చి ఈ సంస్థలను చూపాలనే వుద్దేశ్య ముందని చెప్పారు. బాలకృష్ణారెడ్డి-జనార్దనరెడ్డి గారలు లేకపోయినా, సంస్థలను లోటు లేకుండా నిర్వహిస్తున్నందుకు పద్మనాభరెడ్డిని అభినందించారు.

అభయన జిల్లా సంక్షేమ శాఖాధికారి రామకోటయ్యగారుకూడా మాట్లాడారు.

—ఒ. వి.

### చిత్తలూరు లబోదిబో

లోకల్ ఫండ్ ఆస్పత్రిలో ఎ. ఎన్. ఎం.గా పనిచేస్తున్న కుమారి విమలమ్మ తన పేషెంట్ల వగైరా విషయాల్లో పొదలకూరు సమితి గుమాస్తాతో తన అనుభవాలను గూర్చి వ్రాస్తూ లబోదిబోమంటున్నది. 'నా కన్నీళ్ళతో వాళ్ళకాళ్ళు కడిగినా కనికరం రాలేదు' అని ఆమె విలపిస్తుంది. ఆమె వ్రాసిందంతా చదివితే అయ్యో అనిపిస్తుంది. పొదలకూరు సమితి ఆఫీసు ఇంత విచ్చలవిడిగా వుందా అనిపిస్తుంది.

ఈమె ఆర్తనాదం సమితి ప్రెసిడెంటు, బి. డి. ఓ. లకు వినిపిస్తే; వాళ్లు తగినచర్య తీసుకుంటే సంతోషిస్తాము.

### చౌకచర్ల ప్రారంభోత్సవం

అప్పర్ ప్రయివేటు స్కూలుకు కోవూరు సమితి ప్రెసిడెంటు శ్రీ కాటంరెడ్డి వెంకటరామరెడ్డి 14 తేదీ ప్రారంభోత్సవం జరిపారు. అనతికాలంలో పాఠశాలను నెలకొల్పుతున్న సర్పంచ్-సమితి ఉపాధ్యక్షుడు శ్రీ మలిరెడ్డి కృష్ణప్రసాద్‌ను వెంకటరామరెడ్డి అభినందించారు. కృష్ణప్రసాద్ గ్రామావసరాలను నివేదిస్తూ; ప్యానింజరు షెడ్డు, కుటుంబనియంత్రణ ఉపకేంద్రం, చౌకచర్లనుండి పల్లిపాళెంకు రోడ్డు కావాలని కోరారు.

హెడ్మాస్టరు శ్రీ వి. శంకరయ్య స్వాగతం పలికారు. శ్రీ నాగనూరి శ్రీరాములు శ్రేష్ఠి స్కూలుకు ఒక ట్రైంపీస్ దానం చేశారు.

—ఒ. వి.

### జయంపు యువకులు

యువకులంతాచేరి సాంస్కృతిక సంఘాన్ని స్థాపించారట. ప్రతి సభ్యుడు సంఘానికి ఒక పత్రిక తెప్పించిస్తున్నాడట ప్రెండ్లీ లైబ్రెరీకూడా మొదలుపెడుతున్నారట. క్రీడలకుకూడా ఏర్పాట్లు జరుగుతున్నాయట. కార్యవర్గాన్ని ఎన్నుకున్నారట. 'ప్రెసిడెంట్' శ్రీ సిహెచ్. కృష్ణ బి. ఎస్‌సి. వ్రాస్తున్నారు.

వీరి వుత్సాహాన్ని ప్రశంసిస్తూ, దాన్ని చివరివరకు నిలుపుకోమని కోరుతున్నాము.

' ' '

ఈ సొసైటీ వాళ్ళే ఆ హైస్కూలును గూర్చి వ్రాస్తున్నారు: సోషల్ స్టడీస్, ఇంగ్లీషు టీచరు మూడుమాసాలనుండి లేరు. విద్యార్థులకు సరిపోయే గదులు లేవు. వాన వస్తే స్కూలుకు శలవు! జి. ప. నైనా ఏదైనా సహాయం చేయమంటారు వాళ్లు.

—

# రైతులోకం

(4 వ పేజీకొరవ)

కూడా మారే అవకాశముంటుంది. అధునాతన దృష్టి, శాస్త్రీయవిజ్ఞాన, వుత్సాహం కల్గింది, బూజుపట్టిన మన వ్యవసాయ రంగం కొత్త నవీన మ ర్యాదకు దోహదమిస్తుంది. అయితే మన రైతాంగంలో ఎంత మంది దేశం దాటి పొగలిగిన వారున్నారు!

ఇతరదేశాల్లోకంటే, అమెరికాలోనే వ్యవసాయరంగాన్ని కొంతైనా ప్రత్యక్షంగా చూడడం జరిగింది. అన్నిటి సంగతి ఎట్లున్నా, వ్యవసాయానికి సంబంధించి అమెరికా పురోభివృద్ధి, అధునీకరణ మనల్ని మంత్రముగ్ధుల్నిచేస్తుంది. నేను అమెరికాలో చూచిన విషయాలను, నన్ను ఆకర్షించిన అంశాలను స్థూలంగా వివరిస్తాను.

నేను చికాగో పారిశ్రామిక సైన్స్ మ్యూజియమ్ చూదాను. చాల ఆకర్షణీయంగా, విజ్ఞానాత్మకంగా వుండినది. ఇంటర్నేషనల్ హార్వెస్టర్ కంపెనీవాళ్లు ప్రదర్శించిన ఒక యాంత్రిక వ్యవసాయ క్షేత్రమునూ చూదాను. అందులోని భూములు, భవనాలు తదితర వసతులు నన్నెంతగానో ఆకర్షించినవి. ఆ ప్రదర్శనంలోనే 20 వ శతాబ్దపు ఆఖరుకు ప్రపంచ జనాభాకు ఆహారం అందించలేని పరిస్థితులను విశదీకరించే విభాగంకూడా చూడతగినట్లుంది.

అక్కడనుండి విస్కాన్సిన్‌కు 270 మైళ్లు కారుప్రయాణంచేశాము. విస్కాన్సిన్ విశ్వవిద్యాలయం అమెరికాలో విఖ్యాతమైంది. విశ్వవిద్యాలయంలోవున్న పెద్ద కోళ్లఫారంను చూచాను. కోళ్ళకు ఆహారం నీరు యాంత్రికంగానే జరుగుతున్నది. తిరుగుప్రయాణంలో ఒకచిన్న వ్యవసాయ క్షేత్రాన్ని చూదాను. చిన్నదంటే, 300 ఎకరాల విస్తీర్ణంగల కమతం అది! ఆ ఆవరణంలోనే డెయిరీ (పాడి)ఫారంకూడా వుండినది. ఆ క్షేత్రానికి చుట్టు కంచె; అందులో అన్ని ఆధునిక వసతులతో కూడిన నివాస భవనం. ఈ 300 ఎకరాల సేద్యము, ఆ పాడి పరిశ్రమను ఒకే ఒక వ్యక్తి నిర్వహిస్తుంది నాడంటే, మీకు ఆశ్చర్యం కలుగుతుంది. అమెరికాలో ప్రతిపనీ యాంత్రికంగా జరిగిపోతుంది. ఆ విధంగా జరగక తప్పదు. అక్కడ మనుషులకు కరువు; వేతనాలు విపరీతం. కూలివాడికి గంటకు ఎనిమిది డాలర్లు ఇవ్వవలసి వుంటుంది. అందువల్లనే విత్తడంమొదలు, పంట ధాన్యాగారం చేరేవరకు అంతా యంత్రాలే చేస్తాయి. పశువులకు నీళ్లపెట్టేది మొదలు, పేడ దిబ్బకుచేరేవరకు; పాలు పితకడం మొదలు మార్కెట్‌కు పంపేవరకు అంతా యాంత్రికంగానే జరిగిపోతుంది. కూలీల బెడదలేదు; మనుషులు దొరకలేదని పని నిలిచిపోయే ప్రశ్నలేదు.

అమెరికాలో అంతా మెట్టసేద్యమే. రెండు పైర్లు పెడతారు; ఒకటి మొక్కజొన్న, రెండోది సోయాబీన్స్. పరిస్థితులను బట్టి, అవసరాన్నిబట్టి పంటలమార్పిడి జరుగుతుంది. వాతావరణం అనుకూలంగా వుంటుందికాబట్టి, నీటితో అవసరంలేకుండా, వర్షాధారంగానే పుష్కలంగా పండుతాయి. పైన పేర్కొన్న క్షేత్రానికి నేను పోయినప్పుడు మొక్కజొన్న కోత జరుగుతుండినది. యంత్రమే కంకులనుకోసి ఒక ట్రక్కులో పడవేస్తుండినది. ఆ ట్రక్కు ఆ కంకులను ఇంకోచోటుకు తీసుకపోతుండినది; అక్కడ నూరిపిడి జరిగి గింజలు, చెత్త వేరుచేయబడుతుండినవి. దుక్కి, విత్తుట, ఎరువులు వేయుట, మందు చల్లుట, కోత, నూరిపిడి; ఆఖరుకు గిడ్డంగికి చేర్చడంకూడా అంతా యాంత్రికమే. అక్కడ వ్యవసాయానికున్న ప్రోత్సాహాలుకూడా అద్భుతంగా వుంటుంది. పంటల బీమా వుంది. రైతుకు ఏమి కావలసివున్నా; అవి విత్తనాలుకాని, ఎరువులుకాని, మందులుకాని, మిషనరీకాని, అప్పులుకాని; ఫోనుచేస్తేచాలు, రైతు గుమ్మంముందు నిమిషంలో వాలుతాయి. అంత సౌకర్యం, అంత సహాయం. అమెరికాలో సేద్యం చేరగలుతిని చెయ్యికడుక్కున్నట్లుంటుంది. అమెరికా రైతు తనకుచాలిన ఆహారాన్ని వుత్పత్తిచేయడమే కాకుండా, ఇంకా 25 మందికి చాలినంత పండించగలుగుతున్నాడు.

ఆ క్షేత్రంలోని పాడికేంద్రంలో 50 జర్సీ ఆవులుండినవి. పాపం ఆబోతులేదు. కృత్రిమ సంయోగ్యశ్రేణి తరహ్యాం. అక్కడ ప్రతి ఆవు పాలుకు వెయ్యిడాలర్ల పాల నిస్తుందట. ఒక్కొక్క ఆవువల్ల సంవత్సరానికి 600 డాలర్ల (రూ 4500 లు) నికర రాదాయం వుంటుందట. అక్కడి పశుశాలలే మానవ వాసయోగ్యంగావున్నాయి. అంత చక్కగా, అంత శుభ్రంగావున్నాయి. ప్రతిఆవు మూతికద్ద టకారాలాంటి పాత్ర ఒకటి వుంటుంది. దానికి ఆహారము, నీటి పైపులు వేరువేరుగా బిగించివుంటాయి. పశువు ఆ పాత్రలో మూతిపెడితేచాలు, ఆ తాకిడికి నీరు కావాలంటే నీరు, మేత కావాలంటే మేత ఆటోమేటిక్‌గా వస్తాయి. మూతి తీసేస్తే వాటంతటవి నిల్చిపోతవి. ఈ సౌకర్యాన్ని నేను ప్రత్యక్షంగా చూదాను. మన దేశంలో మనముంకంటే ఆ మెరికాలో పశువులే తెలివిగలదిగా వున్నట్లున్నాయే అనిపించింది. వాటిభోగం చూస్తే మనకంటే అక్కడి పశువులే అదృష్టంగా వున్నాయే అనిపించింది.

పశువుల మూత్రము, పేడ శుభ్రం చేయడానికి కన్వేయరు బెల్టుపద్ధతి అమర్చబడివుంది. మీటనొక్కితే పేడ మూత్రము ఒకచోటులోకి పోతాయి. అక్కడనుండి అవి పొలానికి చేరవేయబడతాయి. పాలు యంత్రాలతో పిండబడి, పెద్ద స్టెయిన్‌లెస్ స్టీలు బుంగలకు నింపబడుతాయి. అక్కడే పాశ్చరైజ్ చేయబడి, వెన్నతీయబడి హోటళ్లకు సరఫరా చేయబడుతాయి.

అమెరికావ్యవసాయరంగంలో కంప్యూటర్లవాడకం ఒకవిశేషం. వాటిని 'డిజిటల్' కంప్యూటర్స్ అంటారు. వాతావరణ పరిస్థితులను తెలిసికోడానికి, మర్తాలు లెక్కకట్టేందుకు, పైరకు ఎంతనీరు అవసరమో నిర్ణయించుటకు, పశువులు- కోళ్లు- విత్తనములు ఎన్నికచేయుట వగైరా అనేక పనులకు ఈ కంప్యూటర్లు వుపయోగింపబడుతున్నాయి.

అమెరికా ఎన్నో పదార్థాలను ఎగుమతి చేయడంద్వారా సంపన్నమైనా, ఎంతో అభివృద్ధి చెందినా; ఎన్నో పదార్థాలను దిగుమతి చేసుకుంటున్నది పోలెండు నుండి హాం, ఇటలీనుండి లెమన్‌జ్యూస్, నైజీరియా నుండి కోకో, బ్రెజిల్‌నుండి కాఫీ, ఇకోడార్‌నుండి అరటిపండ్లు, పార్మోజా బాదము, ప్రపంచంలోని అన్నిదేశాలనుండి సీపుడ్స్-అమెరికా దిగుమతి చేసుకుంటున్నది.

అమెరికాలో వ్యవసాయం యాంత్రికమైనందువల్లనే అంత ఎక్కువగా పండించగలగుతున్నది; వ్యవసాయంమీద ఒత్తిడి తగ్గి, పరిశ్రమలు అభివృద్ధి చెందినందువల్లనే భాగ్యవంతమైంది. శ్రమపడేవాలు, ప్రోత్సాహాన్నిచ్చే ప్రభుత్వము అక్కడ వున్నారు. భారతదేశమూ అంతటి పురోభివృద్ధికి వచ్చే శుభదినం కోసం నిరీక్షిద్దాం; అందుకు నిర్విరామంగా కృషిచేద్దాం.

జై కిసాన్!

—

# ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీకొరవ)

చిత్రాన్ని నిర్మిస్తున్నాడని విన్నాను. అది ఎంతవరకు నిజం? ఆ చిత్రానికి పేరేమిపెట్టారు?

జ: చిత్రానికి పేరు పెట్టలేదు. షూటింగ్ కూడా ప్రారంభంకాలేదు.

**వి. వెంకటసూర్యప్రకాశరావు**
**కనిగిరి**

ప్ర: ప్రేమనగర్ నిర్మాత డి. రామానాయుడు మొదట సినిరంగంలో రాముడు భీముడు చిత్రంలో రామారావును హీరోగా యెన్నుకొని యిప్పుడు రామారావును వదలి నాగేశ్వరరావును ప్రేమనగర్‌లో హీరోగా ఎన్నుకొనుటలోని రహస్యం యేమిటి?

జ: సుఖంగా వ్యాపారం చేసుకోదల్చుకున్నాడు కాబట్టి.

—


### మంచి మాగాణి విక్రయము

నెల్లూరు టిబ్-2 లోని చింతారెడ్డిపాళెం డొంకలో పేదదొరువుకు తూర్పున శ్రీ కోటిపల వెంకట్రామరెడ్డిగారి పొలములో మూడు ఎకరముల భూమి విక్రయించబడును. మంచి పొరకలు, రెండు పంటలు పుష్కలంగా పండును. పెట్టుపొయింటుకుకూడా వసతికలదు.

కె. వి. రమణారెడ్డి,
వివరములకు
శ్రీ కె. రామలింగారెడ్డిగారు,
రిటైర్డు హెడ్‌మాస్టరు.
గాంధీనగరు — నెల్లూరు.
17-10-71


### నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో
**O. S. 8 of 71**

పొనకళ్ళ వెంకటేశ్వర్లు —వాది.
తోటపల్లి కేశవులునాయుడు —ప్రతివాది.

పై దావాలో ప్రతివాదికి నోటీసునిమిత్తం 25-10-71 తేదీకి వాయిదా వేయబడి వున్నది. ఆ రోజు పగలు 10 గంటలకు పై కోర్టువారియెదుట హాజరయి తన ఆక్షేపణ తెలుపుకోనియెడల అతని పరోక్షమున తీర్మానించబడును.

—మోచెర్ల రామకృష్ణయ్య.
వాది అడ్వొకేటు.

### నంద్యాల ప్రి॥డి॥ము॥ కోర్టులో
**O. S. 249 of 70 E. P. 81 of 71**

నయ్యుడు అబ్దుల్లాసాబు, లింగాపురం —వాది.
వుమ్మడి చిన్నమహానందిరెడ్డి, లింగాపురం- —ప్రతివాది.

ప్రతివాదితాలూకు లింగాపురంగ్రామం పొలంలోని: (1) స. నెం. 672 పైయ 1-50 ట్లు, (2) స. నెం. 599/1 పైకి య 1-10 ట్లు (3) స. నెం. 599/2 పైకి య 1-80 ట్లు రాసిన యీ భూములను పైకోర్టువారివల్ల పై కోర్టు యెదుట 8-12-71 తేది ఉదయం 11 గంటల నుండి యాలం వేయబడును. సవాలుదార్లు హాజరయి సవాలుచేయవచ్చును. వివరములు ముందుగా వాది అడ్వకేటుగారివల్ల తెలుసుకొనవచ్చును.

—ఇసుకపల్లె గురుమూర్తయ్య,
వాది అడ్వకేటు.

### కందుకూరు డి॥ ము॥ కోర్టులో
**I. A. No. 584 of 1969**

అసలు నెం. 120/69

వంగులూరి కోటిలింగం వగైరా —పిటీషనర్లు (వాదుల).
మందాల అంజిరిషయ్య వగైరా —రెస్పాండెంట్లు (ప్రతివాదులు)

జనరల్ నోటీసు: పైనెంబరున (వాద్లు) పిటిషనర్లు, (ప్రతివాదులు) రెస్పాండెంట్లు పైన గ్రామస్థులందరితరపున షెడ్యూలు వాగులా కుంటకు దావావేయుటకు పర్మిషన్ పిటిషను దాఖలుచేసినందుకు వంగులూరివారిపాళెం జరుగుమల్లి చింతలపాళెం పాలేటిపాడు గ్రామస్థులందరికి తెలియగలందులకుగాను జమీనా రైతు పేపరులో పబ్లిషు చేయుటకుగాను 25-10-71 తేదీకి వాయిదా వేసియున్నారుగనుక మీరుగల ఆక్షేపణలున్నయెడల పైతేదీన ఉదయం 10 గంటలకు కోర్టువద్ద హాజరయి తెలుపుకోవలసినదిగాకోరుతూ ఈ నోటీసు యివ్వడమైనది.

—పి. వి. బి. కృష్ణమూర్తి.
(వాదులు) పిటీషనర్ల అడ్వకేటు.


### జమీన్‌రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 15-00 |
| 6 మాసములకు | రు. 8-00 |
| విడిప్రతి | రు. 0-30 |

# నారద వీణ

● ఆదిశేషారెడ్డి

## వెంకటేశ్వర సుప్రభాతం వ్రాసిందెవరు?– పంచరాత్ర ఆగమాన్ని అనువదించిన ఒక యింగ్లీషు పండితుడు– ఎమర్సన్ వ్రాసిన బ్రహ్మగీతాలు– ఆర్. కే. నారాయణ రామాయణ రచన.

వెంకటేశ్వర సుప్రభాతాన్ని వ్రాసిన కవి యెవరో తెలియదని యిటీవల యిండియన్ ఎక్స్‌ప్రెస్ తన సంపాదకీయ వ్యాసంలో వ్రాసింది. దానికి సమాధానంగా, కవి పేరు తెలియజేస్తూ ఒక పాఠకుడు వ్రాసిన లేఖకూడా అదే పత్రికలో వెలువడింది. శరన్స్ జర్నల్ వ్రాసినదాన్ని ఉదహరిస్తూ, ఆ లేఖను వ్రాసిన పాఠకుడు, సుప్రభాతం వ్రాసిన కవి "ప్రతివాది భయంకర అన్నంగర్" అని తెలియజేశాడు. వైష్ణవ సిద్ధాంతంలో మహాపురుషుడుగా గౌరవింపబడే వేదాంత దేశికులకు యీ కవి సమకాలికుడనికూడా తెలియజేశాడు.

నిరంతరం, భక్తులను తన్మయత్వంలో ముంచెత్తే సుప్రభాతం కవి చాలామందికి తెలియకపోవడం విచారించదగ్గ విషయమే. ఏ కొద్దిమంది పండితులకో తప్ప, మిగతా ప్రజా బాహుళ్యానికి యీ కవి పేరు తెలియదనే చెప్పవలసి వుంటుంది. సుప్రభాత శ్లోకాల్లో యీ కవి ప్రసక్తి కనపడదు "శ్రీమత్సుందర జామాతృముని మానస వాసినే" అని ఒక శ్లోకంలో వుంది. యీ సుందర జామాతృ ముని మణవాళ మహాముని. మణవాళ మహాముని మనస్సులో వసించేవాడును, అంటే వెంకటేశ్వరస్వామి మణవాళముని మనస్సులో వుంటున్నాడని దీనర్థం కాని, ప్రతివాది భయంకర అన్నంగర్ అనే మాట లేదు. వైష్ణవపండితులు మాత్రం, ప్రతివాది భయంకర అన్నంగర్ మణవాళ మహామునికి శిష్యుడని చెపుతున్నారు ఇదికూడా, వైష్ణవసాంప్రదాయంలో ప్రతివాది భయంకర అన్నంగర్ సుప్రభాతాన్ని వ్రాశాడని చెప్పడం పారంపర్యంగా వచ్చే మాటేగాని, తగిన ఆధారాలు గ్రంథస్థంగా లేవనే వారు చెపుతున్నారు. దీనిబట్టి, సుప్రభాతాన్ని వ్రాసిన మహాకవి ప్రతివాది భయంకర అన్నంగర్ అని పారంపర్యంగా అనుకోవడమేగాని సరియైన ఆధారాలు లేవనే అనుకోవలసి వస్తుంది.

సహృదయులైన వైష్ణవ పండితులు యీ విషయాన్ని గురించి పరిశీలించి, భక్తుడు వెంకటేశ్వర సుప్రభాతాన్ని వ్రాసింది, అన్నంగరులా, శేషమరెవరయినా బ్రాహ్మణా, అని చెప్పడం యింకయినా అవసరం. భక్తి సాహిత్యానికి యెంతో సేవ చేసిన వారెంతో, మహాపురుషులైన అటువంటి భక్తుల హృదయాల్లో ప్రతిష్ఠించిన వారవుతారు.

★ ★ ★

ఇంగ్లీషువాళ్ళు మన దేశంలో వివిధ రంగాల్లో పరిశోధించి, మన జాతియొకరు, సంస్కృతికి అపారంగా తోడ్పడ్డారు. ఒక చరిత్ర, వైదిక, ఆధ్యాత్మిక, సాహిత్య, సాంఘిక, రాజకీయ రంగాల్లో వాళ్ళు చేసిన సేవ మరపురానట్టిది. మన గొప్పతనాన్ని, మనకు ఇంగ్లీషువాళ్ళే చెప్పారంటే, ఇది అతిశయోక్తి గాదేమో! దీనికి సహృదయులైన పాఠకులు బాధపడరనికూడా అనుకొంటాను.

మాక్సుముల్లర్, మోనియర్ విలియమ్స్, బ్రౌన్, మెకంజీ, మాక్‌డొనాల్డ్, కాల్డ్‌వెల్ మొదలైన మహాపురుషులను మనం మరచి పోగలమా?

యోగశాస్త్రాన్ని బాగా అధ్యయనంచేసి, సాధన చేసిన వుడ్రాఫ్ అనే ఒక యింగ్లీషాయన కలకత్తా హైకోర్టు జడ్జీగా వుంటూనే, కుండలినీ శక్తిమీద "సర్పెంట్ పవర్" అనే ఉద్గ్రంథాన్ని వ్రాసేశాడు ఇంగ్లీషులో. కుండలినీశక్తి అంటే మనకు తెలియదుగాని, ఆయన వ్రాసిన తర్వాత, చాలామంది మేధావులు, పండితులు చదివారా గ్రంథాన్ని.

పోయినసారి నెల్లూరికి ఒక అమెరికా పండితుడు వచ్చి వేదమునకు సంబంధించిన స్వరమును, వుడ్రాఫ్ అను టేపురికార్డు చేసుకొని వెళ్లాడు. ఇట్లా వుంటుంది విదేశీయుల అభిరుచి మన వాఙ్మయాన్ని గురించి! మన సంస్కృతిపట్ల వాళ్ళకుండే గౌరవాభిమానాలు చూస్తే ఆశ్చర్యమేస్తుంది.

ఇంతకూ చెప్పొచ్చిందేమిటంటే, ఇటీవల ఒక ఆంగ్లపండితుడు డాక్టర్ డేనియల్ స్మిత్ అనే ఆయన వైష్ణవ ఐకనాగ్రఫీ అంటే వైష్ణవ సిద్ధాంతంలోని ప్రతిమావిద్య శాస్త్రాన్ని ఇంగ్లీషులోనికి తర్జుమాచేశాడు. ఇది పంచరాత్ర ఆగమంలోనిది. దేశంలోని రకరకాల సంస్కృత గ్రంథాలు ఇంగ్లీషులోకి అనువాదం కావలసివుండగా, స్మిత్ గార్ని యీ పంచరాత్ర ఆగమం ఆకర్షించినట్టుంది. దీనిలో, దేవాలయ నిర్మాణం, పూజావిధులు, విగ్రహాల ప్రతిష్ఠ మొదలైనవి వుంటాయి. ఉద్దండులైన వైష్ణవ పండితులకే అర్థం కావలసిన యీ శాస్త్రం డర్శన స్మిత్ గారికి కరతలామలకమయినట్టుంది. దేశంలోని యెన్నెన్ని ప్రతులను అధ్యయనం చేశాడోమ!

పంచరాత్రాగమాన్ని అనువదించి, భారతీయ పూజావిధులమీద శక్తి ప్రపత్తులను చాటుకొన్న డేనియల్ స్మిత్ యెంతయినా అభినందనీయుడు. వీరివల్ల యీ శాస్త్ర ప్రాముఖ్యత ప్రపంచానికంతా తెలిసి పోతుందనడంలో సందేహంలేదు.

★ ★ ★

అమెరికా మహాకవి ఎమర్సన్‌కి యెప్పుడూ ఏదో విధమైన మనోవ్యథ వుండేదట! వేదాంత సంబంధమైన అనేక విషయాలను పరిష్కరించుకోలేక ఎమర్సన్ ఆత్మశాంతిని కోల్పోయేవాడట. అందువల్ల ఆయన ఇంగ్లండుకువచ్చి కార్లయిల్ పండితుణ్ణి పదేపదే కలుసుకొని అనేక విషయాలు చర్చించేవాడు. ఒకనాటి చర్చలో కార్లయిల్ ఎమర్సన్‌కి భగవద్గీతను యిచ్చి దాని గొప్పతనాన్ని, విశిష్టతను చెప్పాడట. భగవద్గీతే తన జీవితంలో శాంతిని ప్రసాదించినదని, తనకూడా చదివి ఆత్మశాంతిని పొందాలని కార్లయిల్ చెప్పాడట ఎమర్సన్‌కి.

మొదట, పదిహేడునందలా యెనభై అయిదో సంవత్సరంలో, చార్లెస్ విల్కిన్సు అనే పండితుడు సంస్కృతాన్నుండి ఇంగ్లీషులోకి అనువదించాడు ఆ భగవద్గీతను తర్వాతనే యితర యూరోపియన్ భాషల్లోకి భగవద్గీత అనువాదం చేయబడింది

ఆ భగవద్గీతను చదివి ఎమర్సన్ ఉత్తేజితుడయ్యాడు. జీవితంలో భగవత్సంబంధమైన సత్యం తనకు గోచరమయిందని ఎమర్సన్ వ్రాసుకొన్నాడు. పాశ్చాత్య నాగరికత, సంస్కృతి తనకు ఊరట కలుగజేయలేనప్పుడు, భగవద్గీతే తనకు సత్యాన్ని చెప్పిందని ఆ మహాకవి ఆధ్యాత్మికానందంలో మునిగిపోయాడు.

భారతీయ ఋషులు ఏ బ్రహ్మాన్ని గురించి వుపనిషత్తులు చెప్పారో, ఆ బ్రహ్మాన్ని గురించి ఎమర్సన్ నాలుగ గీతాలు వ్రాశాడు వాటికే ఎమర్సన్ బ్రహ్మగీతాలని పేరు. వాటిలోని ఆధ్యాత్మిక తత్వాన్ని వివేకానంద శిష్యుడు, అభేదానందస్వామి పాశ్చాత్య ప్రజలకు వివరించి చెప్పినాడు. ఎమర్సన్ మహాకవి, భగవద్గీతకు ఒక భాష్యకారుడు. అది మన అదృష్టం!

★ ★ ★

ఆర్. కే. నారాయణ్ విశ్వవిఖ్యాత నవలా రచయిత. విదేశాలలో ఆయనకున్న పేరు ప్రఖ్యాతులు తిరుగులేనట్టివి ఆయన వ్రాసిన ఆంగ్ల నవలలు చదివేవారికి అలవాటు పడ్డవారికి ఇంగ్లీషుభాషలో క్రొత్త మాటలంటూ కనపడవు ఆయన శైలి మనోజ్ఞంగా వుంటుంది.

సాంఘిక, రాజకీయాది నవలలు రచిస్తున్న నారాయణ్ యిప్పుడు, తమిళ కంబరామాయణాన్ని ఆధారంచేసుకొని ఆంగ్లంలో రామాయణాన్ని వ్రాస్తున్నారు. అమెరికాలో తనకున్న రామభక్తులైన స్నేహితుల ప్రోత్సాహంవల్లనే యీ రచన నకుపక్రమించానని ఆర్. కే. నారాయణ గారు చెప్పుకున్నారు. అంటే అమెరికాలో, తదితర పాశ్చాత్యదేశాల్లో, రామభక్తులు, కృష్ణభక్తులు యెక్కువయిపోయి రామాయణ, భాగవతాలను కావాలని వ్రాయించుకొని ముద్రించుకొంటున్నారన్నమాట! ఆర్. కే. నారాయణ మహారచయిత ఆయన వ్రాస్తున్న రామాయణగాథ చాలా రమణీయంగావుండి, విదేశీయ పాఠకులను రంజింపజేస్తుంది.

రాజాజీ వ్రాసిన ఆంగ్ల రామాయణం, మహోదాత్తంగావుండి, ప్రపంచకీర్తిని గడించినది. రాజాజీ రామాయణంగా అది ప్రసిద్ధి పొందింది. ఇక, ఆర్. కే. నారాయణ వ్రాసే రామాయణం, నారాయణ్ రామాయణంగా చరిత్రలో స్థానం సంపాదించుకొంటుంది. తొందరగా వెలువడేదానికి, నారాయణ్, ఆయన పబ్లిషర్సు కృషిచేస్తున్నారట. రామాయణాన్ని ప్రేమించేవారంతా యీ రామాయణం కొరకు యెదురుచూస్తున్నారిప్పుడు.

---

PHONE: 444

**JUST ARRIVED!**

**Tata's CORDEL**

**Permanent Press Bush Shirts**

**And**

**Minor Bush Shirts.**

**CITY DRESS HOME**

TEXTILERS & TAILORS.

TRUNK ROAD — NELLORE.

---

## హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ కొరవ)

నరసింహారావుగారి మంత్రివర్గ నిర్మాణ పద్ధతి, ఢిల్లీలో కాంగ్రెసు అగ్రనాయకుల ధోరణి, ప్రదేశ కాంగ్రెసు సంఘం పునర్నిర్మాణం– ఇవన్నీ బ్రహ్మానందరెడ్డి వర్గంలో తీవ్రమైన అసంతృప్తిని కలిగించాయనడంలో సందేహంలేదు. వీరిలో అసంతృప్తి ఆగ్రహం బలపడుతున్నాయి. తమ రాజకీయ ప్రాబల్య పరిరక్షణకు ఏమైనా చేయాలనే అభిలాష వారిలో రోజురోజుకు పాదుకొనిపోతున్నది. బహిరంగంగా బ్రహ్మానంద రెడ్డిగారు తమ అనుచర వర్గాన్ని నిగ్రహం చూపవలసిందిగా కోరుతున్నారు. కాని వారుమాత్రం నిగ్రహించగల్గుతారా? ఏమైనా వచ్చే ఎన్నికలవరకు బ్రహ్మానంద రెడ్డి వర్గంవారు పరిస్థితిని పరిశీలిస్తూనే వుంటారు కాని కొత్త మంత్రివర్గానికి హాని కలిగించేపని ఏదీచేయరని తెలుస్తున్నది. ఆ తరువాతకూడా కాంగ్రెసు అభ్యర్థుల ఎంపిక విషయంలో తమకు అన్యాయం జరిగితేనే ఏ చర్యలైనా తీసుకోవచ్చును.

రాజస్థాన్ నాయకుడు మోహన్‌లాల్ సుఖాడియా లాగనే బ్రహ్మానందరెడ్డిగారిని కూడా కేంద్ర ఎన్నికల సంఘం సభ్యులుగా ఎన్నిక కావడానికి కాంగ్రెసు అధినాయకత్వం సమ్మతించింది, వారిద్దరి విజయానికి కృషిచేసింది. కాని వీరుకలయిక మళ్ళీ రాష్ట్ర రాజకీయాల్లో పలుకుబడికలిగి వుండడానికి ఢిల్లీ సమ్మతించదు. బ్రహ్మానందరెడ్డి గారికి కేంద్ర మంత్రివర్గంలో స్థానం తప్పక లభిస్తుందని ఒకప్పుడు భావించారు. ఇప్పుడందుకు అవకాశం కనిపించడం లేదు. ఏమైనా ఎన్నికల్లో కాంగ్రెసు విజయానికి కృషిచేస్తే ఆయనను గూర్చి ఆలోచన చేస్తామని ప్రధాన మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారిద్వారా తెలియజేశారని తెలుస్తున్నది. ఏమైనా బ్రహ్మానందరెడ్డిగారి లాంటి నమ్మకమైన వారిలో అసంతృప్తిని కలిగించకూడదని శ్రీ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారట.

---

## జనవాణి

(2 వ పేజీకొరవ)

13-9-71 తేది ప్రకటితమైనాయి. కాని ఈనాటివరకు మా రిజిస్టర్లు రాలేదు. అన్ని స్కూళ్ళకు రిజిస్టర్లు వచ్చి, ఆ విద్యార్థులు పై క్లాసుల్లో చేరుతున్నారు. మేముమాత్రం నోరు తెరచుకొని చూస్తున్నాం. ఇప్పటికే ఇంటర్మీడియట్‌లో సీట్లులేవు; కాలేజిల్లో లిస్టులు ప్రకటించివేస్తున్నారు. ఇప్పటికే కష్టం, ఇంకా ఆలస్యమైతే సీట్ల ఆశేలేదు. అన్నిస్కూళ్ల రిజిస్టర్లువచ్చి, మా రిజిస్టర్లు రాలేదంటే; సంస్కృతంలో చదవడం నేరమేమోననే అభిప్రాయం కలుగుతున్నది. సంస్కృత పాఠశాలలమీద నిరాదరణ కాకుంటే, రిజిస్టర్ల పంపడంలో ఈ ఆలస్యమేమిటి? జిల్లా విద్యాశాఖాధికారి మాస్థితిని గమనించి, విద్యాశాఖవారిని కదలించి, మా రిజిస్టర్లు మాకు చేరునట్లు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

—ఎం. వి. ఎస్. ప్రసాద్
నార్తురాజుపాళెం

▲

## టి. ఎస్. ఎల్. సి. ఫలితాలేమైనాయి?

టి. ఎస్. ఎల్. సి. పరీక్షలు వ్రాసి ఏడు మాసాలైంది. మా జవాబు పత్రాలు పెన్నలో కొట్టుకొనిపోయాయో ఏమో, ఇప్పటికి ఫలితాలు ప్రకటించబడ లేదు. అవి ఏమైంది, ఫలితాలు ప్రకటించబడేది లేనిది, ఎప్పుడు ప్రకటించబడేది పత్రికాముఖంగా తెలుపవలసిందిగా జిల్లా విద్యాశాఖాధికారిని ప్రార్థిస్తున్నాము.

—వేణుగోపాలరెడ్డి వగైరా,
గునుపాటిపాళెం.

---

వెలువడినది

**"యువ"**

దీపావళి ప్రత్యేకసంచిక

5 రూపాయలు

★

Dont miss to read:

"Illustrated Weekly" 17-10-71

"BLACK MONEY"

Copies at:

**METROPOLIS NEWS HOUSE,**

TRUNK ROAD,

NELLORE.

---

## నోటీసు

నెల్లూరు బాలాజీనగర్ కాపురస్తురాలు ఆర్. నటరాజన్‌గారి భార్య సి. ఆర్. సుసీల అను ఆమెకు: నెల్లూరు పొగతోట కాపురస్తుడు బావాల శ్రీనివాసులు తెలియ చేయునది. సదరు బాలాజీనగర్‌లో నీ తాలూకు స్థిరాస్తికముల్లో మీ నివేశనము నకుగాను నీవు కట్టించుకొనియుండిన కట్టడమునకు అవసరమగు ఖర్చులకుగాను గడచిన 7-8-71 తేదిన నీవు నావద్ద రూ. 5000 ఐదువేల రూపాయలు అప్పు తీసుకొని నాకు బాకీయు సదరు మొత్తమును నెల 1-కి రూ. 100కి రూ. 1-00 వంతున వడ్డీతోటి చెల్లించులాగున సదరు 7-8-71 తేదిన నాపేరటికి ప్రామిసరీ నోటును వ్రాయించియిచ్చి పిమ్మట సదరు బాకీ సందర్భమై ఏర్పాటు ప్రకారము సదరు కట్టడము బాపతు స్థిరాస్తికి సంబంధించిన నీ తాలూకు 5-4-71 తేదిగల టైటిల్ డీడ్‌ను 9-8-71 తేదిన నావద్ద డిపాజిటు చేసియుంటివి. పిమ్మట నూ నీవు సదరు కట్టడము వాసయోగ్యమగు విధమున సంపూర్తిచేయకపోవుటయేగాక సదరు అసంపూర్తికట్టడము వగయిరా విషయమై బాధ్యతలే విధముగా నిజాయితీకి అనుమానము కలగగలవిధముగను ప్రవర్తించుచూయున్నట్టు నాకు తెలియుచున్నది.

కాబట్టి ఇట్టి పరిస్థితులలో పైవివరించిన ప్రామిసరీనోటు ప్రస్తావన నీవు నాకు చెల్లించవలసిన అసల ఫాయిదాలు బాకీ మొత్తమును వెంటనే రాబట్టుకొనుట విధిగా యేర్పడుచున్నది. గనుక యీ నోటీసుకు పిమ్మట 15 రోజులలో సదరబాకీ అసలు ఫాయిదాలు మొత్తమున్నూ యీ నోటీసు ఖర్చులు రూ 40 లున్నూ నాకు చెల్లించి సదరుబాకీపత్రమును రద్దు వ్రాయించి సదరువిషయమై నావద్ద డిపాజిటులో యుంచబడిన టైటిల్ డీడ్‌ను వాపసుపొందవలసినది. అట్లుచేయక యికమీదటను నీ బాధ్యతను గుర్తెరుగక ప్రవర్తించుచూయుండుపక్షమున సదరుబాకీ వసూలు సందర్భమై నీపైనను డిపాజిట్‌లో యుంచబడిన టైటిల్ డీడ్ ప్రస్తావన స్థిరాస్తిపైనను చట్టరీత్యా అవసరచర్య జరుపబడుననియు అట్టి చర్యలసందర్భములో నాకు కలుగు యావత్తు ఖర్చులున్నూ నీవు, నీ తాలూకు టైటిల్ డీడ్ ప్రస్తావన ఆస్తి అయినేజ లున్నూ జవాబుదారీ అయియుండవలెననియు గూడా తెలుపడమైనది.

ఇట్లు,

**బావాల శ్రీనివాసులు,**

22-10-71

Edited, Printed, and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)